గురువారం 19 నవంబరు 2026 https://www.telugudesam.org



విద్యుత్ ప్రాజెక్టులు వేగవంతం కావాలి

- ఎంవోయూల కార్యరూపానికి ప్రణాళికలు
- డిమాండ్‌కు తగ్గట్లుగా ముందస్తు చర్యలు
- ప్రతి ఎనర్జీ ఒప్పందం గ్రౌండ్ అవ్వాలి
- డిసెంబరు నాటికి 10 లక్షల పీఎం సూర్యఘర్ లక్ష్యం చేరుకోవాలి
- సాగునీటి ప్రాజెక్టుల వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్లు
- విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను అంచనా వేసి కొరత లేకుండా అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి తక్షణమే అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ రంగంపై ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్ అవసరాల కోసం ప్రైవేటు సంస్థలపై ఆధార పడడం తగ్గించాలని సూచించారు. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని భారీగా పెంచే దిశగా చేపట్టిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ఆదేశించారు. విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో విద్యుత్ రంగానికి సంబంధించి రూ.2.56 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పందాలు జరిగినట్లు తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణతో పాటు ఒప్పందాలు కార్యరూపం దాల్చడంపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.



ఐక్యతే మన బలం...

- పంచాయతీల్లోనూ కూటమి జెండా ఎగరాలి
- గొడ్డలి పార్టీ కుట్రలనూ ప్రజలకు వివరించాలి
- ముఖ్యనేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు
- వ్యక్తిత్వం లేకుండా తల్లి, చెల్లిని కించపరుస్తున్నారు
- అటువంటి వారు రాజకీయాలకు అనర్హులని సీఎం ధ్వజం

3

గ్రామ పంచాయతీ, 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం చంద్రబాబు బుధవారం ముఖ్యనేతలు, గ్రామస్థాయి కార్యక ర్తలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించడంతో పాటు గొడ్డలి పార్టీ కుట్రలనూ చెప్పాలి. తల్లి-చెల్లి అని చూడకుండా వ్యక్తిత్వా లను కించపరిచే వారు రాజకీయాలకు అనర్హులని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీకి ఓటేయడానికి ప్రజలు ఇష్టపడడం లేదన్నది ఇప్ప టికే నిరూపితమైందని తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు ఆపండి

- మీ స్వార్థం కోసం పావులుగా వాడుకోవద్దు
- ఆర్థిక, విద్యా సంవత్సరానికి కూడా తేడా తెలియదు
- 2024-25 సంబంధించి రూ.3 వేల కోట్లు ఇచ్చాం
- అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నాం
- ఫీజు బకాయిలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం
- పెండింగ్‌లో ఉన్న వాటినీ వీలైనంత త్వరగా ఇస్తాం
- జగన్‌కు మంత్రి నారా లోకేష్ కౌంటర్

3



పంచాయతీల్లోనూ కూటమిదే విజయం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతు
- రెబల్స్ లేకుండా సమన్వయంతో ముందుకు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




5

రాప్తాడు బాలిక ఒక ఫైటర్...

- ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వస్తుంది
- పూర్తిగా కోలుకునే వరకు తనదే బాధ్యత
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భరోసా
- మణిపాల్ ఆసుపత్రి వైద్యులతో ఆరోగ్య పరిస్థితులపై ఆరా
- రాప్తాడు బాలిక నడుస్తోందని చెప్పిన వైద్యులు
- త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వెల్లడి

4





తుపాను ముప్పుపై అప్రమత్తం

- యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉండాలి
- ఉత్తరాంధ్ర ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశం

- వివరాలు 7 లో..

అక్వాన్ తుపానుపై విద్యుత్ శాఖ అప్రమత్తం

- నెల్లూరు నుంచి విశాఖ వరకు ప్రత్యేక నిఘా
- 120 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం
- ముందస్తు చర్యలకు మంత్రి గొట్టిపాటి ఆదేశం
- సిబ్బంది, సామాగ్రి కోసం తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రికి గొట్టిపాటి లేఖ

- వివరాలు 7 లో..

పంటల రక్షణకు ముందస్తు జాగ్రత్తలు

- అక్వాన్ తుఫాన్‌పై అప్రమత్తం ఉండాలి
- రైతులకు వ్యవసాయ మంత్రి కింజరాపు సూచన
- కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిపై సమీక్ష
- ప్రజా భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం

- వివరాలు 8 లో..

పచ్చి అబద్ధాల సాక్షి!

- తల్లికి వందనంపై కథనం వాస్తవ విరుద్ధం
- పథకంపైనా రాజకీయ దుష్ప్రచారమా?
- వాస్తవాలతో వెల్లడించిన ఎమ్మెల్యే గౌతు శిరీష

- వివరాలు 10 లో..

నేడు మండల పరిషత్‌లు, రేపు జిల్లా పరిషత్‌ల తొలి సమావేశాలు

- ప్రజాప్రతినిధుల ఐదేళ్ల పదవీకాలం ఈ తేదీల నుంచే ప్రారంభం
- రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్

- వివరాలు 6 లో..



విద్యుత్ ప్రాజెక్టులు వేగవంతం కావాలి

- ఎంవోయూల కార్యరూపానికి ప్రణాళికలు
- డిమాండ్‌ను అంచనా వేసి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు
- ప్రతి ఎనర్జీ ఒప్పందం గ్రౌండ్ అవ్వాలి
- విద్యుత్ అవసరాలకు ప్రైవేట్ సెక్టార్‌పై ఆధారపడడం తగ్గించుకోవాలి
- డిసెంబరు నాటికి 10 లక్షల పీఎం సూర్యఘర్ లక్ష్యం చేరుకోవాలి
- సాగునీటి ప్రాజెక్టుల వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్లు
- **విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అంచనా వేసి తదనుగుణంగా ప్రణాళికలు రూపొందిం చి తక్షణం వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో వంటి సమస్యల కారణంగా వర్షాకాలంలో కూడా విద్యు త్ డిమాండ్ అనూహ్యంగా పెరిగిందని...ఇలాంటి సవాళ్లను ముందుగానే అంచనా వేసుకుని ఎదుర్కోవాలని సూచించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ రంగంపై ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు విద్యుత్ డిమాండ్ 18.23 శాతం పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరిం చారు. విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంతో పాటు మార్కెట్ లో విద్యుత్ ధరలు కూడా తగ్గేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం ప్రైవేటు సంస్థలపై ఆధార పడడం తగ్గించాలని సూచించారు. దీనికోసం ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ ప్రాజెక్టులు గ్రౌండ్ చేయాలన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల్లో హామీ ఇచ్చామని... దానికి కట్టుబడి ఉన్నా మని గుర్తు చేసిన సీఎం... విద్యుత్ కొనుగోలు భారం తగ్గించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ డిమాండ్, ఉత్పత్తి, సరఫరా వంటి అంశాల్లో ఏఐ వంటి టెక్నాలజీని ఉపయోగించి సామర్థ్యం పెంచుకోవాలన్నారు. అప్పుడు అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం కూడా ఉండదని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలపై కఠిన చర్యలు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీల అంశం కూడా సమీక్షలో చర్చకు వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో, పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు పెద్ద ఎత్తున చోరీకి గురవుతున్నాయని అధికారులు తెలిపారు. రాగి తీగలు కోసం ట్రాన్స్‌ఫార్మర్లు దొంగిలిస్తున్నారని అధికారులు తెలు పగా...ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని అదేశించారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడంతో పాటు విద్యుత్ సరఫరాలో సమస్యలకు కారణం అవుతున్న వారిని వదిలిపెట్టవద్దని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో దర్యాప్తునకు పోలీస్ అధికారుల సహకారం తీసు కోవాలని... చోరీలకు పాల్పడే వారికి గట్టి గుణపాఠం చెప్పాలని సూచించారు.

గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వేగవంతం కావాలి

రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని భారీగా పెంచే దిశగా చేపట్టిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎం ఆదేశిం చారు. జూన్ 2024 నుంచి విద్యుత్ రంగంలో 103 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా రూ.4.20 లక్షల కోట్ల పెట్టుబ డులు వచ్చే అవకాశం ఉందని వివరించారు. విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో విద్యుత్ రంగానికి సంబంధించి రూ.2.56 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పం దాలు జరిగినట్లు తెలిపారు.

పెట్టుబడుల ఆకర్షణతో పాటు ఒప్పందాలు కార్యరూపం దాల్చడంపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎంవోయూలు చేసుకున్న ప్రతి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యేలా నిర్దిష్ట కార్యాచరణ రూపొందిం చాలని ఆదేశించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 కింద రాష్ట్రంలో రూ.21,838 కోట్లతో భారీ విద్యుత్ సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు వివరించారు. ఈ కారిడార్ ద్వారా 47 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సరఫరా సామర్థ్యానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి త్వరగా టెండర్లు పిలిచి రెండేళ్లలోగా కార్యరూపం లోకి తీసుకురావాలని ఆదేశించారు.

36,050 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ లక్ష్యం

రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తం గా 36,050 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు వివరిం చారు. పోలవరం పరిసర ప్రాంతాల్లో 27 పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు లకు అనువైన ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై మరింత పరిశోధన, అధ్యయనం జరగాలని సూచించారు. పీఎం సూర్యఘర్ పథకం అమలులో ప్రస్తుతం దేశంలో నాలుగో స్థానంలో ఉన్న మన రాష్ట్రాన్ని మొద టిస్థానానికి తీసుకువెళ్లాలని నిర్దేశించారు.

ప్రభుత్వ కార్యాలయా లు, ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుతో పాటు... సాగునీటి ప్రాజెక్టులు, కాలువ గట్లపై సోలా ర్ పవర్ ప్లాంట్లు నెలకొల్పాల్సి ఉందన్నారు. సోలార్ రూఫ్‌టాప్ లో నాయుడుపేట, మాచర్ల, నరసరావుపేట డివిజన్లు ముందు న్నాయని అధికారులు తెలిపారు. అలాగే ఇప్పటివరకు 7.42 లక్షల రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లు పూర్తి చేసినట్టు అధికారు లు పేర్కొనగా, 10 లక్షల లక్ష్యాన్ని డిసెంబరు నాటికి చేరుకోవా లని సీఎం స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ పథకం కింద 224 ప్రాంతాల్లో 1,162 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల పనుల్లో పురోగతి ఉందని అధికారులు వివరించారు. పీఎం కుసుమ్ ప్రాజె క్టుల కోసం భూసేకరణ 100 శాతం పూర్తి చేశామని, అలాగే సివిల్ పనులు 91 శాతం పూర్తయినట్టు అధికారులు తెలిపారు.

జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ మరో ఛార్జిషీట్ దాఖలు



హైదరాబాద్: జగన్ అక్రమాస్తుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సుదీర్ఘకాలం తర్వాత మరో ఛార్జిషీట్ దాఖలు చేసింది. దాదాపు 15 ఏళ్లుగా ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న ఈడీ.. తాజాగా దాల్మియా సిమెంట్‌కు సంబంధించిన అంశంలో సీబీఐ, ఈడీ కేసుల విచారణ జరుగుతున్న న్యాయస్థానంలో ఛార్జిషీట్ వేసింది. ఈ కేసులో జగన్‌తో పాటు పునీత్ దాల్మియా తదితరు లపై మనీలాండరింగ్ అభియోగాలు మోపింది. సీబీఐ నమోదు చేసిన కేసుల ఆధారంగా దర్యాప్తు చేస్తున్న ఈడీ.. ఇప్పటికే తొమ్మి ది ఛార్జిషీట్లు దాఖలు చేసింది. వాటన్నింటినీ కోర్టు పరిగణనలోకి తీసుకుని విచారణ జరుపుతోంది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్సుకు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకు న్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలు వైన షేర్లు, రూ.55 కోట్లు హవాలా రూపంలో దాల్మియా సిమెం ట్స్ ఇచ్చినట్లు అభియోగం మోపింది. సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. రూ.793 కోట్ల విలువైన దాల్మియా సిమెంట్స్ ఆస్తులను గతేడాది ఈడీ అటాచ్ చేసింది. గతంలోనే దాల్మియా సిమెంట్స్‌కు చెందిన అంశాలపై ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల కోర్టు వెనక్కి పంపింది. దీంతో గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దిన ఈడీ అధికారులు.. మరిన్ని ఆధారాలు, అనుమతులు సమర్పించి తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఇది కోర్టు పరిశీలనలో ఉంది.

ఐక్యతే మన బలం..

పంచాయతీల్లోనూ కూటమి జెండా ఎగరాలి

- ప్రతి ఇంటికీ వెళ్లాలి.. ప్రతిఒక్కరినీ ఓటు అడగాలి
- ప్రభుత్వం చేసిన మంచి పనులతో పాటు గొడ్డలి పార్టీ కుట్రలనూ ప్రజలకు వివరించాలి
- ముఖ్యనేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు
- వ్యక్తిత్వం లేకుండా తల్లి,చెల్లిని కించపరుస్తున్నారు
- అటువంటి వారు రాజకీయాలకు అనర్హులని ధ్వజం



అమరావతి(చైతన్యరథం): త్వరలో జరగనున్న 23 పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికలపై సీఎం చంద్రబా బు బుధవారం ముఖ్యనేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయిలో కూటమి పార్టీ లు సమన్వయంతో ఉన్నట్లే... క్షేత్రస్థాయిలోనూ అంతే సమ న్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం చేసిన మంచి ని చెప్పేలా... గొడ్డలి పార్టీ కుట్రలపై ప్రజలను అప్రమత్తం చేసే లా ప్రణాళికాబద్ధంగా వెళ్లాలని తెలిపారు. గ్రామస్థాయిలో మంచి నాయకత్వం రావాలి... గ్రామస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం లభించాలని సూచించారు. అన్ని స్థాయిల్లోనూ మంచి నాయక త్వాన్ని అందించే సత్తా కూటమి పార్టీలకే ఉంది. మంచి చెడులను విశ్లేషించి ప్రజలు ఓట్లేస్తున్నారు. ఇది ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కనిపించింది. కూటమి ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు వివరించేందుకు పంచాయతీ ఎన్నికలు వేదిక కావాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి వర్గాని కి, ప్రతి కుటుంబానికి అండగా ఉంటున్నాం. సూపర్ సిక్స్ ద్వారా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. పీ4 ద్వారా పేదరికంలో ఉన్న కుటుంబాలకు చేయూతనిచ్చేలా కార్యక్రమాన్ని రూపొందించాం. కుటుంబానికి ఏం కావాలో... గ్రామానికి చేయాలో ఆలోచించి సమకూరుస్తున్నాం. అర్హులైన ప్రతి వ్యక్తికి లబ్ధి చేకూరుస్తున్నాం. మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రతి ప్రాంతాన్ని అభి వృద్ధి చేస్తున్నాం. పెద్దఎత్తున పెట్టుబడుల ద్వారా పారిశ్రామి భివృద్ధి చేస్తున్నాం... ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నాం. రోడ్లు నిర్మిస్తు న్నాం... ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం. ప్రతి ఒక్క ఓటూ ముఖ్యం.. ప్రతి ఇంటికి వెళ్లాలి.. ప్రతిఒక్కరినీ ఓటు అడగాలని స్పష్టం చేశారు. ఐక్యతే మన బలం... ఒక కూటమి... మూడు పార్టీలు ఇదే మన విధానం. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతిఒక్కరూ వ్యవహరించాలి. దానికి అనుగుణంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తల్లి-చెల్లి అని కూడా చూడకుండా వ్యక్తిత్వాలను కించపరిచే వారు రాజకీయా లకు అనర్హులని వ్యాఖ్యానించారు. వ్యక్తిత్వం లేని వారు చెల్లిని అగౌరవపరిచేలా వ్యవహరిస్తూ రాజకీయ ముసుగులో తిరుగుతు న్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం చేసే మంచిని ప్రజలకు వివరించడంతో పాటు...గొడ్డలి పార్టీ కుట్రలనూ చెప్పాలి. హింసే గొడ్డలి పార్టీ విధానం. రాజకీయం కోసం గొడ్డలి పార్టీ ఏమైనా చేస్తుం ది..ఎంతకైనా దిగజారుతుంది...కుట్రలకు పాల్పడతారు. గొడ్డలి పార్టీకి ఓటేయడానికి ప్రజలు ఇష్టపడడం లేదన్నది ఇప్పటికే నిరూపితమైందని తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు ఆపండి

- మీ స్వార్థం కోసం పావులుగా వాడుకోవద్దు
- ఆర్థిక, విద్యా సంవత్సరానికి కూడా తేడా తెలియదు
- 2024-25 సంబంధించి రూ.3 వేల కోట్లు ఇచ్చాం
- అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నాం
- ఫీజు బకాయిలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం
- పెండింగ్‌లో ఉన్న వాటినీ వీలైనంత త్వరగా ఇస్తాం
- జగన్‌కు మంత్రి నారా లోకేష్ కౌంటర్



అమరావతి(చైతన్యరథం): ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులపై జగన్‌రెడ్డి వ్యాఖ్యలకు మరోసారి గణాంకాలు వెల్లడిస్తూ మంత్రి నారా లోకేష్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. జగన్ గారూ.. డీఎస్సీకి, ఏపీపీ ఎస్సీకి తేడా తెలియని మీకు ఆర్థిక సంవత్సరా నికి, విద్యా సంవత్సరానికి మధ్య తేడా తెలుస్తుందని ఆశించడం అత్యాశే అవుతుందని వ్యాఖ్యానించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఏ త్రైమాసికంలో విడుదల చేశామన్నది వేరు.. ఆ నిధు లు ఏ విద్యా సంవత్సరపు బకాయిలకు చెల్లించామన్నది వేరు. ఇది కూడా తెలుసుకోలేని జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తు న్నారని మండిపడ్డారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన బకాయిల కోసం సుమారు రూ.3,000 కోట్లు విడుదల చేశామని అసెంబ్లీలో చెప్పాం. ఆ మాటకే కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

ఏ త్రైమాసికంలో ఎంత మొత్తం విడుదల చేశామో పూర్తి వివరాలను జతచేసిన పట్టికలో స్పష్టంగా చూపించాం. బడ్జెట్ అంచనాలు, సవరించిన కేటాయింపులు, వాస్తవ చెల్లింపుల మధ్య తేడా ఉంటుంది. నిధుల విడుదలకు అనుగుణంగా బడ్జెట్‌లో సర్దుబాట్లు జరుగుతుంటాయని చెప్పారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మీకు ఈ విషయాలు తెలియకపోవడం, తెలుసుకోకపోవడం విచారకరమన్నారు. మీ హయాంలో ఫీజు రీయింబ ర్స్‌మెంట్ నిధులు ఎప్పుడూ ఆలస్యంగానే విడుదలయ్యేవి. ప్రభుత్వం నుంచి డబ్బులు వచ్చేలోపే విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు చెల్లించాల్సి వచ్చేది. మేం ఆ పరిస్థితిని మార్చాం. విద్యా ర్థులపై ఫీజుల భారం పడకుండా నేరుగా కళాశాలలకే నిధులు చెల్లించే విధానాన్ని తీసుకొచ్చాం. ప్రతినెలా రూ.200-300 కోట్ల చొప్పున బకాయిలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. పెండిం గ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ వీలైనంత త్వరగా చెల్లించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపా రు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం ఇకనైనా ఆపండి... మీ రాజకీయ స్వార్థం కోసం విద్యార్థులను పావులుగా వాడుకోవద్దని హితవుపలికారు.

నామినేషన్ల పరిశీలనలో వైసీపీ అరాచకం

- స్వర్ణ గ్రామ కార్యాలయం తలుపులు బద్దలుకు యత్నం
- పెదయిర్లపాడులో రెచ్చిపోయిన ఆ పార్టీ శ్రేణులు
- నామినేషన్‌లో తప్పులు ఉన్నాయంటూ టీడీపీ అభ్యంతరం
- దాంతో రగడ సృష్టించిన వైనం

పీసీపల్లి-ప్రకాశం జిల్లా(చైతన్యరథం): మండలంలోని పెద యిర్లపాడు గ్రామంలో నామినేషన్ పరిశీలన సందర్భంగా బుధవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైసీపీ తరపున పోటీ చేసిన అభ్యర్థి నామినేషన్ పత్రాల్లో తప్పులున్నాయని, ఉద్దేశపూర్వకంగా అతనికి ఉన్న ఆస్తులన్నింటినీ వెల్లడించలేదని టీడీపీ మద్దతుతో పోటీ చేసిన వ్యక్తి అభ్యంతరం వ్యక్తంచేశారు. దీంతో ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం చివరకు ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది. పెదయిర్లపాడు స్వర్ణగ్రామ కార్యాల యంలో బుధవారం ఆర్వో చింతగుంపల్లి పంచాయతీ నామినేషన్ లను పరిశీలిస్తుండగా ఈ ఘటన జరిగింది. టీడీపీ తరపున ముగ్గురు, వైసీపీ తరపున ఐదుగురు నామినేషన్ దాఖలు చేశారు. వీటిని పరిశీలిస్తున్న క్రమంలో వైసీపీ మద్దతు అభ్యర్థిగా నామి నేషన్ దాఖలు చేసిన భూమిరెడ్డి కొండారెడ్డి తన ఆస్తుల వివరా లను దాచిపెట్టారని టీడీపీ మద్దతుతో పోటీచేసిన వెంకట రమణారెడ్డి ఆర్వోకు ఫిర్యాదుచేశారు. ఈ క్రమంలో బయట ఉన్న వైసీపీ మద్దతుదారులు ఒక్కసారిగా స్వర్ణగ్రామ కార్యాలయం వద్దకు వచ్చి అక్కడ ఉన్న టీడీపీ శ్రేణులతో ఘర్షణకు దిగారు.

లోనికి చొచ్చుకెళ్లిన వైసీపీ శ్రేణులు

ఇరువర్గాల మధ్య వివాదం జరుగుతున్న సమయంలో పెదయిర్లపాడు పంచాయతీకి సంబంధించిన ఓ నాయకుడు, చింతగుంపల్లి పంచాయతీకి సంబంధించిన మరికొంతమంది వైసీపీ నాయకులు అక్కడ ఉన్న వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టారు. ఈ క్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా స్వర్ణగ్రామ కార్యాలయ తలుపులను కాళ్లతో తన్ని బద్దలుకొట్టి లోనికి చొచ్చుకుని వెళ్లారు. దాంతో ఆర్వోతో పాటు సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఎస్సై నరసింహారావు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను పంపించివేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న డీఎస్పీ మద్ది శ్రీనివాసరావు హుటాహుటిన అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వివరాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

మంత్రి కొల్లు రవీంద్ర ఇంట విషాదం..

- సోదరి శేష మల్లేశ్వరి కన్నుమూత

మచిలీపట్నం (చైతన్య రథం): మంత్రి కొల్లు రవీంద్ర ఇంట విషాదం నెలకొంది. మంత్రి రవీంద్ర సోదరి నడకుదిటి శేష మల్లేశ్వరి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. దివంగత మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావుకు ఈమె సతీమణి. ఈమెకు ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె నీలిమను మంత్రి రవీంద్ర వివాహం చేసుకున్నారు. శేష మల్లేశ్వరి మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు. బుధవారం సాయంత్రానికి భౌతికకాయం మచిలీపట్నం చేరుకుంది. గురువారం ఉదయం సర్కిల్ పేటలోని వారి స్వగృహం నుండి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

నెయ్యి కోసం 500 ఆవులు కొనుగోలు

రూ.2,750 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్

వన్యప్రాణుల సంరక్షణకు రూ.16.4 కోట్లు

శ్రీవారి మెట్టుకు వెళ్లే రోడ్డు మార్గం అభివృద్ధి

టీటీడీ స్పెసిఫైడ్ అథారిటీ సమావేశంలో నిర్ణయం

తిరుపతి(చైతన్యరథం): తిరుమలలో టీటీడీ స్పెసిఫైడ్ అథారిటీ సమావేశం ముగిసింది. ఇందులో భాగంగా తీసుకున్న నిర్ణయాలను ఈవో రవిచంద్ర వెల్లడించారు. డిసెంబరు 20 నుంచి 29 వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గతేడాది 7.45 లక్షల మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారని, గతేడాది కంటే ఈసారి అదనంగా 51 వేల మంది దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. తిరుపతిలో రూ.2,750 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మిస్తామని తెలిపారు. తిరుమల, తిరుపతిలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచుతామన్నారు. శ్రీవారి ఆలయంలో నెయ్యి కోసం 500 ఆవులు కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. తిరుమల, తిరుపతిలో వన్యప్రాణుల సంరక్షణకు రూ.16.4 కోట్లు విడుదల చేస్తామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం శ్రీవారి మెట్టుకు వెళ్లే రోడ్డు మార్గాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల బహుమానంగా ఒక్కో టీటీడీ ఉద్యోగికి రూ.16,940, కాంట్రాక్ట్ ఉద్యోగికి రూ.8,470లు అందజేయ నున్నట్లు పేర్కొన్నారు. వేదపారాయణదారులకు, ప్రబంధం చేసే వారికి వేతన పెంపు చేపట్టాలని నిర్ణయించామన్నారు. స్విమ్స్ పరికరాల బకాయిలకు రూ.41.2 కోట్ల గ్రాంటు విడుదల చేస్తా మన్నారు. శిల్ప కళాశాల హాస్టళ్లలో సౌకర్యాలకు రూ.23 కోట్లు, టీటీడీ ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధికి రూ.230 కోట్లు కేటాయించనున్నట్లు ఈవో తెలిపారు.

రాప్తాడు బాలిక ఫైటర్..

- ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వస్తుంది
- పూర్తిగా కోలుకునే వరకు తనదే బాధ్యత
- కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటాం
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భరోసా
- మణిపాల్ ఆసుపత్రి వైద్యులతో ఆరోగ్య పరిస్థితులపై వీడియో కాన్ఫరెన్స్
- రాప్తాడు బాలిక నడుస్తోందని తెలిపిన వైద్యులు
- ఆరోగ్య పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల
- త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వెల్లడి





అమరావతి (చైతన్యరథం): ఆ బాలిక ఒక ఫైటర్.. ఎంతో ధైర్యంగా ప్రాణాలతో పోరాడింది..ఇప్పుడు అదే ధైర్యంతో కోలు కుంటోంది.. త్వరలోనే ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వస్తుంది. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయితే మా బాధ్యత తీరిపోయినట్లు కాదు..తను పూర్తిగా కోలుకుని మళ్లీ మునుపటిలా నవ్వుతూ, సంతోషంగా సాధారణ జీవితాన్ని గడిపే వరకు తనదే బాధ్యత అని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రాప్తాడులో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్య పరిస్థితిపై లోకేష్ ప్రత్యేకంగా ఆరా తీశారు. ఉండవల్లి నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులతో మాట్లాడారు. బాలిక ఆరోగ్య పరిస్థితిలో వస్తున్న మార్పులు, ప్రస్తుతం అందిస్తున్న చికిత్స, డిశ్చార్జ్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలుసుకున్నారు. బాలిక వేగంగా కోలుకుంటోందని వైద్యులు చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

నవ్వుతోంది..నడుస్తోంది!

బాలిక ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు మంత్రి లోకేష్‌కు వివరించారు. ప్రస్తుతం వెంటిలేటర్ అవసరం లేకుండానే శ్వాస తీసుకుంటోందని, ఆక్సిజన్ స్థాయిలు స్థిరంగా ఉన్నాయని తెలిపారు. నోటి ద్వారా ఆహారం తీసుకుంటోందని, ప్రధాన గాయాలు మానిపో యాయని చెప్పారు. కుట్లు తొలగించామని, చిన్నపాటి గాయాలకు చికిత్స కొనసాగుతోందని వివరించారు. బాలిక ఇప్పుడు ఇతరుల సహాయంతో నెమ్మదిగా నడుస్తోందని, గతంతో పోలిస్తే ఎక్కువ అడుగులు వేస్తోందని తెలిపారు. కుడిచేతితో నీళ్ల గ్లాసు పట్టుకునే స్థాయికి చేరుకుందని, పెన్ను పట్టుకుని రాయడానికి అవసరమైన శిక్షణ కూడా ప్రారంభించామని చెప్పారు. గతంలో జరిగిన విషయాలను గుర్తుచేసుకోగలుగుతోందని వివరించారు. రెండు రోజుల క్రితం నవ్వమని అడిగితే ఆ అమ్మాయి నవ్వింది. ఆ నవ్వు చూసి మాకెంతో సంతోషం కలిగింది. తనలో ఆత్మవిశ్వాసం పెరుగు తోంది. బాలిక నిజంగా ఒక ఫైటర్ అని వైద్యులు చెప్పడంతో మంత్రి లోకేష్ భావోద్వేగానికి లోనయ్యారు.

డిశ్చార్జ్‌తో మా బాధ్యత ముగియదు

మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆ అమ్మాయి మన బిడ్డ. తను ఎదుర్కొన్న బాధను మాటల్లో చెప్పలేం. ఇంత చిన్న వయసులో అంతటి బాధను అనుభ వించినా ఎంతో ధైర్యంగా పోరాడింది. తనను మళ్లీ మామూలు జీవితంలోకి తీసుకురావడమే మనందరి లక్ష్యం. శారీరక గాయాలు మానిపోయినా, మనసుకు తగిలిన గాయం నుంచి బయటపడటానికి సమయం పడుతుంది. అందుకే తనకు వైద్యంతో పాటు ప్రేమ, ఆప్యాయత, మానసిక ధైర్యం కూడా అందించాలని సూచించారు. తను మళ్లీ స్వేచ్ఛగా నడవాలి. తన చేతులతో రాయాలి. తోటి పిల్లలతో కలిసి సంతోషంగా గడపాలి. తన కలలను నెరవేర్చుకునేలా ఎదగాలి. అందుకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తాం. తను పూర్తిగా కోలుకునే వరకు తన బాధ్యత నేను తీసుకుంటాను. ఆ కుటుంబానికి ఎప్పు డూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఇంటికి వెళ్లాక కూడా జాగ్రత్తగా చూసుకోవాలి

బాలిక త్వరలోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే దశకు చేరు కుంటోందని వైద్యులు తెలిపారు. అయితే డిశ్చార్జ్ తర్వాత కూడా పునరావాస చికిత్స, మానసిక మద్దతు, అవసరమైన తదుపరి శస్త్ర చికిత్సలు కొనసాగించాల్సి ఉంటుందని వివరించారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ బాలిక ఇంటికి వెళ్లిన తర్వాత కూడా వైద్య సంరక్షణలో ఎలాంటి లోటు ఉండకుండా ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. స్థానికంగా మానసిక వైద్య నిపుణుడిని అందుబా టులో ఉంచుతామని, అనంతపురం సర్వజన ఆసుపత్రి సహకారంతో పునరావాస చికిత్స కోసం ప్రత్యేక థెరపిస్ట్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్థోపెడిక్ చికిత్స, ఫిజియోథెరపీ, భవిష్య త్తులో అవసరమయ్యే శస్త్రచికిత్సలపై మణిపాల్ వైద్యులు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఇంటి వద్ద ఎలాంటి ఇన్ఫెక్షన్లు, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారాలకు సూచించారు.

ప్రాణాలు కాపాడిన మీ అందరికీ రుణపడి ఉంటాం

బాలిక ప్రాణాలను కాపాడేందుకు కృషి చేసిన మణిపాల్ ఆసుపత్రి వైద్యబృందానికి మంత్రి లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీరు కేవలం వైద్యం చేయలేదు. ఒక చిన్నారి ప్రాణాలను కాపాడారు. ఒక కుటుంబంలో మళ్లీ ఆశలు చిగురించేలా చేశారు. ఆ బిడ్డ మళ్లీ నవ్వుతోందంటే మీ అందరి కృషే కారణం. మీ సేవలను ఎప్పటికీ మర్చిపోలేం" అని వైద్యుల ను అభినందించారు. అనంతపురంలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. బృందంలోని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక డాక్టర్ బాలిక, తల్లి దండ్రులకు ధైర్యం కల్పిస్తున్నారని వైద్యులు తెలిపారు. బాలిక కోలుకుంటున్న తీరు పట్ల తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారని, మొదటి నుంచీ శ్రద్ధ తీసుకుంటున్న మంత్రి లోకేష్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారని వివరించారు.

తిరుపతిలో 5 వేల ఎకరాల్లో సెమీ కండక్టర్ పార్క్

- చిప్ల తయారీ నుంచి ప్యాకేజింగ్ వరకు ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. చిప్ల తయారీ నుంచి ప్యాకేజింగ్ వరకు ఏపీని గ్లోబల్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. సిలికాన్ ఫ్యాబ్‌కు కేంద్రం, రాష్ట్రం కలిపి 80 శాతం పెట్టుబడి రాయితీ కల్పిస్తాయన్నారు. డిస్‌ప్లే, కాంపౌండ్ సెమీకండక్టర్ ఫ్యాబ్లకు 70 శాతం వరకు ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపారు. ఇందుకోసం సెమీకండక్టర్ పాలసీని రెండో దశ ఇండియా సెమీకండక్టర్ మిషన్కు అనుగుణంగా సవరించామన్నారు. తిరుపతిలో 5 వేల ఎకరాల్లో ప్రత్యేక సెమీకండక్టర్ పార్క్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పరిశ్రమలకు అవసరమైన మౌలికవసతులు, సింగిల్ విండో అనుమతులు కల్పిస్తామని చెప్పారు. పరిశోధన, ఆవిష్కరణలతో పాటు యువతకు ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణ పొందే ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.10వేల ప్రోత్సాహకం ఇస్తామని ప్రక టించారు. భారత్ తన చిప్లను ఆంధ్రప్రదేశ్‌నే తయారు చేసే స్థాయికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు.

ఏపీ సెమీకండక్టర్ పాలసీకి ఆమోదం

- ఫ్యాబ్‌లకు 80 శాతం పెట్టుబడి రాయితీ
- డిస్‌ప్లే, కాంపౌండ్ సెమీకండక్టర్ 70 శాతం
- స్టార్టప్‌లు, మెగా ప్రాజెక్టులకు అదనపు ప్రోత్సాహకాలు
- 'సెమికాన్ 2.0' పరిధిలోకి రాని వాటికి విద్యుత్ సబ్సిడీ

అమరావతి(చైతన్యరథం): సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడు లను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం నూతన పాలసీకి ఆమోదం తెలిపింది. సిలికాన్ ఫ్యాబ్‌లకు కేంద్రంతో కలిపి మ్యాచింగ్ గ్రాంట్ 80 శాతం వరకు పెట్టుబడి రాయితీ (క్యాపిటల్ సపోర్ట్) కల్పించనున్నారు. ఈ మేరకు సెమీకండక్టర్ అండ్ డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 4.0లో సవరణలు చేస్తూ ప్రభుత్వం జీవో నం.87ను జారీ చేసింది. తిరుపతిలో 5,000 ఎకరాల్లో భారీ 'ఏపీ సెమీకండక్టర్ పార్క్' ఏర్పాటుకు ప్రణాళికను రూపొందించనున్నారు.

దేశంలోనే అత్యధికంగా 80 శాతం రాయితీ

కేంద్రం ప్రకటించిన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0'కు అనుగుణంగా ఏపీ పాలసీని రూపొందించారు. దీని ప్రకారం సిలికాన్ ఫ్యాబ్‌లకు కేంద్రం 40 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం చొప్పున మొత్తం 80 శాతం క్యాపిటల్ సపోర్ట్ అందించ నున్నాయి. కాంపౌండ్ సెమీకండక్టర్, ఫోటోనిక్స్, డిస్‌ప్లే ఫ్యాబ్, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ యూనిట్లకు 70 శాతం వరకు, లెగసీ ప్యాకేజింగ్ యూనిట్లకు 50 శాతం వరకు పెట్టుబడి ప్రోత్సాహ కాలు కల్పించనున్నారు. దేశంలోనే అత్యధికంగా 80 శాతం రాయితీ ఇస్తున్న రాష్ట్రంగా ఏపీ నిలవనుంది. ఒడిశా 65 శాతం, తమిళనాడు 65 శాతం, గుజరాత్ 56 శాతం వరకు రాయితీలను అందిస్తున్నాయి.

తిరుపతి సెమీకండక్టర్ పార్క్‌లో 3 కొత్త సంస్థలు

తిరుపతిలో 5,000 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపా యాలతో సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ పార్క్‌లో క్లీన్‌రూమ్స్, అల్ట్రా ప్యూర్ వాటర్, నిరంతర విద్యుత్ సరఫరా, టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయను న్నారు. పెట్టుబడిదారులకు సింగిల్ విండో అనుమతుల కోసం సీఎం నేతృత్వంలో ఏపీఎస్ఆర్ఐసీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయను న్నారు. ఐఐటీ తిరుపతి వేదికగా 'ఏపీ సెమీకండక్టర్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ (ఏపీ-ఎస్ఆర్ఐసీ)'ను ప్రారంభించనున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించేం దుకు ఏపీ-ఎస్‌టీసీసీ ట్రైనింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయ నున్నారు. ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందే ఒక్కో ట్రైనీకి నెలకు రూ.10,000 చొప్పున ఆరు నెలల పాటు కంపెనీలకు శిక్షణ రాయితీ కల్పించనున్నారు.



స్టార్టప్‌లు, మెగా ప్రాజెక్టులకు ప్రత్యేక ప్యాకేజీలు

చిప్ డిజైన్ స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.22.5 కోట్ల వరకు సీడ్ ఫండింగ్ (ఏపీ వాటా రూ.7.5 కోట్లు) అందించ నున్నారు. యంత్రాలు, మెటీరియల్స్ కొనుగోలుపై కేంద్రం 30 శాతం, రాష్ట్రం 18 శాతం చొప్పున మొత్తం 48 శాతం సాయం అందించనున్నాయి. రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పా టయ్యే మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులకు ప్రత్యేకంగా రూపొందిం చిన రాయితీలను అమలు చేయనున్నారు. 'సెమికాన్ 2.0' పరిధి లోకి రాని ప్రాజెక్టులకు ఐదేళ్ల పాటు యూనిట్ విద్యుత్‌కు రూ.3 చొప్పున సబ్సిడీ ఇవ్వనున్నారు. నూతన సెమీకండక్టర్ పాలసీ రాబోయే ఐదేళ్ల పాటు అమలులో ఉండనుంది. రూపాయికి రూపా యి మ్యాచింగ్ సపోర్ట్‌తో దేశంలోనే అత్యంత చౌకగా ఫ్యాబ్‌ల నిర్మాణానికి అవకాశం కల్పించడమే లక్ష్యమని మంత్రి లోకేష్ వెల్లడించారు.

పంచాయతీ పోరులోనూ విజయం కూటమిదే

- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజల మద్దతు పునరుద్ఘాటన**
- **పంచాయతీ ఎన్నికల్లో మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థులే లక్ష్యం**
- **రెబల్ అభ్యర్థులు లేకుండా సమన్వయంతో ముందుకు**



మంగళగిరి (చైతన్య రథం): ఈవీఎంలతో ఎన్నికలు జరిగినా, బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించినా ప్రజల మద్దతు కూటమి వైపే ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే విజయ పరంపరను కొనసాగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కూటమి పార్టీల ఉమ్మడి మీడియా సమావేశంలో జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో ప్రజలు కూటమికి పట్టం కట్టారని పల్లా తెలిపారు. ఈ విజయంతో కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకం మరోసారి నిరూపితమైందన్నారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో కూటమిని ఆశీర్వదించినట్లుగానే, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో డబుల్ ఇంజిన్ సర్కార్ పనిచేస్తోందని చెప్పారు. స్థానిక సంస్థల్లోనూ కూటమికి ప్రజలు మద్దతు ఇస్తే కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థలు కలిసి పనిచేసే ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడుతుందని వివరించారు. తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరుతాయన్నారు. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని, అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయమే లక్ష్యంగా ముందుకు వెళ్తోందని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయంగా, సామాజికంగా వారికి మరింత ప్రాధాన్యత కల్పించామన్నారు. తుఫాన్లు, ప్రకృతి వైపరీత్యాలు, ఎల్‌నినో ప్రభావం, నీటి సంక్షోభం వంటి సవాళ్లు ఎదురైనా ప్రభుత్వం సమర్థవంతంగా పరిస్థితులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోందని చెప్పారు.

పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులే లక్ష్యం

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నికలను రిగ్గింగ్ ద్వారా గెలవాలనే ధోరణి కనిపించిందని పల్లా విమర్శించారు. పులివెందులలోనూ దశాబ్దాలుగా ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితులు లేవని అన్నారు. ప్రస్తుతం ప్రజలు స్వేచ్ఛగా బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుని కూటమికి మద్దతు తెలిపారని, ఇది ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మూడు పార్టీల నాయకులు పరస్పర సమన్వయంతో ముందుకు వెళ్తారని తెలిపారు. గ్రామ, మండల స్థాయిల్లో చర్చలు జరిపి ప్రజల్లో ఆదరణ ఉన్న, సమర్థత కలిగిన అభ్యర్థులను గుర్తించి అవకాశం కల్పిస్తామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవని, అందువల్ల మూడు పార్టీల మధ్య అవగాహనతో రెబల్ అభ్యర్థులు లేకుండా ఉమ్మడి అభ్యర్థి విజయమే లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఇప్పటికే సమన్వయ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. అన్ని స్థాయిల్లో కలిసికట్టుగా పనిచేస్తూ 100 శాతం విజయ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కూటమి ధర్మాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్త పాటించాలని, వ్యక్తిగత అభిప్రాయాల కంటే కూటమి విజయం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు.

కూటమి ఐక్యతకు అనుగుణంగా
జనసేన శ్రేణులు పనిచేస్తున్నాయి

- **23 మున్సిపాలిటీలు, పంచాయతీ ఎన్నికల్లోనూ ప్రజలు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలి**
- **రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పార్టీల ఉమ్మడి కార్యాచరణ**

మంగళగిరి (చైతన్య రథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీలను అఖండ మెజారిటీతో గెలిపించడం పట్ల రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ హర్షం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల మాదిరిగానే మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు కూటమి పార్టీల పక్షాన నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పార్టీలు ఐక్యంగా కలిసి పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో కూటమి పార్టీల నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసే ప్రజలు కూటమి పార్టీలను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన విధ్వంసం, అవినీతితో ప్రజలు విసిగిపోయి కూటమి పార్టీలకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగించడం శుభపరిణామమన్నారు. త్వరలో జరగనున్న 23 మున్సిపాలిటీలు, ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే విధంగా కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.

కూటమి ఐక్యతకు అనుగుణంగా జనసేన నాయకులు పనిచేస్తున్నారు

గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని, ప్రజలు ఆ పాలనపై విసుగు చెందారని నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆ పరిస్థితులను అధిగమించి కూటమి ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎన్డీయే పార్టీల అభ్యర్థులు ఎక్కడ పోటీ చేసినా వారి గెలుపు కోసం జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేస్తున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో కూటమి పార్టీలు కలిసికట్టుగా యువ నాయకత్వానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాయని తెలిపారు. కొత్త ఆలోచనలతో ముందుకొస్తున్న యువతకు అవకాశాలు కల్పిస్తూ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇచ్చామన్నారు. ప్రజలు కూడా యువ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేస్తున్న కూటమి పార్టీలకు ప్రజల ఆశీర్వాదం అవసరమని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన స్ఫూర్తిని త్వరలో జరగనున్న 23 మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్‌తో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు.



బీ.కొత్తకోట మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులను గెలిపించాలి

ఛైర్మన్ అభ్యర్థి శ్రీనివాస్‌తో పాటు 24మంది కౌన్సిలర్ల - విజయానికి సమష్టిగా కృషి చేయాలి: మంత్రి మండిపల్లి

రాయచోటి (చైతన్య రథం): బీ.కొత్తకోట నూతన మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఛైర్మన్ అభ్యర్థి శ్రీనివాస్‌తో పాటు 24 మంది కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో మంత్రి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజల్లోకి వెళ్లాలని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు. ఛైర్మన్ అభ్యర్థి శ్రీనివాస్‌తో పాటు 24 మంది కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో దామచర్ల సత్య, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, జడ్పీటీసీ ప్రసాద్ బాబు, శంకర్ యాదవ్‌తో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏకగ్రీవ గ్రామ పంచాయతీల్లో
అదే రోజు ఉపసర్పంచ్ ఎన్నిక

- **రిటర్నింగ్ అధికారులకు ఎస్ఈసీ స్పష్టమైన ఆదేశాలు**
- **సర్పంచ్, వార్డు సభ్యులంతా ఏకగ్రీవమైతే వెంటనే ఎన్నిక పూర్తి చేయాలి**

విజయవాడ (చైతన్య రథం): రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు జరుగుతున్న రెండో సాధారణ ఎన్నికలు–2026లో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల్లో ఉపసర్పంచ్ ఎన్నికను అదే రోజు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ఫలితాలు ప్రకటించిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

కాకినాడ జిల్లా పంచాయతీ అధికారి కోరిన వివరణకు స్పందిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయాన్ని వెల్లడించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం రిటర్నింగ్ అధికారి జారీ చేసే ఎన్నికల నోటీసుతో ప్రక్రియ ప్రారంభమవుతుందని, అందులో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించే ప్రదేశం, తేదీ, సమయాన్ని కూడా పేర్కొంటారని కమిషనర్ వివరించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాతే సర్పంచ్, వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారా లేదా అన్న విషయం స్పష్టమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన రిటర్నింగ్ అధికారుల హ్యాండ్‌బుక్‌లోని అధ్యాయం–IXలో ఈ అంశంపై మార్గదర్శకాలు ఉన్నాయని పేర్కొన్నారు. సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనప్పుడు, హ్యాండ్‌బుక్‌లోని అధ్యాయం–XVIIలో సూచించిన విధానాన్ని అనుసరించి రిటర్నింగ్ అధికారి ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన మొత్తం పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో, ఉపసర్పంచ్ ఎన్నిక కోసం ముందుగా నిర్ణయించిన తేదీ వరకు వేచి ఉండకుండా ప్రక్రియను అదే రోజు పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఈ మార్గదర్శకాలను జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు.

1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 14(10) ప్రకారం గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజే ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని నిబంధన ఉందని గుర్తుచేశారు. 2006 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికల నిర్వహణ) నిబంధనల్లోని రూల్ 3(1) కూడా ఇదే విషయాన్ని నిర్దేశిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన వెంటనే అదే రోజు ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించేలా రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు.

వైసీపీ దాడులపై ఎస్ఈసీకి ఫిర్యాదు

- కడప, పల్నాడు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు
- చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ ప్రతినిధి బృందం వినతి
- పులివెందులలో ఇక వైసీపీ అరాచకాలు, దొంగ ఓట్లు చెల్లవు
- నామినేషన్‌కు వెళ్లిన వారిపై రాళ్ల దాడి.. పోలీసులపైనా దౌర్జన్యం



విజయవాడ (చైతన్య రథం): గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కడప, పల్నాడు జిల్లాల్లో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలు, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై తెలుగుదేశం పార్టీ నేతల బృందం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాకు ఫిర్యాదు చేసింది. టీడీపీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య నేతృత్వంలో మాజీ ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ ఎస్ రాజశేఖర్, ఏపీ బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్‌లతో కూడిన బృందం ఎస్ఈసీని కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు అందజేసింది. కడప, పల్నాడు జిల్లాల్లో వైసీపీయేతర మద్దతుదారులు, పోలీసులపై జరిగిన దాడులు, బెదిరింపులు, వాహనాల ధ్వంసానికి సంబంధించిన వీడియో ఆధారాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను ఎన్నికల కమిషనర్‌కు అందించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా తక్షణమే జోక్యం చేసుకుని, ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అరాచక పరంపర ఇంకా కొనసాగుతోందని విమర్శించారు. నాలుగు దశాబ్దాలుగా వైఎస్ కుటుంబం దౌర్జన్యాలు, రౌడీయిజం సాగించిన పులివెందుల నియోజకవర్గంలో తొలిసారిగా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ దౌర్జన్యాలను ఎదిరించి ప్రజలు ఓట్లు వేసి జగన్‌కు ఓటమి రుచి చూపించారని పేర్కొన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా జగన్ తన ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని మార్చుకోలేదని, తనను ఓడించారనే కక్షతో సొంత నియోజకవర్గంలోనే అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చక్రాయపేట మండలం సురభి పంచాయతీ పరిధిలోని నాగులగుట్టపల్లి గ్రామంలో నామినేషన్ వేయడానికి వెళ్లిన వారిపై వైసీపీ శ్రేణులు రాళ్లతో దాడి చేశాయని వర్ల రామయ్య ఆరోపించారు. దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన పోలీసులపై కూడా కర్రలు, చేతులతో దాడి చేసి చెల్లాచెదురు చేశారని అన్నారు. బాధితులు టీడీపీకి చెందినవారు కూడా కాదని, అయినప్పటికీ వారిపై దాడికి తెగబడ్డారని విమర్శించారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో పోలీసు జీపును సైతం ఎత్తి పడేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు.

మరోవైపు వైసీపీ నేతలు తమపై టీడీపీ నామినేషన్లు వేయనివ్వడం లేదంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేయడం విడ్డూరంగా ఉందని వర్ల రామయ్య అన్నారు. టీడీపీ నేతలు నామినేషన్ పత్రాలు లాక్కున్నారని ఆరోపిస్తే, అందుకు సంబంధించిన ఒక్క వీడియో ఆధారమైనా చూపించాలని సవాల్ విసిరారు. వైసీపీ శ్రేణులు రాళ్లతో దాడి చేసిన దృశ్యాలు, పోలీసులపై దాడులకు సంబంధించిన వీడియోలను తాము ఇప్పటికే ఎస్ఈసీకి అందజేశామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడం లేదని ప్రచారం చేసేందుకు, రాబోయే ఓటమికి సాకులు వెతుక్కోవడానికి జగన్ ఉద్దేశపూర్వకంగా ఈ ఘటనలను సృష్టిస్తున్నారని వర్ల రామయ్య ఆరోపించారు. టీడీపీ నేతల వాహనాలను తగలబెట్టి, ఆ నిందను తమపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగన్ అబద్ధాలు మానుకుని వాస్తవాలను అంగీకరించాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో, ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని వర్ల రామయ్య పేర్కొన్నారు. పులివెందులలో ఇకపై వైసీపీ దౌర్జన్యాలు, దొంగ ఓట్ల వ్యవహారాలు చెల్లవని, అక్కడి ప్రజలు చైతన్యవంతులయ్యారని అన్నారు.

నేడు మండల పరిషత్‌లు, రేపు జిల్లా పరిషత్‌ల తొలి సమావేశాలు

- ప్రజాప్రతినిధుల ఐదేళ్ల పదవీకాలం ఈ తేదీలనుంచే ప్రారంభం

విజయవాడ (చైతన్య రథం): రాష్ట్రంలోని మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల తొలి సమావేశాల నిర్వహణ తేదీలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. ఈనెల 19న మండల ప్రజా పరిషత్‌లకు, 20న జిల్లా ప్రజా పరిషత్‌లకు తొలి సమావేశాలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. సమావేశాల తేదీల నుంచే ఎన్నికైన సభ్యులు, కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, చైర్‌పర్సన్‌లు, వైస్‌చైర్‌పర్సన్‌ల ఐదేళ్ల పదవీకాలం ప్రారంభం కానుందని తెలిపారు. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల రెండో సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 7న ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలను ప్రకటించినట్లు కమిషనర్ వివరించారు. అనంతరం మండల పరిషత్‌ల కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల ఎన్నిక కోసం నవంబర్ 19న, జిల్లా పరిషత్‌ల కో-ఆప్టెడ్ సభ్యులు, చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌ల ఎన్నిక కోసం నవంబర్ 20న ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేసినట్లు తెలిపారు. 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్లు 153(3), 181(4) ప్రకారం సాధారణ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం ఎన్నికైన సభ్యులతో మండల, జిల్లా పరిషత్‌ల తొలి సమావేశాలు నిర్వహించి అధ్యక్ష, ఉపాధ్యక్షులు, చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌ల ఎన్నిక చేపట్టాల్సి ఉంటుందని వివరించారు.

అదేవిధంగా, ఈ చట్టంలోని సెక్షన్లు 153(5), 154(ii), 181(6), 182(ii) ప్రకారం మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికైన సభ్యులు, కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, చైర్‌పర్సన్‌లు, వైస్‌చైర్‌పర్సన్‌ల ఐదేళ్ల పదవీకాలం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిర్ణయించిన తొలి సమావేశం తేదీ నుంచి ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243Kతో పాటు 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ నవంబర్ 19న మండల ప్రజా పరిషత్‌ల తొలి సమావేశ, నవంబర్ 20న జిల్లా ప్రజా పరిషత్‌ల తొలి సమావేశ తేదీగా నిర్ణయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఈ తేదీల నుంచే సంబంధిత మండల, జిల్లా పరిషత్‌ల ప్రజాప్రతినిధుల ఐదేళ్ల పదవీకాలం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు.

రాబోయే పంచాయతీ, 23 మున్సిపల్ ఎన్నికల్లోనూ కూటమిదే గెలుపు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు
- ప్రకృతి విపత్తులను సైతం లెక్కచేయకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు
- ఏపీకి రూ.9 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు రావడం ప్రభుత్వంపై నమ్మకానికి నిదర్శనం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టీకరణ



మంగళగిరి (చైతన్య రథం): ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరోసారి కూటమికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులనే గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి సాధించిన అద్భుత విజయం వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, దూరదృష్టి, యువనేత నారా లోకేష్ సమన్వయ కృషి ఎంతో ఉందని మాధవ్ కొనియాడారు. తెలుగుదేశం పార్టీ పెద్దమనసుతో జనసేన, బీజేపీలకు తగిన గౌరవం, ప్రాధాన్యత ఇస్తూ సీట్ల పంపకాన్ని సామరస్యంగా పూర్తి చేయడం ప్రశంసనీయమన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో సాధారణంగా రెండు పార్టీల మధ్యే పొత్తు కుదరడం కష్టమని, అలాంటిది మూడు ప్రధాన పార్టీలు కలిసి దాదాపు 90 పట్టణ స్థానిక సంస్థలు, 963 జడ్పీటీసీలు, సుమారు 9,900 ఎంపీటీసీ స్థానాల్లో ఎలాంటి విభేదాలు లేకుండా సీట్ల సర్దుబాటు చేసుకుని, కలిసికట్టుగా పోరాడి విజయం సాధించడం దేశ రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచిందని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల తీర్పును సైతం తలదన్నేలా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు కూటమికి పట్టం కట్టారని పేర్కొన్నారు.

సీమలో అరాచక శక్తులకు ప్రజలు ఓటుతో చరమగీతం పాడారు

రాయలసీమలో దశాబ్దాలుగా పాతుకుపోయిన అరాచక, ఫ్యాక్షన్ శక్తులకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో గట్టి బుద్ధి చెప్పి, వాటి ఆధిపత్యానికి చరమగీతం పాడారని మాధవ్ స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా భయాందోళనలతో ఓటు హక్కును వినియోగించుకోలేక బాధపడిన సామాన్య ప్రజలు ఈసారి నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారని చెప్పారు. పులివెందుల వంటి ప్రాంతాల్లోనూ ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి, ఇన్నేళ్ల తర్వాత స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం దొరికిందని ఆనందం వ్యక్తం చేయడం రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తిరిగి బతికిందనడానికి నిదర్శనమన్నారు. ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరింత బాధ్యతతో ముందుకు సాగుతుందని తెలిపారు.

తుఫాన్లను సైతం లెక్కచేయకుండా ప్రజలు కూటమికి అండగా నిలిచారు

ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల తీర్పు ప్రత్యక్ష సాక్ష్యమని మాధవ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభంలో ఒక తుఫాను, మధ్యలో మరో తుఫాను వచ్చాయని, మరో తుఫాను ముప్పు కూడా ఉందని గుర్తుచేశారు. వరుస ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా ప్రజలు వెనుకడుగు వేయకుండా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి కూటమికి అనుకూలంగా తీర్పు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రజల తీర్పును కూటమి శిరసావహిస్తోందని, దీనివల్ల తమపై మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. ప్రజలకు మరింత చేరువై, జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా సేవ చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం 'సేవా సంకల్పం' అని వివరించారు.


సాంకేతిక కారణాలతో కొంత ఆలస్యమైన 16వ ఆర్థిక సంఘం నిధులు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే, డిసెంబర్ నుంచి విడుదల కావడం ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు అందేలా పటిష్టమైన వ్యవస్థను నిర్మించబోతున్నామని, పట్టణ స్థానిక సంస్థలకు కూడా నిధులు అందనున్నాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతులను పెద్ద ఎత్తున కల్పించి, ప్రజల సమృద్ధికి కృషి చేస్తామన్నారు. ఉపాధి కోసం గ్రామాల నుంచి ప్రజలు వలస వెళ్లకుండా పల్లెలను బలోపేతం చేసేందుకు అవసరమైన అవకాశాలను అందిపుచ్చుకుంటామని చెప్పారు. నిజమైన ప్రజాస్వామ్యంలో పంచాయతీ వ్యవస్థ అత్యంత కీలకమైనదని, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అది మరింత బలోపేతం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కూటమిపై నమ్మకంతోనే ఏపీకి రూ.9 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు

ఇటీవల జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం కూటమి ప్రభుత్వ సమర్థవంతమైన పనితీరుకు నిదర్శనమని మాధవ్ పేర్కొన్నారు. గత సదస్సులకు భిన్నంగా ఈసారి వివిధ దేశాల కాన్సుల్ జనరల్స్ స్వయంగా సమావేశాలకు హాజరయ్యారని చెప్పారు. దేశీయ, అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి తరలిరావడానికి ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగగలదన్న నమ్మకమే కారణమన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల తొలి విడత ఫలితాలు ఆ నమ్మకాన్ని మరింత బలోపేతం చేశాయని, అందువల్లే సదస్సులో రాష్ట్రానికి రూ.9 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. గతంలో వచ్చిన సుమారు రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులకు అదనంగా ఇంత భారీ స్థాయిలో పెట్టుబడులు రావడం దేశంలోనే విశేషమని కొనియాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఈ విషయంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని అభినందించారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా 'డెస్టినేషన్ టు ఆంధ్రప్రదేశ్' అనే వాతావరణం ఏర్పడిందన్నారు. ఈ అభివృద్ధి ప్రస్థానం నిరంతరాయంగా కొనసాగాలంటే రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మాధవ్ విజ్ఞప్తి చేశారు. మూడు పార్టీల మధ్య, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సౌహార్ద వాతావరణాన్ని కొనసాగించేందుకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. 2029 ఎన్నికల్లో ఇప్పటి కంటే రెట్టింపు ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ రాష్ట్రంలో సానుకూల వాతావరణాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. రాబోయే పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదుగుతుందని, దాన్ని ఎవరూ ఆపలేరని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. నంబర్ వన్ 'వికసిత ఆంధ్ర' సాధనకు అందరూ కలిసి అడుగులు వేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి సంపూర్ణ మద్దతు తెలపాలని పీవీఎన్ మాధవ్ కోరారు.

చైతన్యరథం



తుపాను ముప్పుపట్ల అప్రమత్తం



- 48 గంటలపాటు యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉండాలి
- ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: హోంమంత్రి అనిత ఆదేశం

అమరావతి (చైతన్య రథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తీవ్ర తుపాను నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావం, ముందస్తు జాగ్రత్తలు, సహాయక చర్యలపై హోంమంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రానున్న 48 గంటల పాటు రాష్ట్రంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తతతో ఉండాలని ఆమె ఆదేశించారు. తుపాను కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అక్వాన్ తుపాను మందగమనంతో గంటకు కేవలం 8 కిలోమీటర్ల వేగంతో కదులుతున్నట్లు అధికారులు హోంమంత్రికి వివరించారు. ఎల్లుండి మధ్యాహ్నానికి శ్రీకాకుళం–దక్షిణ ఒడిశా ప్రాంతాల్లో తీరాన్ని దాటే అవకాశం ఉందని, తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అంచనా వేశారు. తుపాను ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. తుపాను అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు 13 జాతీయ విపత్తు స్పందన దళాలు, 11 రాష్ట్ర విపత్తు స్పందన దళాలతో పాటు స్థానిక అగ్నిమాపక బృందాలను సిద్ధంగా ఉంచినట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. అవసరమైన ప్రాంతాల్లో సహాయక బృందాలను తక్షణమే రంగంలోకి దింపేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన నియంత్రణ కేంద్రాలు నిరంతరం 24 గంటల పాటు పనిచేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సహాయం కోరే సమాచారంపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. తీర ప్రాంత ప్రజలు అత్యవసర పరిస్థితులు వినా ఇళ్ల నుంచి బయటకు రావద్దని హోంమంత్రి సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అధికారులు సూచించిన వెంటనే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని కోరారు. వర్షాలు, బలమైన ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల్లో తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పొలాల్లో పనిచేసే సమయంలో వాతావరణ పరిస్థితులను గమనిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

విద్యుత్ అంతరాయం, చెట్లు కూలిపోవడం, రహదారులపై నీరు నిలవడం వంటి సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. విద్యుత్ స్తంభాలు కూలిపోయినా, విద్యుత్ తీగలు తెగిపడినా వాటి సమీపానికి వెళ్లరాదని హెచ్చరించారు. ప్రజలు అధికారికంగా జారీ చేసే వాతావరణ హెచ్చరికలను మాత్రమే విశ్వసించాలని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే నిర్ధారణలేని వార్తలు, వదంతులను నమ్మవద్దని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం 112, 1070, 18004250101 నంబర్లను సంప్రదించాలని హోంమంత్రి సూచించారు. విద్యుత్ అంతరాయం, చెట్లు కూలడం, నీటి నిల్వలు, ఇతర సమస్యలపై 'మన మిత్ర' వాట్సాప్ నంబరు 9552300009కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన ప్రతి సందర్భంలో స్థానిక అధికారులను సంప్రదించాలని హోంమంత్రి అనిత విజ్ఞప్తి చేశారు. తుపాను ముప్పు పూర్తిగా తొలగిపోయే వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు.

ఇన్సూరెన్స్ లేని వాహనాలతో జరిమానాలు, చట్టపరమైన ఇబ్బందులు తప్పవు

- ప్రతి వాహనానికి థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తప్పనిసరి
- గడువు ముగియకముందే బీమా రెన్యువల్ చేసుకోవాలి
- వాహనదారులకు మంత్రి మండిపల్లి సూచన



అమరావతి (చైతన్య రథం): వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు చెల్లుబాటు అయ్యే థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి జరిమానాలు విధించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంపై ఆయన స్పందించారు. టోల్ ప్లాజాల వద్ద ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించే విధానం అమలులోకి వస్తున్న నేపథ్యంలో వాహనదారులు ముందస్తుగా అప్రమత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో తీసుకొస్తున్న నూతన విధానానికి అనుగుణంగా ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వాహనానికి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఉండాలని, బీమా గడువు ముగియకముందే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడిపి జరిమానాలు, చట్టపరమైన ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడంతోపాటు రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు పరిహారం అందించడంలో థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రవాణా శాఖ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, రాష్ట్రంలోని వాహనదారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

అక్వాన్ తుపానుపై

విద్యుత్ శాఖ అప్రమత్తం

- నెల్లూరు నుంచి విశాఖ వరకు ప్రత్యేక నిఘా
- 120 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం
- ముందస్తు చర్యలకు మంత్రి గొట్టిపాటి ఆదేశం
- సిబ్బంది, సామాగ్రి కోసం తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రికి గొట్టిపాటి లేఖ

అమరావతి (చైతన్య రథం): అక్వాన్ తుపాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. నెల్లూరు నుంచి విశాఖపట్నం వరకు తీర ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తుపాను ప్రభావంతో గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున, విద్యుత్ వ్యవస్థకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ మేరకు మూడు డిస్కంల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. తుపాను తీవ్రత దృష్ట్యా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. అదనపు సిబ్బంది అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రికి ఇప్పటికే లేఖ రాసినట్లు వెల్లడించారు. అర్నాబ్, మురసు తుపానుల సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అక్వాన్ తుపాను సహాయక చర్యలకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి



సూచించారు. విద్యుత్ స్తంభాలు కూలిపోయినా, సరఫరా వ్యవస్థ దెబ్బతిన్నా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు చేసి, ఫిర్యాదులను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. శాఖాపరమైన నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా విద్యుత్ సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని ఆదేశించారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేసినా, తుపాను కారణంగా అంతరాయం ఏర్పడినా వినియోగదారులకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు.



కువైట్‌లో చిక్కుకున్న తెలుగువాసికి మంత్రి సత్యకుమార్ అండ

-సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర విదేశాంగ శాఖకు లేఖ

అమరావతి (చైతన్యరథం): కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్నమయ్య జిల్లా వాయల్పాడుకు చెందిన బండిరెడ్డి కిరణ్‌ను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. యజమాని, ఏజెంట్‌పరంగా ఇబ్బందుల్లో పడ్డ కార్మికుడు కిరణ్‌కు అవసరమైన సహాయం అందించి, ఆయనను భారతదేశానికి రప్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్‌కు లేఖ రాశారు. కువైట్‌లో తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ కిరణ్ కుటుంబ సభ్యులు మంత్రి కార్యాలయాన్ని సంప్రదించి సహాయం కోరారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి, సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టారు. భారత రాయబార కార్యాలయం ద్వారా జోక్యం చేసుకుని కిరణ్‌కు అవసరమైన సహాయం అందించాలని, ఆయనను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు.

‘అక్వాన్’పట్ల అప్రమత్తం

- పంటల రక్షణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి
- రైతులకు వ్యవసాయ మంత్రి కింజరాపు సూచన
- కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిపై సమీక్ష..
- ప్రజా భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం



కోటబొమ్మాళి (చైతన్య రథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాను తీవ్రత ఎక్కువగా ఉండటంతో శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. ఈ నెల 19, 20 తేదీల వరకు తుపాను ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. తుపాను పరిస్థితులపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడి జిల్లాలో పరిస్థితులను సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పునరావాస కేంద్రాలు, కంట్రోల్ రూములను సిద్ధంగా ఉంచాలని సూచించారు.

రైతులు పంటల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల సూచనల నేపథ్యంలో రైతులు ప్రస్తుతం చేపడుతున్న వరి కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వరి కోతలు పూర్తిచేసిన రైతులు ధాన్యాన్ని కుప్పలుగా చేర్చి, వర్షపు నీరు చేరకుండా, పంట తడవకుండా టార్పాలిన్లు, ఇతర కవర్లతో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాల కారణంగా రైతులు సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు జారీ చేసే హెచ్చరికలను గమనిస్తూ వ్యవసాయ పనుల విషయంలో తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలని, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. రహదారులపై చెట్లు కూలినప్పుడు వెంటనే తొలగించేలా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, మందులు వంటి నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేలా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. తుపాను సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రైతులు కూడా పంటల రక్షణకు ప్రాధాన్యమిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

మేయర్ అభ్యర్థిగా సామాన్య కార్యకర్త



- ఆస్తులు కాదు.. పార్టీ కోసం చేసిన కష్టమే అర్హత!
- మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా పేరం
- గిరిజన సామాజిక వర్గానికి చెందిన సామాన్య కార్యకర్తకు అవకాశం
- సొంత ఇల్లు, భూములు లేవు.. అఫిడవిట్‌లో రూ.54,962 చరాస్తులే వెల్లడి
- క్లస్టర్ ఇన్‌ఛార్జిగా పనిచేసిన గుత్తికొండ ధనుంజయ్‌కు పొలిట్‌బ్యూరోలో స్థానం

మంగళగిరి (చైతన్య రథం) రాజకీయాల్లో పదవులు దక్కాలంటే ఆర్థిక స్థోమత, కుటుంబ నేపథ్యం, రాజకీయ పలుకుబడి తప్పనిసరి కాదని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తీసుకున్న నిర్ణయాలు చర్చకు దారితీస్తున్నాయి. పార్టీ కోసం సామాన్య కార్యకర్తగా పనిచేసిన పేరం ఏడుకొండలును మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేయడం ఇందుకు ఉదాహరణగా నిలుస్తోంది. గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఏడుకొండలుకు పెద్దగా ఆస్తిపాస్తులు, రాజకీయ కుటుంబ నేపథ్యం లేకపోయినా మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అఫిడవిట్‌లో వెల్లడైన ఆస్తులు రూ.54,962 మాత్రమే

మేయర్ ఎన్నికకు సంబంధించి పేరం ఏడుకొండలు సమర్పించిన అఫిడవిట్‌లోని వివరాలు ఆయన ఆర్థిక పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఆయన పేరుపై మొత్తం చరాస్తుల విలువ రూ.54,962గా పేర్కొన్నారు. ఇందులో చేతిలో ఉన్న నగదు రూ.50 వేలు కాగా, బ్యాంకు ఖాతాల్లో రూ.4,962 మాత్రమే ఉన్నట్లు వెల్లడించారు. ఆయన పేరుపై సొంత ఇల్లు, వ్యవసాయ భూమి, వ్యవసాయేతర స్థలం, వాణిజ్య భవనాలు, సొంత వాహనం లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. బంగారం, ఇతర విలువైన ఆభరణాలు కూడా లేవని వెల్లడించారు. మరోవైపు వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు కలిపి రూ.3.89 లక్షల మేర రుణబాధ్యతలు ఉన్నట్లు తెలిపారు. ఆయన భార్య పేరుపై రూ.89,188 విలువైన చరాస్తులు ఉన్నాయని, కుటుంబ సభ్యుల పేర్లపై స్థిరాస్తులు లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

కార్యకర్తే అధినేత.. ఆచరణలో చూపిస్తున్న లోకేష్

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని నారా లోకేష్ తరచూ చెబుతుంటారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలన్న ఆలోచనలో భాగంగానే సామాన్య కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆర్థిక స్థోమత, సామాజిక పలుకుబడి కంటే పార్టీ కోసం చేసిన కృషికి ప్రాధాన్యత ఇస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మంగళగిరిలో సామాన్య కార్యకర్తలకు ప్రాధాన్యం

పేరం ఏడుకొండలు ఎంపికతో పాటు, గతంలో క్లస్టర్ ఇన్‌ఛార్జిగా పనిచేసిన గుత్తికొండ ధనుంజయ్‌కు టీడీపీ పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించడం కూడా పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్న నిర్ణయాలుగా చర్చకు వస్తున్నాయి. పార్టీ కోసం కష్టపడే వారికి ఉన్నత పదవులు దక్కుతాయనే భరోసా ఈ నిర్ణయాల ద్వారా కలుగుతోందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. మంగళగిరి మేయర్ అభ్యర్థిగా పేరం ఏడుకొండలు ఎంపిక కావడం ద్వారా సామాన్య కార్యకర్తకు కూడా రాజకీయంగా ఎదిగే అవకాశం ఉంటుందనే సందేశం వెళ్లిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కార్యకర్తను కేవలం పార్టీ కార్యక్రమాలకు పరిమితం చేయకుండా, నాయకత్వ బాధ్యతలు చేపట్టే స్థాయికి తీసుకెళ్లాలన్న ఆలోచనకు ఈ ఎంపికను ఉదాహరణగా పేర్కొంటున్నాయి.

అగ్నిప్రమాదంలో వలలు కోల్పోయిన
మత్స్యకారులకు అండగా నిలవండి

- బాధితులకు పరిహారం అందించే ఏర్పాటు చేయాలి
- ప్రకాశం జిల్లా కలెక్టర్‌ను ఆదేశించిన డిప్యూటీ సీఎం



అమరావతి (చైతన్య రథం): ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం కె. పల్లెపాలెంలో అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో వలలు కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఆయన ప్రకాశం జిల్లా కలెక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులంతా తమ వలలను షెడ్లలో భద్రపరచగా, అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ ప్రమాదంలో సుమారు 250 నుంచి 300 వలలు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. తుపాను కారణంగా ఇప్పటికే వేట విరామం కొనసాగుతుండగా, వలలు కూడా కాలిపోవడంతో మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. బాధిత కుటుంబాలకు తక్షణమే నిత్యావసర సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన మత్స్యకారులకు తగిన నష్టపరిహారం అందించాలని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన 2.0 పథకం కింద దగ్ధమైన వలల స్థానంలో కొత్త వలలను తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వలలు కోల్పోయిన మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు.

అక్వాన్ తీవ్ర తుపాను.. ఉత్తరాంధ్రకు భారీ వర్ష సూచన

-శుక్రవారం నరసాపురం-పూరీ మధ్య తీరందాటే అవకాశం

విజయవాడ (చైతన్య రథం): బంగాళాఖాతంలో అక్వాన్ తీవ్ర తుపాను కొనసాగుతున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శుక్రవారం మధ్యాహ్నానికి నరసాపురం–పూరీ మధ్య ఉత్తరాంధ్ర–దక్షిణ ఒడిశా తీరాలను తుపానుదాటే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ తెలిపారు. గత ఆరు గంటల్లో గంటకు 9 కిలోమీటర్ల వేగంతో తుపాను కదులుతోందని, ప్రస్తుతం నరసాపురానికి 500 కిలోమీటర్లు, కళింగపట్నానికి 540 కిలోమీటర్లు, చెన్నైకి 560 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కు 630 కిలోమీటర్లు, పూరీకి 690 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని వెల్లడించారు. గురువారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం,



విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 60–70 కిలోమీటర్లు, గరిష్ఠంగా 80 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. తుపాను ప్రభావం నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యల కోసం మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను శ్రీకాకుళం, టెక్కలి, పలాసలో, ఒక ఎస్డీఆర్ఎఫ్ బృందాన్ని విజయనగరంలో, మరో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, సీతంపేటలో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. మొత్తం ఐదు ఎన్డీఆర్ఎఫ్, ఒక ఎస్డీఆర్ఎఫ్ బృందాలతోపాటు స్థానిక అగ్నిమాపక సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉన్నారని వివరించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

జగన్‌కు మానవీయ విలువలు ఒంటబట్టవు

- గొడ్డలి పార్టీ నేతకు కావాల్సిందల్లా డబ్బు, అధికారమే
- సీఎం చంద్రబాబుకు కుమార్తె పెళ్లి పత్రిక షర్మిల ఇవ్వడం తప్పా..?
- మహిళలను కించపరిచేలా నీలి మీడియాలో కథనాలు
- తల్లిని తిట్టిన వారే నేడు జగన్ వెంట ఉన్నారు
- అసెంబ్లీ సాక్షిగా భువనమ్మను అవమానించిన గొడ్డలి పార్టీ
- పైశాచిక ఆనందాన్ని పొందిన జగన్ :మంత్రి సవిత ఆగ్రహం



పెనుకొండ/శ్రీసత్యసాయి (చైతన్య రథం): జగన్ రెడ్డికి అధికారం, డబ్బే తప్ప మానవీయ విలువలు, సంబంధాలు ఒంటబట్టవని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత విరుచుకుపడ్డారు. తన నీలి మీడియాలో రాసిన వార్తతో తోడబుట్టిన చెల్లెలు షర్మిలను మాత్రమే కాకుండా యావత్తు రాష్ట్ర మహిళలనే కించపరిచారని, జర్నలిజం విలువలను ఆయన మీడియా దిగజారుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. తండ్రి సమానులైన సీఎం చంద్రబాబును కలిసి వైఎస్ షర్మిల తన కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను ఇవ్వడంపై తప్పుబడుతూ జగన్ మీడియా రాసిన కథనంపై మండిపడ్డారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వార్త ప్రచురించారన్నారు. కేవలం షర్మిలను మాత్రమే కాకుండా రాష్ట్ర మహిళలను కించపరిచారన్నారు. జగన్‌కు తెలిసే వార్త ప్రచురించారన్నారు. మహిళలపై జగన్‌కు ఎప్పుడూ సదభిప్రాయం లేదన్నారు. గతంలో వైఎస్ విజయమ్మను విమర్శించిన వారే నేడు జగన్ చుట్టూ ఉన్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా నారా భువనేశ్వరిని దూషించినప్పుడు జగన్ పైశాచిక ఆనందం పొందారన్నారు. జగన్‌కు డబ్బు, అధికారం తప్ప మరేమీ పట్టదన్నారు. మానవీయ విలువలు, రక్త సంబంధాలు ఆయనకు ఒంటబట్టవన్నారు. బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌లో సొంత మేనకోడలి పెళ్లి జరగకుండా జగన్ అడ్డుకున్నారని, ఇదీ ఆయన నైజమని మంత్రి సవిత మండిపడ్డారు. గత సాధారణ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో జగన్‌కు మహిళలే గట్టి బుద్ధి చెప్పారన్నారు. త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ గొడ్డలి పార్టీకి మహిళలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని మంత్రి సవిత స్పష్టం చేశారు.

జర్నలిజం విలువలు దిగజార్చిన నీలి మీడియా

ఎంతో ఉన్నత విలువలు, ఆశయాలు కలిగిన రంగం మీడియా రంగమని మంత్రి సవిత కొనియాడారు. అటువంటి రంగాన్ని భ్రష్టుపట్టించేలా నీలి మీడియా వార్తలు ప్రచురిస్తోందన్నారు. ఇటీవలే జర్నలిజం గొప్పతనాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారన్నారు. కొన్ని మీడియా సంస్థలు జర్నలిజం విలువలు పాటిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యం విజయవంతమవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారన్నారు. కానీ, అందుకు విరుద్ధంగా నీలి మీడియాలో తప్పుడు కథనాలు ప్రచురిస్తూ, అబద్ధానికి మారుపేరుగా నిలిచిందని విమర్శించారు. బాబాయిని చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ చంద్రబాబుపై నెట్టే ప్రయత్నం చేశారన్నారు. జగన్ కన్నుసన్నల్లో, భారతి నేతృత్వంలో నడుస్తున్న నీలి మీడియాలో సొంత చెల్లెలిపై తప్పుడు వార్త ప్రచురించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఆ మీడియా రిపోర్టర్లు ఆలోచించాలని, మహిళలపై తప్పుడు కథనాలు రాయడం మానుకోవాలని మంత్రి సవిత హితవు పలికారు.

ఇదేనా.. మీ సంస్కారం!

- సొంత చెల్లిపై విషపు రాతలు.. వైసీపీ రాజకీయ పతనానికి పరాకాష్ట
- మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే కథనాలు దారుణం
- 11 సీట్లకు పరిమితం చేసిన ప్రజలపై పగ తీర్చుకుంటారా?
- మహిళల గౌరవాన్ని కాపాడలేకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదు
- జగన్‌ను నిగ్గదీసిన గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



మంగళగిరి (చైతన్య రథం):లిలి రాజకీయ విభేదాలను అడ్డుపెట్టుకుని మహిళల వ్యక్తిగత జీవితాలు, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సాక్షి పత్రిక, ఛానల్‌లో కథనాలు ప్రసారం చేయడం వైసీపీ రాజకీయ పతనానికి పరాకాష్ట అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. సొంత చెల్లి అని కూడా చూడకుండా వైఎస్ షర్మిల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా రాతలు రాయడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో నిజాలు చెప్పాల్సిన మీడియా, పత్రికా స్వేచ్ఛ ముసుగులో విషం చిమ్మడం సరికాదని హితవు పలికారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. సాక్షి పత్రికలో వచ్చిన కథనం చూసి ఒక రాజకీయ నాయకురాలిగా కాకుండా, సాధారణ మహిళగా తన మనసు కలత చెందిందని మాధవి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినప్పటికీ, వాటి పేరుతో మహిళల వ్యక్తిత్వాన్ని కించపరచడం తగదన్నారు. మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజంలో విలువలను పెంపొందించాలే తప్ప, వ్యక్తిగత కక్షలతో మహిళల గౌరవాన్ని దెబ్బతీయకూడదని పేర్కొన్నారు.

షర్మిల వివాహ ఆహ్వానంపై చులకన రాతలా?

వైఎస్ షర్మిల తన కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన సందర్భాన్ని సాక్షి పత్రిక వక్రీకరించి కథనం ప్రచురించడంపై మాధవి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శుభకార్యాల సమయంలో రాజకీయాలకు అతీతంగా అందరినీ ఆహ్వానించడం మన సంప్రదాయమని, తండ్రి వయసున్న వ్యక్తిని కలిసి ఆశీర్వాదం తీసుకుని పెళ్లి పత్రిక అందిస్తే దానిపై అభ్యంతరకరమైన శీర్షికలు పెట్టడం ఏ మహిళకైనా బాధ కలిగిస్తుందని అన్నారు. రాజకీయ అంశాలపై చమత్కారంతో విమర్శలు చేయడం వేరు, చీత్కారంతో మహిళల వ్యక్తిత్వాన్ని కించపరచడం వేరని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత ప్రజలందరూ ఒక్కటే అనే భావనతో పనిచేసే నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. అలాంటి నాయకుడి ఆశీస్సుల కోసం షర్మిల వెళ్లిన సందర్భాన్ని కూడా వక్రీకరించడం సమంజసం కాదన్నారు.

సాక్షి మీడియాను నడిపిస్తున్నది కూడా ఒక మహిళేనని, కనీసం ప్రూఫ్ రీడింగ్ సమయంలోనైనా సాటి మహిళ గురించి ఇంత అభ్యంతరకరమైన పదజాలం వాడటం తప్పని అనిపించలేదా అని ప్రశ్నించారు. షర్మిల సైతం ఈ కథనంపై తీవ్ర మనోవేదన వ్యక్తం చేసి, సాక్షి ఛానల్ క్షమాపణ చెప్పాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. గతంలో అమరావతి మహిళా రైతుల పట్ల కూడా ఇదే మీడియా అభ్యంతరకరమైన పదజాలం ఉపయోగించి అవమానించిందని విమర్శించారు.

11 సీట్లకు పరిమితం చేసిన ప్రజలపై పగ తీర్చుకుంటారా?


మహిళల వేషధారణ, ఆహార్యం, హావభావాలు, వ్యక్తిత్వంపై వైసీపీ నేతలు పదేపదే వ్యాఖ్యలు చేయడం వారి ఆలోచనా విధానానికి నిదర్శనమని మాధవి అన్నారు. గతంలో మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలపై ఆహార్యాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం, 'గాజులు, చీర, బొట్టు పంపిస్తాం' అంటూ చులకనగా మాట్లాడటం సరికాదన్నారు. అలాంటి వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేష్ ఎంతో హుందాగా స్పందించారని గుర్తుచేశారు. తనపై ఎన్ని వ్యక్తిగత విమర్శలు వచ్చినా పట్టించుకోకుండా రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు.

షర్మిల తన కుమార్తె వివాహ ఆహ్వాన పత్రిక ఇవ్వడానికి చంద్రబాబు వద్దకు వెళ్లిన సందర్భాన్ని వక్రీకరించడం విచారకరమన్నారు. గతంలోనూ కుమారుడి వివాహ ఆహ్వానం సందర్భంగా షర్మిల ధరించిన చీర రంగుపై విమర్శలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. సొంత సోదరి పట్ల, ఇతర మహిళల పట్ల వ్యవహరిస్తున్న తీరును బట్టి వైసీపీ పాలనలో మహిళలకు ఇచ్చిన గౌరవం ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. అధికారంలోకి వస్తే 'రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం, రెట్టింపు వడ్డిస్తాం' అంటూ వైసీపీ నేతలు హెచ్చరించడంపై స్పందిస్తూ.. అసలు ఎవరికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని జగన్‌ను ప్రశ్నించారు. 11 సీట్లకు పరిమితం చేసిన ప్రజలకా, ఆత్మగౌరవాన్ని కోరుకునే మహిళలకా, మోసపోయామని భావిస్తున్న యువతకా, లేక నిజాయితీగా పనిచేస్తున్న అధికారులకా అని నిలదీశారు. ప్రజల అభివృద్ధి గురించి మాట్లాడకుండా ప్రతీకార రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చే వారికి 2029లో ప్రజలు ఎలా అవకాశం ఇస్తారని ప్రశ్నించారు.

మహిళల గౌరవాన్ని కాపాడకపోతే మహిళా లోకమే బుద్ధి చెబుతుంది

తనకు రెండేళ్ల రాజకీయ అనుభవమే ఉన్నప్పటికీ, నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 550కు పైగా మార్కులు సాధించిన సుమారు 50 మంది విద్యార్థులను ఢిల్లీ విజ్ఞాన యాత్రకు తీసుకెళ్లానని మాధవి తెలిపారు. వారిలో వైసీపీకి మద్దతు ఇచ్చే కుటుంబాల పిల్లలు కూడా ఉన్నారని, వారి రాజకీయ నేపథ్యాన్ని పట్టించుకోకుండా ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించానని చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలు, ఆ తర్వాత ప్రజలందరూ సమానమేనని చంద్రబాబు తమకు నేర్పించారని పేర్కొన్నారు. 'తల్లికి వందనం' పథకంలోనూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించామని తెలిపారు. తనకు మద్దతు ఇచ్చేవారినే ఆదరిస్తూ, మిగిలిన వారిపై వివక్ష చూపే నాయకత్వం రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయగలదో ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు ఆలోచించాలని సూచించారు. సొంత తల్లి, చెల్లి పట్లే గౌరవం లేని వ్యక్తికి ప్రజాస్వామ్య విలువలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు.

ప్రజాస్వామ్యంలో నిజాలను నిర్భయంగా చెప్పాల్సిన మీడియా, ప్రెస్ స్వేచ్ఛ ముసుగులో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం బాధాకరమన్నారు. ఒకవైపు కూటమి ప్రభుత్వం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, అవకాశాలు కల్పిస్తూ మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుంటే, మరోవైపు వైసీపీ నేతలు, వారి సోషల్ మీడియా దాడుల వల్ల మహిళలు రాజకీయాల్లోకి రావాలంటేనే భయపడే పరిస్థితి కల్పిస్తున్నారని ఆరోపించారు. సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చే మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం తగదన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడటం చేతనైతే కాపాడాలని, లేదంటే మౌనంగా ఉండాలని హితవు పలికారు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే ధోరణి కొనసాగితే మహిళా లోకం క్షమించదని, రాబోయే ఎన్నికల్లో మహిళలే జగన్‌ను ఎమ్మెల్యేగా కూడా గెలవనివ్వని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రాజకీయ అస్తిత్వం కోసం మహిళలను పావులుగా వాడుకోవడం మానుకోవాలని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని గళ్ళా మాధవి పేర్కొన్నారు.



పచ్చి అబద్ధాల సాక్షి!

- **తల్లికి వందనం పథకంపై కథనం వాస్తవ విరుద్ధం**
- **పిల్లల భవిష్యత్తుకు అమలు చేస్తున్న పథకంపైనా రాజకీయ దుష్ప్రచారమా?**
- **వాస్తవాలను ఆధారాలతో వెల్లడించిన ఎమ్మెల్యే గౌతు శిరీష**





అమరావతి (చైతన్య రథం): తల్లికి వందనం పథకంపై సాక్షి పత్రిక మరోసారి వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిందని ఎమ్మెల్యే గౌతు శిరీష మండిపడ్డారు. నవంబర్ 18న 'సాయం కోసం.. తల్లుల వందనం' శీర్షికతో ప్రచురించిన కథనంలో ఐదుగురు విద్యార్థులకు పథకం సాయం అందలేదంటూ చేసిన ఆరోపణలు వాస్తవ విరుద్ధమని ఆధారాలతో వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం అమలు చేస్తున్న పథకంపైనా రాజకీయ దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ మేరకు ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. సాక్షి ప్రస్తావించిన ఐదుగురు విద్యార్థుల్లో ఇద్దరికి ఇప్పటికే రూ.13 వేల చొప్పున నగదు జమ అయిందని, మిగిలిన ముగ్గురు ప్రస్తుత అర్హత నిబంధనల ప్రకారం అనర్హులుగా నమోదయ్యారని గౌతు శిరీష తెలిపారు. ఈ వివరాలను వెల్లడించకుండా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సాక్షి పత్రిక ఏకపక్ష ధోరణికి నిదర్శనమని పేర్కొన్నారు.



ఐదుగురు విద్యార్థుల విషయంలో వాస్తవాలివీ..

చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం టి.కె.ఎం.పేటలో 8వ తరగతి చదువుతున్న టి. వైష్ణవికి తల్లికి వందనం పథకం కింద రూ.13,000 జమ అయినట్లు తెలిపారు. అయితే, ఆమె తల్లి హేమలత 2023లో మరణించారని, ఆ తర్వాత పోర్టల్‌లో సంరక్షకుల వివరాలు మార్చకపోవడంతో నగదు పాత బ్యాంకు ఖాతాలో జమ అయిందని వివరించారు.

అదే జిల్లాలోని కార్వేటినగరం మండలం కొదండరామాపురం ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న డి రేశ్వంత్ కుటుంబ సగటు విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించి ఉండటంతో అధికారిక పోర్టల్‌లో అనర్హుడిగా నమోదయ్యారని పేర్కొన్నారు. దీనిపై ఇప్పటికే అభ్యంతరం నమోదు చేయగా, విద్యుత్ శాఖ పరిశీలనలో ఉందని తెలిపారు.

కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన పులివర్తి సాన్వి, పులివర్తి సాత్విక కుటుంబంలో నెలకు రూ.10 వేలకు మించి వేతనం పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగి ఉన్నట్లు నమోదైందని, ఈ కారణంగా ప్రస్తుత నిబంధనల ప్రకారం వారిద్దరూ అనర్హులుగా గుర్తించబడ్డారని వివరించారు.

గుంటూరు జిల్లాకు చెందిన టి. హన్విక సాయికి కూడా రూ.13,000 విజయవంతంగా జమ అయినట్లు గౌతు శిరీష వెల్లడించారు. ఆమె గతంలో చదివిన నంద్యాలలోని భాష్యం పాఠశాల వివరాలు పోర్టల్‌లో కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం గుంటూరులోని నెహ్రూనగర్ విశ్వవిజేత పాఠశాలలో చదువుతోందని తెలిపారు. పాఠశాల వివరాలు నవీకరించాల్సి ఉన్నప్పటికీ, పథకం నగదు మాత్రం జమ చేసినట్లు స్పష్టం చేశారు. ఈ వివరాలన్నింటినీ పరిగణనలోకి తీసుకోకుండా కల్పిత కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం సాక్షి పత్రికకు అలవాటుగా మారిందని గౌతు శిరీష దుయ్యబట్టారు.

అక్వాన్ తుపాన్‌ను ఎదుర్కొనేందుకు

ఆర్ అండ్ బీ శాఖ సర్వసన్నద్ధం

- 46 కంట్రోల్ రూమ్‌లు.. 565 జేసీబీలు, 543 పవర్ సాలు సిద్ధం




అమరావతి (చైతన్యరథం): అక్వాన్ తుపాన్ ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ సర్వసన్నద్ధంగా ఉందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. తుపాన్ కారణంగా రహదారులపై రాకపోకలకు అంతరాయం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 46 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి 24 గంటల పాటు పనిచేసేలా చర్యలు తీసుకున్నామని, 46 మంది నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. వరద ముప్పు పొంచి ఉన్న 280 ప్రాంతాలను గుర్తించడంతో పాటు, కల్వర్టులు, నీరు ప్రవహించే రహదారుల వద్ద 65 హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రహదారులను వెంటనే పునరుద్ధరించేందుకు 565 జేసీబీలు, 543 పవర్ సా యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. జాతీయ రహదారుల పరిధిలోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని, 22 కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర మరమ్మతులు, పునరుద్ధరణ చర్యల కోసం 158 జేసీబీలు, 85 పవర్ సా యంత్రాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి అప్రమత్తమైనట్లు తెలిపారు. కల్వర్టులు, వంతెనల వద్ద వ్యర్థాలను తొలగించడం, రహదారులపై నీటి ప్రవాహాన్ని గుర్తించేందుకు డెప్త్ ఇండికేటర్ల ఏర్పాటు, రహదారులకు గండ్లు పడితే తక్షణమే పూడ్చేందుకు ఇసుక బస్తాలు, నిర్మాణ సామగ్రిని సిద్ధం చేయడం వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. క్షేత్రస్థాయి ఇంజినీరింగ్ అధికారులు అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సెలవులను రద్దు చేసి విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రతి సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాల్లో పర్యవేక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి తుపాన్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

అన్న కాదు... దున్న... దుశ్శాసనుడు!

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తన కుమార్తె వివాహానికి సీయం చంద్రబాబును ఆహ్వానించందనే అక్కసుతో తన సొంత మీడియాలో 'బాబుతో చెట్టాపట్టాల్' అంటూ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్నారనే అర్థం వచ్చేలా కథనం రాశారు. తన తండ్రి వయసు వున్న చంద్రబాబుని కలిసి తన కూతురు పెళ్లికి ఆహ్వానిస్తే నీచమైన రాతలు రాయడం వారి మానసిక స్థితికి అద్దంపడుతోంది. రాజకీయ విమర్శలు చేయడానికి ఎన్నో అంశాలున్నా ఒక మహిళ వ్యక్తిగత గౌరవాన్ని ప్రశ్నార్థకం చేసేలా రాతలు రావడం మీడియా నైతికతకే మచ్చ. రాజకీయాల్లో వైరుధ్యాలు ఉండవచ్చు. ప్రజా సమస్యలపై గళం ఎత్తడం ప్రజాస్వామ్యం ప్రసాదించిన హక్కు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం ఏ సంస్కారానికి నిదర్శనం? రాజకీయ లబ్ధి కోసం దిగజారి సొంత చెల్లెలి విషయంలోనూ నీచమైన ఆరోపణలు చేసేవారిని ఏమని పిలవాలి? 'అన్న అనే పవిత్రమైన బంధానికి అర్థం తెలియని వ్యక్తి ఎంతటి ఉన్నత పదవిలో ఉన్నా, ఎంతటి గొప్ప ఉపన్యాసాలు ఇచ్చినా సమాజం దృష్టిలో ఆయనో అనర్హుడే అని చెప్పాలి. వైఎస్ షర్మిల తన కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలవడం తెలుగు సంప్రదాయంలో భాగం. వివాహం అనేది రాజకీయాలకు, పార్టీలకు అతీతమైన ఒక పవిత్రమైన శుభకార్యం. తమ ఇంటి వేడుకకు పెద్దలను, ప్రముఖులను ఆహ్వానించడం మన తరతరాల ఆచారం. ఇందులో తప్పేముంది? ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానిస్తే చెట్టా-పట్టాల్ అంటూ కథనాలు రాయడం ఎంతవరకు సమంజసం? ఆత్మీయంగా పలకరించుకోవడాన్ని వక్రీకరించి, రాజకీయ ప్రయోజనాల కోణంలో చిత్రీకరించడం అత్యంత జుగుప్సాకరం. ఒక తల్లి తన కుమార్తె పెళ్లికి ఆహ్వానించడాన్ని కూడా ఓర్వలేక, దానిని అనుచిత సంబంధాల కోణంలో చూసే ఆలోచన రావడం జగన్ మానసిక దిగజారుడు తనానికి అద్దంపడుతోంది.

మహాభారతంలో ద్రౌపదిని అవమానించిన దుశ్శాసనుడి పాత్రను సమాజం ఇప్పటికీ అసహ్యించుకుంటుంది. మహిళా గౌరవాన్ని కాపాడాల్సిన చోట దానిని కించపరిచే ధోరణి ఎప్పటికీ సమర్థనీయం కాదు. అందుకే ఇక్కడ ప్రశ్న కేవలం షర్మిలకు జరిగిన అవమానానికి సంబంధించినది కాదు. రాజకీయ ప్రత్యర్థుల మహిళా కుటుంబ సభ్యులపై కూడా ఇలాంటి వ్యక్తిత్వ హనన ధోరణి కొనసాగితే సమాజానికి ఎలాంటి సందేశం వెళు తుందన్నదే అసలు ప్రశ్న. షర్మిలతో జగన్‌కు రాజకీయ విభేదాలు ఉండవచ్చు, ఆస్తుల గొడవలు వుండవచ్చు, రాజకీయంగా ఒకరినొకరు వ్యతిరేకించుకోవచ్చు. కానీ అందుకోసం సొంత చెల్లి వ్యక్తిగత జీవితాన్ని బజారుకీడుస్తారా? సోదరితో విభేదాలు ఉంటే రాజకీయంగా సమాధానం చెప్పాలి. ఒక పెళ్లి శుభలేఖను కూడా రాజకీయ అనుమానాలకు ఆధారంగా చూపించడం, ఆత్మీయ సంబంధాలంటూ వక్రభాష్యాలు చెప్పడం ఎంతవరకు సమంజసం? మహిళలకు ఆర్థిక సహాయం అందించడమే సాధికారత కాదు. వారి వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, స్వతంత్ర నిర్ణయాధికారాన్ని గౌరవించడం కూడా అంతే ముఖ్యం. సొంత చెల్లెలు తన రాజకీయ నిర్ణయాలు తాను తీసుకుంటే సహించలేని ధోరణి ఉంటే మహిళా సాధికారత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి ఎక్కడిది? తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్ర బాబు రాజకీయ ప్రత్యర్థులు. కానీ వారి రాజకీయ వైరం కుటుంబ సంబంధాలకు, శుభకార్యాల



ఆహ్వానాలకు అడ్డంకి కాలేదు. తన పిల్లల వివాహాలకు చంద్రబాబును ఆహ్వానించిన సందర్భాలున్నాయి. ఆయన వచ్చి ఆశీర్వదిస్తే దానికి కూడా రాజకీయ అర్థాలు వెతుకుతారా? వైఎస్ కూడా చంద్రబాబుతో చెట్టాపట్టాలేసుకున్నారని కథనాలు రాయిస్తారా? రాజకీయ ప్రత్యర్థుల మధ్య వ్యక్తిగత మర్యాదలు ఉండకూడదా? ఈ కనీస విచక్షణ కూడా మీకు లేదా జగన్ రెడ్డీ!

షర్మిల తన కుమార్తె వివాహాన్ని యలహంకలోని కుటుంబ నివాసంలో నిర్వహించేందుకు చేసిన ప్రయత్నానికి జగన్ భద్రత, గోప్యత కారణాలను చూపుతూ అడ్డుకున్నారు. దీంతో ఆమె వివాహ వేదికను మార్చుకోవాల్సి వచ్చింది. ఈ పరిణామాలన్నీ ఒకవైపు ఉంటే, మరోవైపు షర్మిల తన కుమార్తె పెళ్లి శు భలేఖ విషయాన్ని కూడా రాజకీయ వివాదంగా మార్చారు. వేదికలెక్కి మహిళా సాధికారత గురించి, నా అక్క చెల్లెమ్మలు అంటూ మహిళల గౌరవం గురించి పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వడానికి జగన్ రెడ్డికి అర్హత వున్నదా? తన సొంత చెల్లి గౌరవాన్ని కాపాడలేని జగన్ చెప్పే మాటలకు విలువ ఎక్కడుంది? సొంత చెల్లెలి పట్ల కనీస మర్యాద, గౌరవం చూపని జగన్ సమాజంలోని ఇతర మహిళలకు రక్షణ కల్పిస్తారనే నమ్మకం ఎలా కలుగుతుంది? సొంత చెల్లెలు ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కథనాలు రాసే నీచ సంస్కృతిని సమాజం గమనిస్తూనే ఉంది. రాజకీయ లబ్ధి కోసం దిగజారి ప్రవర్తించే నాయకులకు ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించక తప్పదు. విలువలను కాలరాసే ఇలాంటి నీచ రాజకీయాలకు ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో అడ్డుకట్ట వేయాల్సిందే. ఇటువంటి వారిని అన్న అని కాదు దున్న... దుశ్శాసనుడు అని పిలవాలి. పత్రిక యాజమానిగా, రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా జగన్ ఈ కథనంపై తన వైఖరిని స్పష్టం చేయాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోలేరు. షర్మిల లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. వ్యక్తిత్వం, సంస్కారం, కుటుంబ విలువలే మనిషికి నిజమైన గౌరవాన్ని తెచ్చిపెడతాయి. సొంత చెల్లెలి ఆత్మగౌరవాన్ని కాపాడలేని వ్యక్తి రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల గౌరవాన్ని కాపాడతానంటే ప్రజలు ఎలా నమ్ముతారు? అన్నగా అండగా నిలవాల్సిన చోట అవమానించే రాతలకు ఆస్కారం కల్పిస్తే ఆ బంధానికి అర్థమేమిటి? అన్న అనే గౌరవప్రదమైన బంధానికి మచ్చ తెచ్చే ఇటువంటి ధోరణి నాయకుడి లక్షణమా? లేక దుశ్శాసన సంస్కృతికి నిదర్శనమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- నీరుకొండ ప్రసాద్

జోన్ - 1

(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం

అగనంపూడి వాకింగ్ గ్రౌండ్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం

●గాజువాక నియోజకవర్గం టీడీపీ మహిళా అధ్యక్షురాలు: గొల్లవిల్లి కనక భవాని



గాజువాక (చైతన్యరథం): జీవీఎంసీ 103వ వార్డు పరిధిలోని అగనంపూడి వాకింగ్ గ్రౌండ్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని మాట్లాడుతూ... "పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోగలం. ముఖ్యంగా వాకింగ్ గ్రౌండ్లు, పార్కులు వంటి ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో అవసరం. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి చెత్త మరియు పొడి చెత్తను వేర్వేరుగా వేయాలి. స్వచ్ఛ భారత్ అనేది ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అలవాటుగా మారాలి. పరిశుభ్రమైన గాజువాక, ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు మడగల నర్సింగరావు, బీజేపీ మండల కార్యదర్శి యు.రవీంద్ర కుమార్, అగనంపూడి బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి చిన్న పూర్ణ, స్థానిక నాయకులు గొల్లవిల్లి వెంకట్రావు, నూకరాజు, పెంటారావు, జీవీఎంసీ సూపర్‌వైజర్లు అమర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో వైసీపీకి షాక్... టీడీపీలోకి కీలక నేతలు... ఆహ్వానించిన హోంమంత్రి



నక్కపల్లి (చైతన్యరథం): పాయకరావుపేటలో వైకాపాకు షాక్ తగిలింది. నక్కపల్లి మండలానికి చెందిన వైకాపా మండల కీలక నేత వీసం నానాజీ, సతీమణి వీసం దేవి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నక్కపల్లి మండలం పెదబోదుగాలం గ్రామం నుంచి ఎంపీటీసీగా వీసం నానాజీ, రేబాక వీసం దేవి ఇటీవల ఎన్నికల్లో గెలుపొందారు. బుధవారం నక్కపల్లిలోని హోంమంత్రి వంగలపూడి అనిత నివాసం వద్ద ఆమె సమక్షంలో తెదేపాలోకి చేరారు. ఇరువురికి కండువాలు కప్పి హోంమంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. నానాజీ.. వైకాపా రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణకు స్వయాన సోదరుడు.

ఏపీ పెట్టుబడులకు స్వర్గధామం

వైజాగ్ సమ్మిట్ ద్వారా పెట్టుబడుల వరద

యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు దక్షతతో రాష్ట్రాభివృద్ధి

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని, యువతకు ,20 లక్షల ఉద్యోగాలు రానున్నాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసిర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వైజాగ్ వేదికగా రాష్ట్రంలో పెట్టుబడిల వరద సాగిందని తెలిపారు. విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,, విద్యాశాఖ మంత్రి లోకేష్ దక్షతతో వ్యాపార సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని చెప్పారు. గూగుల్ వంటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రధాన వ్యాపార సంస్థలు సైతం తరిమికొట్టారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అన్ని విభాగాల్లో ఉద్యోగాల కల్పన ధ్యేయంగా కూడమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. గతంలో వ్యవసాయం రంగానికే రాష్ట్రంలో ప్రాధాన్యత ఉండేదని, ప్రస్తుతం వ్యాపార అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ వండి రంగాలను రాష్ట్రానికి తీసుకురావడం ద్వారా యువతకు మంచి భవిష్యత్ అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు ఇదే కాకుండా ప్రతి నియోజకవర్గంలో ఉపాధి, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాపార అభివృద్ధిలో మైలురాయి అని తెలిపారు.

ఈవీఎం అయినా.. బ్యాలెట్ అయినా ప్రజల మద్దతు కూటమికే!

●గ్రామాల అభివృద్ధికి కూటమి బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి : మంత్రి గుమ్మిడి



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈవీఎంల ద్వారా జరిగిన ఎన్నికల్లోనైనా, బ్యాలెట్ ద్వారా జరుగుతున్న ఎన్నికల్లోనైనా ప్రజలు కూటమి పార్టీలకు మద్దతు తెలుపుతున్నారని స్పష్టం చేశారు. కార్పొరేషన్లు, నగర పంచాయతీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీలు సమన్వయంతో పనిచేసిన స్ఫూర్తితోనే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూడా కలిసి పనిచేస్తాయని తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నాయి. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. రెండున్నరేళ్ల కూటమి పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత

సామాజిక న్యాయానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో ఎన్నడూ లేని విధంగా బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించడం వల్ల 16,800 మంది రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయారని పేర్కొన్నారు. ప్రస్తుతం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నించగా, వైసీపీ నేతలు న్యాయపరమైన అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. అయినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీ పరంగా 40 శాతం మేర రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి బాటలు వేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ మేయర్, చైర్‌పర్సన్ ఎన్నికల్లో ప్రజలకు నేరుగా ఎన్నుకునే అవకాశం కల్పించామని తెలిపారు.

ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికలు

వైసీపీ హయాంలో బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఏదో జరిగిపోతున్నట్లు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. 40 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు సైతం తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో వినియోగించుకోవడం ఇందుకు నిదర్శనమన్నారు.

విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొన్న ప్రభుత్వం

రెండు పెద్ద విపత్తులను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొని నష్ట నివారణ చర్యలు చేపట్టిందని తెలిపారు. తుపాను కంటే వేగంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేసి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో తీవ్రత ఉన్నప్పటికీ సమర్థవంతమైన సాగునీటి యాజమాన్యంతో పరిస్థితులను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులదే విజయం

2024లో ఈవీఎంల ద్వారా జరిగిన ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీలను గెలిపించిన విధంగానే, ప్రస్తుతం బ్యాలెట్ ద్వారా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూడా కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే కీలకమని, ప్రతి గ్రామాన్ని ప్రగతి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలని, కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలి : ఎంపీ చింతకాయల



రాజాం (చైతన్యరథం): స్థానిక ఎన్నికల్లో రాజాం నియోజకవర్గంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి సాధించిన అఖండ మెజారిటీ ఉత్తరాంధ్రకే గర్వకారణమని రాజ్యసభ సభ్యుడు, జిల్లా పరిశీలకులు చింతకాయల విజయకుమార్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు సాధించిన విజయాలు పార్టీ శ్రేణుల సమష్టి కృషికి నిదర్శనమన్నారు. బుధవారం రాజాం మండలం శ్యాంపురంలోని టీడీపీ కార్యాలయానికి వచ్చిన విజయ్కుమార్కు ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా రానున్న రాజాం మున్సిపల్ ఎన్నికలపై పార్టీ ముఖ్య నాయకులు, కూటమి నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీకి కేటాయించిన మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి సౌజన్యలతతో పాటు, 32 వార్డుల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల కార్యాచరణపైనా చర్చించారు. సమావేశంలో భాగంగా రాజాం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు ఎంపీపీ, వైస్ ఎంపీపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించి వారికి అభినందనలు తెలిపారు. అలాగే జడ్పీటీసీలుగా నాలుగు మండలాల్లో నలుగురు జడ్పీటీసీలు అఖండ విజయం సాధించిన, నలుగురు అభ్యర్థులను అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయాల స్ఫూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికలను కూడా సమన్వయంతో ఎదుర్కొనేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. స్థానిక సర్పంచ్ లలో కూడా ఏకగ్రీవాలను లక్ష్యంగా సమిష్టిగా కృషిచేసి, చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.

ఏపీలో ఇంటింటికీ పైప్డ్ గ్యాస్... రూ.1000 కోట్లతో పూర్తి చేయనున్న గెయిల్

విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా ప్రాజెక్టుకు సంబంధించి కీలక ముందడుగుపడింది. గెయిల్ (గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్) ఈ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చు సుమారు రూ.1,000 కోట్లను భరించేందుకు ఓకే చెప్పింది. కేంద్రం కృష్ణా-గోదావరి బేసిన్‌లో గ్యాస్ వెలికి తీసి పైప్‌లైన్ ద్వారా ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో ఉన్న పరిశ్రమలతో పాటుగా ఇతర అవసరాలకు సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. 2022లో పీఎం ఊర్జ్ గంగా పైప్‌లైన్ కింద అనుమతించింది. గతంలో కుదిరిన ఒప్పందం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ వ్యయంలో 50శాతం భరించాలి.. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వరకు పైప్‌లైన్ కూడా నిర్మించాలి. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదని చెబుతున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంతో మాట్లాడి ఈ ప్రాజెక్ట్ మళ్లీ పట్టాలెక్కించేందుకు చర్యలు ప్రారంభించింది. ఏపీ ప్రభుత్వం పైప్‌లైన్ ఏర్పాటుకు అవసరమైన భూముల సేకరణ ప్రక్రియను చేపట్టనుంది. ఈ క్రమంలో గెయిల్ అధికారులు త్వరలోనే ఏపీకి రానున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.2,650 కోట్లతో మొత్తం 965 కిలోమీటర్లు పైప్‌లైన్ నిర్మించాల్సి ఉంటుంది. ఒడిశాలోని దామ్రా టు శ్రీకాకుళం దాదాపు 516 కిలోమీటర్లు పైప్‌లైన్ నిర్మాణ పనులు గంతలోనే పూర్తయ్యింది.

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి ఎవరైనా కూటమి కలిసి కట్టుగా గెలిపిస్తుంది

●సీట్ల సర్దుబాటులో అవకాశం దక్కని కార్యకర్తలకు న్యాయం చేస్తాం:ఎంపీ సానా సతీష్ బాబు



కాకినాడ (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన ఘన విజయం ప్రజలకు కూటమిపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు. కూటమి పార్టీలన్నీ ఒకే కుటుంబంలా సమన్వయంతో పనిచేయడం వల్ల ఇటీవలె నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాలు సాధించామని, రానున్న కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఇదే ఐక్యతను కొనసాగిస్తూ అన్ని వార్డుల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాకినాడలోని తన కార్యాలయంలో బుధవారం జిల్లా కూటమి నాయకులతో కలిసి నిర్వహించిన ఉమ్మడి మీడియా సమావేశంలో ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ప్రజల మద్దతుతో ఘన విజయం సాధించారని తెలిపారు. సీట్ల సర్దుబాటులో కొందరికి పోటీ చేసే అవకాశం దక్కకపోయినా, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, న్యాయం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే కూటమి జిల్లా నాయకత్వంతో చర్చించామని, ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రానున్న కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కూటమి ఐక్యంగా పోటీ చేసి ఘన విజయం సాధిస్తుందని ఎంపీ ధీమా వ్యక్తం చేశారు. మేయర్ అభ్యర్థిగా కూటమి అధిష్టానం ఎవరిని నిర్ణయించినా, వారి విజయానికి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తారని తెలిపారు. కాకినాడలోని అన్ని వార్డుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కూటమి క్రమశిక్షణకు విరుద్ధంగా రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగేవారి వ్యవహారాన్ని సహించబోమని ఎంపీ స్పష్టం చేశారు. రెబల్ అభ్యర్థులను ప్రోత్సహించే వారిపై కూడా కూటమి పార్టీలు తగిన చర్యలు తీసుకుంటాయని, ప్రతి ఒక్కరూ కూటమి నిర్ణయానికి కట్టుబడి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాకినాడను గంజాయి రహిత, ప్రశాంత నగరంగా తీర్చిదిద్దామని ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రశాంతమైన కాకినాడలో అరాచకాలు, అలజడులు సృష్టించాలని ఎవరైనా ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు ఇప్పటికే వైఎస్సార్‌సీపీని రాజకీయంగా తిరస్కరించారని, ప్రజా మద్దతుతో కూటమి మరింత బలంగా ముందుకు సాగుతుందని అన్నారు.

సమన్వయంతో గ్రామాల్లో కూటమి నాయకులు పనిచేయాలి



రాజానగరం (చైతన్యరథం): రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలోని కాపవరం, మునగాల గ్రామాల్లో రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్, తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ పర్యటనలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈవీఎం అయినా... బ్యాలెట్ అయినా ప్రజల మద్దతు కూటమికే

●పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి: ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈవీఎం అయినా.. బ్యాలెట్ అయినా ప్రజల మద్దతు ఎప్పుడూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికేనని అన్నారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్, నగర పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఏ విధంగా అయితే కూటమి పార్టీలు సమన్వయంతో పనిచేశాయో, అదే స్ఫూర్తితో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూడా కలిసి పనిచేస్తాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని, ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. బీసీలకు పార్టీ పరంగా 40 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. విపత్తుల సమయంలోనూ ప్రభుత్వం వేగంగా స్పందించి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. గత వైసీపీ పాలనలో రిగ్గింగ్‌లు, దాడులు, దౌర్జన్యాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. 40 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా కూటమిని గెలిపించిన ప్రజలు, నేడు బ్యాలెట్ ద్వారా జరుగుతున్న ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అభివృద్ధి వేగవంతం కావాలంటే పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల సరిహద్దులో పెద్దపులి సంచారం

ముసునూరు: ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల సరిహద్దులో పెద్దపులి సంచరిస్తోంది. ఏలూరు జిల్లా ముసునూరు మండలం రమణక్కపేట గ్రామంలోని బోడిదిబ్బ గట్టుపై పెద్ద పులి ప్రవేశించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ట్రాకర్ ద్వారా పులి కదలికలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు రమణక్కపేట బోడిదిబ్బ గట్టుపైకి చేరుకున్న పులి ఇప్పటికీ అక్కడే సేదతీరుతున్నట్లు వెల్లడించారు. మధ్యాహ్నం సుమారు రెండు గంటలకు పుణె నుంచి వస్తున్న ప్రత్యేక బృందం బోడిదిబ్బ గట్టు వద్దకు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అటవీశాఖ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట వాట్సప్ గ్రూపుల్లో అధికారులు హెచ్చరిక సందేశాలు పంపిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు జాగ్రత్తగా ఉండాలని మహిళలు ఒంటరిగా వెళ్లవద్దని సూచించారు. మైకుల ద్వారా గ్రామాల్లో ప్రచారం చేపట్టి.. ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

43,44వ డివిజన్లలో రూ.17.80కోట్లతో అభివృద్ధి పనులు

● మహిళా సాధికారతకు కూటమి పెద్దపీట వేసింది : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 43, 44వ డివిజన్లలో కూటమి ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. పాత 43వ డివిజన్ (ప్రస్తుత 59వ డివిజన్), పాత 44వ డివిజన్ (ప్రస్తుత 69వ డివిజన్) పరిధిలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవి, ఆయా డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు కంటిపూడి పద్మావతి, మరుకుర్తి రవి యాదవ్‌లతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 43, 44వ డివిజన్లలో కూటమి ప్రచారం పూర్తి జోష్‌తో కొనసాగుతోందని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కూటమికి మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. రెండున్నరేళ్ల కూటమి పాలనలో నగరంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశామని చెప్పారు. ఈ రెండు డివిజన్ల పరిధిలో సుమారు రూ.17.80 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని, రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామని వివరించారు. మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు మేయర్ అభ్యర్థిగా బీజేపీ తరఫున రేలంగి శ్రీదేవిని ఎంపిక చేయడమే నిదర్శనమని పేర్కొన్నారు. అత్యధిక మహిళా ఓటర్లు ఉన్న నగరంలో మహిళల సమస్యలపై సమర్థంగా గొంతు వినిపించేందుకు మహిళా ప్రజాప్రతినిధులకు అవకాశం కల్పించడం మంచి నిర్ణయమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించేలా కూటమి కృషి చేస్తుందని తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో ఉద్దేశపూర్వకంగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకుండా కాలయాపన చేశారని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కార్పొరేటర్లు, మేయర్ ఉండి, ప్రజలకు మెరుగైన పర్యవేక్షణతో కూడిన పాలన అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లక్ష్యమని చెప్పారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవికి కమలం గుర్తుపై, కార్పొరేటర్ అభ్యర్థులకు సైకిల్ గుర్తులపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవి మాట్లాడుతూ.. రాజమహేంద్రవరం మేయర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన కూటమి పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి నగర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, నగరపాలక సంస్థలోనూ కూటమి పాలకవర్గం ఏర్పడితే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. నగరంలోని 72 డివిజన్లలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మేయర్ పీఠంతో పాటు నగరపాలక సంస్థ కౌన్సిల్‌ను కూటమి కైవసం చేసుకుంటుందన్న పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు.

కూటమి పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి



తాళ్లపూడి (చైతన్యరథం): : సర్పంచి ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర పిలుపునిచ్చారు. మండలంలోని వేగేశ్వరపురంలో కూటమి పార్టీ సర్పంచి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న కైగాల మంగాభవానీకి మద్దతు ప్రకటించి మాట్లాడారు. అభివృద్ధి చేసే వారినే గెలిపించాలని, మాయమాటలు చెప్పేవారిని నమ్మవద్దని ఓటర్లకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు కూటమి నాయకుల సహకారంతో ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు బోడపాటి ముత్యాలరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కీలకం

కొవ్వూరు (చైతన్యరథం): గోదావరి పుష్కరాల నిర్వహణలో వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి అంశాన్ని పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పుష్కరాల ప్రత్యేక అధికారి, పురపాలక పరిపాలన శాఖ కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ అధికారులకు సూచించారు. గోదావరి పుష్కరాలు–2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు, భద్రత ఏర్పాట్లపై బుధవారం కొవ్వూరులో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా సురేశ్ కుమార్ మాట్లాడుతూ.. పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు కొవ్వూరుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఘాట్ల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ గ్రౌండ్ పుష్కర్ నగర్,గౌతమి ఘాట్, దండకుండ ఘాట్ ప్రాంతాల్లో పర్యటించి పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

గుడివాడ మరింత అభివృద్ధి పథంలోకి ముందుకు వెళ్లాలంటే... ప్రజలందరూ కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలి

●ప్రజావేదికలో కూటమి కౌన్సిలర్ అభ్యర్థులతో సమావేశమైన ఎమ్మెల్యే రాము



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ పట్టణం అభివృద్ధి చెందాలంటే జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి, అఖండ మెజార్టీతో గెలిపించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో కూటమి అభ్యర్థుల కార్యాలయాలను ప్రారంభించి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. గుడివాడ 48వ వార్డు నాగవరప్పాడులో కౌన్సిలర్ అభ్యర్థి వడ్డాది నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా అదే వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ ఆసిలేటి అర్జునరావు టిడిపిలో చేరారు. ఆయనతోపాటు సుమారు 50 కుటుంబాలకు చెందినవారికి, ఎస్డబ్ల్యూసి చైర్మన్ రావి, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. అనంతరం వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి స్థానికులను కలిసి చైర్మన్‌గా మరీదు కరుణ, వార్డు కౌన్సిలర్‌గా టీడీపీ అభ్యర్థి వడ్డాది నాగరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఏడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరగడ్డ శ్రీకాంత్‌కు మద్దతుగా రాజేంద్రనగర్ నాలుగో లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే రాము ప్రారంభించారు.

అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతోనే రాజకీయాల్లోకి వచ్చాను

మరోవైపు ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో కూటమి తరపున కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న నాయకులతో ఎమ్మెల్యే రాము సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుడివాడను అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని, అదే లక్ష్యంతో వార్డుల అభివృద్ధికి కృషి చేసే నాయకులను కౌన్సిలర్ అభ్యర్థులుగా నిలబెట్టామని తెలిపారు. గతంలో గుడివాడను అభివృద్ధి చేయకుండా, నమ్ముకున్న కార్యకర్తలను రోడ్డున వదిలేసిన వారు నేడు ప్రజల వద్దకు వెళ్లి ఏ విధంగా ఓట్లు అడుగుతారని ప్రతిపక్ష నేతలను ఉద్దేశించి విమర్శించారు. కూటమి పొత్తు ధర్మం కారణంగా కొన్ని వార్డుల్లో టీడీపీ నాయకులు ఆశించిన అవకాశాలు కల్పించలేకపోయామని, దీనిపై ఎవరూ నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మండల పరిషత్‌ల నియామక తేది ఖరారు : ఎస్ఈసీ కీలక ప్రకటన



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో తాజాగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. వీటి ఫలితాల ప్రకారం ఎన్నికైన సభ్యులతో పాటు కోఆప్షన్ సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, చైర్ పర్సన్ లు, వైస్ చైర్ పర్సన్లు బాధ్యతలు చేపట్టాల్సి ఉంది. దీంతో రాష్ట్రంలోని మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల తొలి సమావేశాల నిర్వహణ తేదీలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. ఈ నెల 19వ తేదీన మండల ప్రజా పరిషత్‌లకు, 20వ తేదీన జిల్లా ప్రజా పరిషత్‌లకు తొలి సమావేశాలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జడ్పీటీసీ) ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తిచేసి ఫలితాలను ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం మండల పరిషత్‌ల కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల ఎన్నిక కోసం నవంబర్ 19న, జిల్లా పరిషత్‌ల కో-ఆప్టెడ్ సభ్యులు, చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌ల ఎన్నిక కోసం నవంబర్ 20న ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేశామన్నారు. 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్లు 153(3), 181(4) ప్రకారం సాధారణ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం ఎన్నికైన సభ్యులతో మండల, జిల్లా పరిషత్‌ల తొలి సమావేశాలు నిర్వహించి అధ్యక్ష, ఉపాధ్యక్షులు, చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌ల ఎన్నిక చేపట్టాల్సి ఉంటుందన్నారు. అలాగే ఈ చట్టంలోని సెక్షన్లు 153(5), 154(అఅ), 181(6), 182(అఅ) ప్రకారం మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికైన సభ్యులు, కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, చైర్‌పర్సన్‌లు, వైస్‌చైర్‌పర్సన్‌ల ఐదేళ్ల పదవీకాలం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిర్ణయించిన తొలి సమావేశం తేదీ నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఖతో పాటు 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ నవంబర్ 19, 2026ను మండల ప్రజా పరిషత్‌ల తొలి సమావేశ తేదీగా, నవంబర్ 20, 2026ను జిల్లా ప్రజా పరిషత్‌ల తొలి సమావేశ తేదీగా నిర్ణయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఈ తేదీల నుంచే సంబంధిత మండల, జిల్లా పరిషత్‌ల ప్రజాప్రతినిధుల ఐదేళ్ల పదవీకాలం ప్రారంభమవుతుందని తెలిపారు.

ఏసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం... ముందుగా ఈ మార్గాల్లో ప్రారంభం



అమరావతి (చైతన్యరథం): ఏపీలో ఉచిత బస్సు పథకం కొనసాగుతోంది. పథకం వినియోగించుకునే మహిళల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటి వరకు కొన్ని సర్వీసుల వరకే ఈ పథకం పరిమితం చేసారు. కొంత కాలంగా చెబుతున్న విధంగా ఇప్పుడు ఏసీ బస్సుల్లోనూ స్త్రీ శక్తి పథకం ప్రారంభించారు. విశాఖ కేంద్రంగా ఈ పథకాన్ని ఏసీ బస్సుల్లో మొదలు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏసీ బస్సులు దశల వారీగా అందుబాటులోకి రానున్నాయి. ఏసీ బస్సులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోనూ స్త్రీశక్తి పథకం అమలు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. రాష్ట్రానికి కేటాయించిన కొత్త ఎలక్ట్రిక్ ఏసీ మెట్రో బస్సులు విశాఖలో అందుబాటులోకి వచ్చాయి. విశాఖలో 30 బస్సులు గాజువాక, ఆర్కే బీచ్, జగదాంబ, ఎన్ఏడీ, పెందుర్తి, స్టీల్‌ప్లాంట్ తదితర ప్రాంతాలను కలుపుతూ ఈ బస్సులు నడవనున్నాయి. స్త్రీశక్తి పథకం కింద అర్హులైన మహిళలకు ఈ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సదుపాయం వర్తిస్తుంది. పూర్తిగా విద్యుత్తుతో నడిచే ఈ బస్సుల వల్ల డీజిల్ వినియోగం తగ్గడంతో పాటు వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం ఉండదని అధికారులు చెబుతున్నారు. సింధియా నుంచి గాజువాక, ఎన్ఏడీ మీదుగా పెందుర్తి వరకు బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రైల్వే స్టేషన్, సింధియా, గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలను కలిపే మార్గంలోనూ ఈ బస్సులు ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఈ ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లో ప్రయాణానికి సాధారణ బస్సుల కంటే కొంత ఎక్కువ ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. కాగా, సాధారణ బస్సుల్లో కనీస ఛార్జీ రూ.10 ఉండగా, ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లో కనీస ఛార్జీ రూ.15గా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే.. ప్రధానమంత్రి ఈ-బస్ సేవా పథకం కింద రాష్ట్రానికి 750 ఏసీ బస్సులు మంజూరయ్యాయి. గాజువాక డిపో పరిధిలో ఇప్పటికే భోగాపురం విమానాశ్రయానికి 20 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు నడుస్తున్నాయని అధికారులు తెలిపారు. నగరం లోని ఇతర మార్గాల్లోనూ కొత్త బస్సుల సేవలను విస్తరించేందుకు ఈ బస్సులను వినియోగించే ఆలోచన చేస్తున్నారు. అయితే, పూర్తి స్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు కొనసాగుతోంది. దశల వారీగా బస్సులు డిపోల వారీగా కేటాయింపు చేస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి పూర్తి బస్సులు వస్తాయని చెబుతున్నారు. దీంతో, ఇక స్త్రీ శక్తి పథకం ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ అమలు కానుంది.

హైదరాబాద్ - అమరావతి- చెన్నై బుల్లెట్ రైల్ కారిడార్ స్టేషన్లు ఖరారు

అమరావతి (చైతన్యరథం): ఏపీలో హైస్పీడ్ రైల్ కారిడార్ పై బిగ్ అప్డేట్. బుల్లెట్ రైల్ కారిడార్ ఏపీ మీదుగా వెళ్లే మార్గం ఫైనల్ అయింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ కార్పొరేషన్ అంగీకారం తెలిపింది. రాజధాని అమరావతి రైల్వే స్టేషన్‌ను విజయవాడ నగరానికి అత్యంత చేరువలో ఏర్పాటు చేయాలని డిసైడ్ అయింది. విజయవాడకు కేవలం 13 కిలోమీటర్ల దూరంలోనే ఈ స్టేషన్‌ను నిర్మించనున్నారు. అదే విధంగా ఈ కారిడార్ లో భాగంగా ఏపీలో స్టేషన్లు ఫైనల్ అయ్యాయి. హైస్పీడ్ రైల్ కారిడార్‌లో భాగంగా ఏపీలో ప్రయాణించే మార్గం పైన స్పష్టత వచ్చింది. ఏపీ ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదనలకు జాతీయ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్ఎస్ ఆర్‌సీఎల్) అంగీకారం తెలిపింది. ఈ మేరకు విజయవాడకు కేవలం 13 కిలోమీటర్ల దూరంలోనే ఈ స్టేషన్‌ను నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ లభించారు. విజయవాడ కు దూరంగా స్టేషన్ ఉంటే కలిగే ఇబ్బందులను వివరించింది. దీంతో.. విజయవాడకు 13 కిలోమీటర్ల దూరంలోనే అందుబాటులో ఉండేలా అమరావతి స్టేషన్‌ను ప్రతిపాదించారు. కాగా.. మొత్తం 760 కిలోమీటర్ల పొడవైన ఈ హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్.. ఆంధ్రప్రదేశ్‌లోని దాచేపల్లి, అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి మీదుగా చెన్నైకి చేరుకునే విధంగా ప్రణాళికలు ఖరారు చేసారు.

అలైన్‌మెంట్‌కు క్లియరెన్స్

దీంతో, ఏపీ పరిధిలోని 518 కిలోమీటర్ల అలైన్‌మెంట్‌కు క్లియరెన్స్ లభించింది. అయితే, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలైన్‌మెంట్ విషయంలో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఫైనల్ లొకేషన్ సర్వే (ఎఫ్ఎల్ఎస్), డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తయారీని అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోవాలని రైల్వే బోర్డును కోరారు. అదే విధంగా చెన్నై-బెంగళూరు కారిడార్ విషయంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. తమిళనాడు లో కొత్తగా వచ్చిన ప్రభుత్వం, గత ప్రభుత్వం ప్రతిపాదించిన విమానాశ్రయ స్థలాన్ని మార్చడంతో అక్కడి హైస్పీడ్ రైల్ కారిడార్ అలైన్‌మెంట్‌పై గందరగోళం ఏర్పడింది. ఈ రెండు ప్రధాన కారిడార్ల పై స్పష్టత రాని కారణంగా తిరుపతి-చిత్తూరు లింక్ కారిడార్ ప్రాజెక్టు కూడా ప్రస్తుతానికి నిలిచిపోయింది. రెండు కారిడార్లను అనుసంధానించే ఈ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం గతంలో సూత్రప్రాయంగా అంగీకారం లభించినా.. ప్రధాన కారిడార్ల అలైన్‌మెంట్లు ఖరారయ్యే వరకు వేచి చూడాల్సి ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

ఏపీకి అక్వాన్ తుపాను... వరద ముప్పు తప్పదా?



అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాను కేవలం గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తాజా బులెటిన్‌లో పేర్కొంది. సాధారణంగా తుపాను తీవ్రతను దాని గాలుల వేగంతో అంచనా వేస్తారు. అయితే తుపాను ఎంత వేగంగా కదులుతోంది అనేది కూడా కీలకమే. ముఖ్యంగా నెమ్మదిగా కదిలే తుపానులు ఒకే ప్రాంతంపై ఎక్కువసేపు ప్రభావం చూపి భారీ వర్షాలు, వరదలకు కారణమయ్యే అవకాశం ఉంటుంది. తుపాను వేగం తక్కువగా ఉన్నప్పుడు దాని వర్షాన్ని మోసుకొచ్చే మేఘాలు, గాలులు ఒకే ప్రాంతంపై ఎక్కువ సమయం కొనసాగుతాయి. దీంతో సుదీర్ఘంగా వర్షాలు కురిసి నీరు పెద్దఎత్తున పేరుకుపోవచ్చు. ఫలితంగా నదులు, వాగులు పొంగిపొర్లడం, లోతట్టు ప్రాంతాలు నీటమునగడం వంటి ప్రమాదాలు పెరుగుతాయి. 2021లో Journal of Hydrometeorologyలో ప్రచురితమైన అధ్యయనం ఈ అంశాన్ని పరిశీలించింది. 2010 నుంచి 2019 మధ్య తీరాన్ని దాటిన 280 ఉష్ణమండల తుపానులను పరిశోధకులు విశ్లేషించారు. తుపాను ముందుకు కదిలే వేగానికి, దాని ప్రభావంతో ఏర్పడే వరదల తీవ్రతకు మధ్య సంబంధం ఉన్నట్లు గుర్తించారు. నెమ్మదిగా కదిలిన తుపానులు సాధారణంగా ప్రభావిత ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో వర్షపాతాన్ని నమోదు చేశాయని అధ్యయనం పేర్కొంది. తుపాను గాలుల తీవ్రత ఒక్కటే వరద ముప్పును నిర్ణయించదని కూడా పరిశోధకులు స్పష్టం చేశారు. తుపాను పరిమాణం, తీవ్రత, వర్షపాతం విస్తరణ, నేలలో ఇప్పటికే ఉన్న తేమ, భూభాగం వాలు వంటి అంశాలు కూడా వరదల తీవ్రతను ప్రభావితం చేస్తాయి. కొన్ని సందర్భాల్లో తక్కువ తీవ్రత కలిగిన తుపానులు సైతం భారీ వరదలకు కారణం కావచ్చని ఈ పరిశోధన వెల్లడించింది.

బీ కొత్తకోటలో మనదే పాగా

శ్రేణులకు కూటమి మంత్రులు, అగ్రనేతల పిలుపు

రాయచోటి (చైతన్యరథం): నూతనంగా ఏర్పడిన బీ.కొత్తకోట మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులందరి విజయమే లక్ష్యంగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు కూటమి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీ.కొత్తకోట మున్సిపాలిటీ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో, సమష్టి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. చైర్మన్ అభ్యర్థి కుడుము శ్రీనివాసులుతో పాటు మొత్తం కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ భాగస్వామ్యంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన లక్ష్యంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బీ.కొత్తకోట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థుల గెలుపు దిశగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఒక్క స్థానం కూడా చేజారకుండా అన్ని స్థానాల్లోనూ విజయమే లక్ష్యంగా సమన్వయం, క్రమశిక్షణ, సమష్టి కృషితో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి, తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌ఛార్జ్ శంకర్ యాదవ్, కోఆర్డినేటర్ దినేష్ రెడ్డి తదితర కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమాభివృద్ధి చూసి ఓటేయండి : ఎమ్మెల్యే ఇంటూరి పిలుపు

కందుకూరు (చైతన్యరథం): ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డుల్లో పర్యటిస్తున్న వార్డు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. బుధవారం రాత్రి 14వ వార్డు ఆంధ్ర కాలనీలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు నిర్వహించిన ప్రచారం హోరెత్తింది. చైర్మన్ అభ్యర్థి పిడికిటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అభ్యర్థి చదలవాడ కొండయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగారు. పిడికిటి వెంకటేశ్వర్లు అందరికీ పరిచయస్తుడు. సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి. తొలినుంచి పార్టీకి విధేయుడు. చదలవాడ కొండయ్య నిత్యం ప్రజల్లో ఉండే మనిషి. ఇద్దరూ మంచి వ్యక్తులు. వారిని గెలిపిస్తే 24 గంటలు మీకు



అందుబాటులో ఉంటారని అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిని వివరిస్తూ, సంక్షేమాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు సంక్షేమాభివృద్ధికి మెచ్చి ఆదరించిన ప్రజలు

నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శాసనమండలి సభ్యులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. బీజేపీ సీనియర్ నాయకుడు శాసనమండలి మాజీ సభ్యుడు వాకాటి నారాయణ రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్, ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి ఎల్ రావు, ఎచీఖీ అధ్యక్షులు అమృల్లా, బీసీ సెల్ నేత రాజా, దోర్నాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ తొలి విడతలో జరిగిన మండల పరిషత్, జిల్లా పరిషత్, మేయర్ ఎన్నికలలో పోటీ చేసిన కూటమి పార్టీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రజలు ఘనవిజయాన్ని అందించారని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ సహకారం, నారా లోకేష్ తోడ్పాటుతో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమానికి మెచ్చి ప్రజలు ఆశీర్వదించారన్నారు. 2014 – 19 టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆనాటి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. 2024 కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండుగ వంటి వినూత్న కార్యక్రమాలతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-24) పంచాయతీరాజ్ వ్యవస్థ కుంటుపడింది. గ్రామాల్లో అభివృద్ధికి బదులు విధ్వంసం జరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో 7600 కోట్ల రూపాయలను దారి మళ్లించి పంచాయతీరాజ్ వ్యవస్థను గందరగోళంలోకి నెట్టారన్నారు. నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో లైట్లు వేసే దిక్కు లేదన్నారు. చీపుర్లు కొనే పరిస్థితి లేదన్నారు. కనీసం నీళ్లు ఇచ్చేందుకు పంచాయతీరాజ్ శాఖలో నిధులు లేవన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతంకి పైగా తమ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు గెలుపు డిక్లరేషన్ లను పంచుకున్నారు తప్ప గ్రామాల్లో జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోలేక ప్రతి దశలోనూ వైసీపీ నేతలు అడ్డుకున్నారన్నారు. ఓటర్ లిస్టులను, రిజర్వేషన్లను అడ్డుకున్నారన్నారు. పిటిషన్లు వేసి కోర్టుల చుట్టూ తిరిగారన్నారు. తమ ప్రభుత్వంలో తమ పైనే వైసీపీ నేతలు దాడులు చేశారన్నారు. పెట్రోల్ బాంబులు విసిరారరని కార్లతో టీడీపీ నేతలను తరిమితరిమి గుద్దారన్నారు. కత్తులతో దాడి చేశారు. ఆసుపత్రుల పాలు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో ఘర్షణ వాతావరణం సృష్టించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. పెట్టుబడులను అడ్డుకునేందుకు, పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులను గురి చేసేందుకు ప్రయత్నించారని ఓటమి భయంతో కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రాద్ధాంతం సృష్టించారన్నారు. హుందాగా ఎన్నికల బహిష్కరణ చేస్తే ఇబ్బంది లేదు, ఎన్నికల బరి నుంచి తప్పుకునేందుకు టీడీపీ నేతలపై నిందలు వేస్తున్నారన్నారు. అధికారులను అడ్డుపెట్టుకొని టీడీపీ నేతలు నామినేషన్లను తిరస్కరించారనే సందేశం ప్రజల్లోకి తీసుకెళ్లాలనే కుట్ర పూరిత ఆలోచనలతో వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఎవరెన్ని డ్రామాలు ఆడిన నాటి తెలుగుదేశం పార్టీ హయాంలో , కూటమి ప్రభుత్వ పాలనలో కావలిలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూశారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో కావలిలో 90 శాతం, 80 శాతం పూర్తి చేసిన అభివృద్ధి పనుల తాలూకు పెండింగ్ పనులను వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కూడా పూర్తి చేయలేకపోయిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయ్యాక కావలిలో అభివృద్ధి పనులు పుంజుకున్నాయన్నారు. మంత్రి నారాయణ సహకారంతో శాసనసభ్యుడు కృష్ణారెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కావలి, గూడూరు, కందుకూరు మున్సిపాలిటీలు, అల్లూరు నగర పంచాయతీ ఎన్నికల్లో పోటీలో ఉన్న కూటమి పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.





పది రోజులపాటు వైకుంఠ ద్వార దర్శనాలు

టీటీడీ స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్ ముద్దాడ రవిచంద్ర వెల్లడి

తిరుమల (చైతన్యరథం): కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు కల్పించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్ ముద్దాడ రవిచంద్ర తెలిపారు. వచ్చే నెల డిసెంబర్ 20 నుంచి 29వ తేదీ వరకు భక్తులకు ఈ ద్వార దర్శనాలు కల్పిస్తామని చెప్పారు. బుధవారం తిరుమలలో టీటీడీ స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్ ఎం. రవిచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వెల్లడించారు. గతేడాది వైకుంఠ ద్వార దర్శనాలను 7.45 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని పేర్కొన్నారు. గతేడాది కంటే అదనంగా ఈ ఏడాది మరో 51 వేల మందికి దర్శనం చేయించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అయితే మొదటి మూడు రోజులు మాత్రమే డిప్ విధానం ద్వారా భక్తులకు దర్శనం కల్పిస్తామని అన్నారు. ఏడు రోజులు సర్వదర్శనం గుండా భక్తులను దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. ఇక తిరుపతిలో ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్ షిప్‌ను రూ.2,750 కోట్లతో నిర్మిస్తామని తెలిపారు. అలాగే తిరుమల, తిరుపతిలో పారిశుద్ధ్యం కార్మికుల సంఖ్య పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. శ్రీవారి ఆలయంలో నెయ్యి ఉత్పత్తికి రూ.7.7 కోట్లతో 500 ఆవులు కొనుగోలు చేస్తామని అన్నారు. రెండేళ్ల పాటు తిరుమల, తిరుపతిలో వన్యప్రాణుల సంరక్షణకు 16.4 కోట్లు నిధులు కేటాయించినట్లు వివరించారు. భక్తుల సౌకర్యార్థం శ్రీవారి మెట్లకు వెళ్ళే రోడ్డు మార్గాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. టీటీడీ ఉద్యోగులకు బ్రహ్మోత్సవాల బహుమానంగా రూ.16,940 అందిస్తామని చెప్పారు. అందులో సగం నిధులు కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇస్తామని వివరించారు. వేద పారాయణదారులతోపాటు ప్రబంధం చేసే వారి వేతన పెంచుతామని చెప్పారు. స్విమ్స్ ఆస్పత్రిలో పరికరాల బకాయిలకు రూ.41.2 కోట్లు నిధులు విడుదల చేస్తామని తెలిపారు. అలాగే స్విమ్స్‌లో మరింత వైద్య సేవలను పెంపొందించేందుకే నిర్ణయించినట్లు వివరించారు. శిల్ప కళాశాలలో హాస్టళ్లలో సౌకర్యాలకు రూ.23 కోట్లు, టీటీడీ ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధికి రూ.230 కోట్లు నిధులు కేటాయించినట్లు చెప్పారు. రూ. 80 కోట్లు టీటీడీ ఉద్యోగులు ఖర్చుగా నిర్ణయించామని స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్ రవిచంద్ర పేర్కొన్నారు.

విలువలు తెలియని వింత జీవి జగన్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



పెనుకొండ (చైతన్యరథం): జగన్ రెడ్డికి అధికారం, డబ్బే తప్ప మానవీయ విలువలు, సంబంధాలు ఒంటబట్టవని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత విరుచుకుపడ్డారు. తన నీలి మీడియాలో రాసి వార్తతో తోడబుట్టిన చెల్లెలు షర్మిలను మాత్రమే కాకుండా యావత్తు రాష్ట్ర మహిళలనే కించపరిచారని, జర్నలిజం విలువలను ఆయన మీడియా దిగజార్చుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు.తండ్రి సమానులైన సీఎం చంద్రబాబును కలిసి వైఎస్ షర్మిల తన కుమార్తె వివాహ ఆహ్వానపత్రికను ఇవ్వడంపై తప్పుబడుతూ జగన్ మీడియా రాసిన కథనంపై మండిపడ్డారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వార్త ప్రచురించారన్నారు. కేవలం షర్మిలను మాత్రమే కాకుండా రాష్ట్ర మహిళలను కించపరిచారన్నారు. జగన్ కు తెలిసే వార్త ప్రచురించారన్నారు. మహిళలపై జగన్ కు ఎప్పుడూ సదాభిప్రాయం లేదన్నారు. గతంలో వైఎస్ విజయమ్మను విమర్శించారన వారే నేడు జగన్ చుట్టూ ఉన్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా నారా భువనేశ్వరిని దూషించినప్పుడు జగన్ పైశాచిక ఆనందం పొందారన్నారు. జగన్ కు డబ్బు, అధికారం తప్ప మరేమీ పట్టదన్నారు. మానవీయ విలువలు, రక్త సంబంధాలు ఆయన వంటబట్టవన్నారు. బెంగుళూరులోని యలహంక ప్యాలెస్ లో సొంత మేన కోడలి పెళ్లి జరగకుండా జగన్ అడ్డుకున్నారని, ఇదీ ఆయన నైజమని మంత్రి సవిత మండిపడ్డారు. గత సాధారణ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో జగన్ కు మహిళలే గట్టి బుద్ధి చెప్పారన్నారు. త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ గొడ్డలి పార్టీకి మహిళలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఎంతో ఉన్నత విలువలు, ఆశయాలు కలిగిన రంగం మీడియా రంగమని మంత్రి సవిత కొనియాడారు. అటువంటి రంగాన్ని భ్రష్టుపట్టించేలా నీలి మీడియా వార్తలు ప్రచురిస్తోందన్నారు. ఇటీవలే జర్నలిజం గొప్పతనాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారన్నారు. కొన్ని మీడియా సంస్థలు జర్నలిజం విలువలు పాటిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యం విజయవంతమవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారన్నారు. కాని, అందుకు విరుద్ధంగా నీలి మీడియాలో తప్పుడు కథనాలు ప్రచురిస్తూ, అబద్ధానికి మారుపేరుగా నిలిచిందని విమర్శించారు. బాబాయ్ ను చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ చంద్రబాబుపై నెట్టే ప్రయత్నం చేశారన్నారు. జగన్ కన్నుసన్నల్లో, భారతి నేతృత్వంలో నడుస్తున్న నీలి మీడియాలో సొంత చెల్లెలపై తప్పుడు వార్త ప్రచురించడం బాధాకరమన్నారు.



ఎంపీపీ అభ్యర్థులకు బీఫారాల అందజేత

కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి ఎరిక్సన్ బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో, యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీపీ అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ తరఫున నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఫారాలను అందజేసిన ఎంపీపీ అభ్యర్థులుగా యర్రగొండపాలెం, చిట్యాల సుప్రజ, పుల్లలచెరువు, కాకర్ల వరలక్ష్మి, త్రిపురాంతకం మాధవి, దోర్నాల భూమని నాగమ్మ పెద్దారవీడు, మెట్టు లక్ష్మీ దేవి ఫారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఐదు మండలాల ఎంపీపీ అభ్యర్థులకు గూడూరి ఎరిక్షన్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, తమ తమ మండలాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆకాంక్షించారు.

బాబా జయత్యుత్సవాలకు బెంగళూరు-ధర్మవరం మధ్య ప్రత్యేక ప్యాసింజరు రైలు

పుట్టపర్తి (చైతన్యరథం): సత్యసాయిబాబా 101వ జయంత్యుత్సవాలను పురస్కరించుకుని బెంగళూరు-ధర్మవరం మధ్య ప్రత్యేక ప్యాసింజరు రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అన్ రిజర్వుడు రైలును ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకూ నడుపుతామన్నారు. బెంగళూరు-ధర్మవరం (06525) ప్రత్యేక అన్ రిజర్వుడు రైలు పేర్కొన్న తేదీల్లో ఏడు రోజులపాటు నడుస్తుందన్నారు. ఈ రైలు బెంగళూరులో ఉదయం 8-15 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం పన్నెండున్నరకు ధర్మవరానికి చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (06526) ధర్మవరంలో మధ్యాహ్నం 1-20 గంటలకు బయలుదేరి సాయంత్రం 5-50 గంటలకు బెంగళూరుకు చేరుతుందన్నారు. ఈ రైలు బెంగళూరు కంటోన్మెంటు, బయ్యపనహళ్లి, యల్హంక, రాజన్‌కుంటి, దొడ్డబళ్లాపూర్, ఒడ్డరహళ్లి, మాకాళిదుర్గ, తొండేబావి, గౌరీబిదనూరు, దేవనహళ్లి, హిందూపురం, మలుగూరు, చాకర్లపల్లి, పెనుగొండ, నారాయణపురం, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం, బసంపల్లి స్టేషన్ల మీదుగా ధర్మవరంకు చేరుతుందన్నారు. ఈ రైలుకు 16 మెము కోచ్‌లను వేయనున్నట్లు తెలియజేశారు. సత్యసాయి జయంత్యుత్సవాల సందర్భంగా ప్రయాణికుల రద్దీని నియంత్రించడానికి సంత్రగాచి-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం-సంత్రగాచి మధ్య రెండు అప్ అండ్ డౌన్ ట్రిప్పుల ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సంత్రగాచి-ఎ?సఎ?సపీఎన్ ప్రత్యేక రైలు (08031) ఈ నెల 17, 24 తేదీల్లో మధ్యాహ్నం 12-40 గంటలకు సంత్రగాచిలో బయల్దేరి రెండో(19, 26 తేదీల్లో) రాత్రి తొమ్మిదిన్నరకు ఎస్ఎ?సపీఎన్ స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణపు రైలు ఈ నెల 18, 25 తేదీల్లో ఎస్ఎ?సపీఎన్ స్టేషన్‌లో రాత్రి 11 గంటలకు బయలుదేరి రెండో రోజు (20, 27 తేదీల్లో) ఉదయం 8 గంటలకు సంత్రగాచి స్టేషన్‌కు చేరుతుందన్నారు. ఖరగ్‌పూర్, బాలేశ్వర్, భద్రక్, జైపూర్‌కేయోంజ్‌హర్ రోడ్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బ్రహ్మపూర్, పలాస, విజయనగరం, దువ్వాడ, సామర్లకోట్, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నం ద్యాల, డోన్, గుత్తి, ధర్మవరం మీదుగా ఎస్ఎ?సపీఎన్ స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు.

యశ్వంతపూర్, గుంతకల్లు మధ్య..

సత్యసాయి జయంతిని పురస్కరించుకుని యశ్వంతపూర్-గుంతకల్లు మధ్య ఏడు ట్రిప్పుల అప్ అండ్ డౌన్ డెయిలీ ప్రత్యేక ప్యాసింజరు రైలును నడుపనున్నట్లు రైల్వే అధికారులు చెప్పారు. ఈరైళ్లు ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకూ నడుస్తాయన్నారు. యశ్వంతపూర్-గుంతకల్లు ప్రత్యేక ప్యాసింజరు (56532) ప్రత్యేక రైలు యశ్వంతపూర్‌లో ఉదయం 5-45 గంటలకు బయలుదేరి ఉదయం పదకొండున్నరకు గుంతకల్లుకు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (56532) మధ్యాహ్నం పన్నెండున్నరకు గుంతకల్లులో బయలుదేరి సాయంత్రం 6-45 గంటలకు యశ్వంతపూర్‌కు చేరుతుందన్నారు. ఈ రైలు వెంకటాంపల్లి, కల్లూరు, అనంతపురం, జంగాలపల్లి, ధర్మవరం, ఎస్ఎ?సపీఎన్, పెనుగొండ, చాకర్లపల్లి, హిందూపురం స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.

ప్రజల మద్దతు కూటమికే!

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు వెల్లడి



అనంతపురం (చైతన్యరథం): ఈవీఎం అయినా.. బ్యాలెట్ అయినా ప్రజల మద్దతు కూటమి పార్టీలకే ఉందని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా పరిశీలకులు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి గారు, జనసేన రాష్ట్ర నాయకులు లక్ష్మీపతి తో కలిసి టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పూల నాగరాజు మాట్లాడుతూ గతంలో కార్పొరేషన్, నగర పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఏ విధంగా కలిసికట్టుగా పనిచేశాయో, అదే స్ఫూర్తితో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూడా సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థల్లో కూటమి ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందిస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారని పేర్కొన్నారు. రెండున్నరేళ్ల కూటమి పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, గతంలో ఎన్నడూ లేని విధంగా సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించడం వల్ల సుమారు 16,800 మంది రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయారని విమర్శించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తే వైసీపీ నేతలు న్యాయపరమైన అడ్డంకులు సృష్టించారని, అయినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీ పరంగా 40 శాతం రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ మేయర్, చైర్‌పర్సన్ ఎన్నికల్లో ప్రజలకు నేరుగా తమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో ఎదురైన రెండు భారీ విపత్తుల సమయంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన నాయకత్వంతో నష్ట నివారణ చర్యలు చేపట్టిందని, తుపాను కంటే వేగంగా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ప్రజలకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ సాగునీటి నిర్వహణలో సమర్థవంతమైన చర్యలతో పరిస్థితులను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి రెడ్డి, కూటమి పార్టీల నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థులను ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రిగ్గింగ్‌లు, దాడులు, దౌర్జన్యాలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు. అయితే నేడు రాష్ట్రంలో ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఏదో జరిగిపోతున్నట్లు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని అన్నారు. సుమారు 40 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా కూటమి పార్టీలను ప్రజలు గెలిపించినట్లుగానే, ప్రస్తుతం బ్యాలెట్ ద్వారా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. రేపు జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కూడా కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే కీలకమని, ప్రతి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.



ఏపీ వైద్య రంగానికి
అంతర్జాతీయ గుర్తింపు!

యూకేలో ఉన్నత స్థాయి బృందం ఐదు రోజుల పర్యటన

అంతర్జాతీయ సంస్థలతో వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి వీరపాండ్యన్ భేటీ

ప్రవాసాంధ్రులు, బ్రిటన్ వైద్య నిపుణులతోనూ కీలక చర్చలు

లండన్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను వైద్య, ఆరోగ్య రంగంలో అంతర్జాతీయ స్థాయి హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి వీరపాండ్యన్ (ఐఏఎస్) నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఐదు రోజుల పాటు యూకేలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా బ్రిటన్‌లోని ప్రముఖ సంస్థలైన యూసీఎల్ లండన్ (UCL London), ఎల్ఎస్ఈ (LSE), ఎన్‌హెచ్ఎస్ యూకే (NHS UK), క్వీన్ ఎలిజబెత్ హాస్పిటల్, ఇంపీరియల్ కాలేజ్ లండన్, గేట్స్ ఫౌండేషన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్ ప్రతినిధులతో బృందం సమావేశమైంది. వైద్య విద్య, ఆధునిక వైద్య సదుపాయాలు, పరిశోధనలు, ఏఐ, టెక్నాలజీ, పెట్టుబడులు, అంతర్జాతీయ వైద్య సహకారంపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ బృందాన్ని యూరప్ ప్రత్యేక ప్రతినిధి జయకుమార్ గుంటుపల్లి కో-ఆర్డినేట్ చేస్తున్నారు. పర్యటనలో భాగంగా లండన్ హౌస్ ఆఫ్ పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి యూకేలోని తెలుగు వైద్యులు, వైద్య నిపుణులు, ప్రవాస ఆంధ్రులతో సంప్రదింపులు జరిపారు. ఈ సందర్భంగా వీరపాండ్యన్... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య విధానాలు (పాలసీలు), పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. వైద్యరంగ అభివృద్ధికి యూకేలోని వైద్య నిపుణుల అనుభవం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయడం, అంతర్జాతీయ సంస్థలతో భవిష్యత్ భాగస్వామ్యాలకు మార్గం సుగమం చేయడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ప్రపంచ స్థాయి వైద్య ప్రమాణాలు, ఆధునిక సాంకేతికతను ఏపీకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. కార్యక్రమాలను సమన్వయ చేయడంలో ప్రవాసాంధ్రులు, ప్రముఖ బ్రిటన్ వైద్య నిపుణులు, ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్లు సహకారం అందించారు.







శంకర నేత్రాలయ సేవలకు
సియాటెల్ తెలుగు సమాజం అండ

బెల్లే వ్యూ నగరంలో సంగీత విభావరి... 45వేల డాలర్ల విరాళాల సేకరణ



సియాటెల్: గ్రామీణ భారతంలోని నిరుపేదలకు నాణ్య మైన కంటి వైద్య సేవలు అందిస్తున్న శంకర నేత్రాలయ సేవా కార్యక్రమాలకు అమెరికాలోని సియాటెల్ తెలుగు, భారతీయ సమాజం మరోసారి అండగా నిలిచింది. అంధత్వ నివారణే లక్ష్యంగా శంకర నేత్రాలయ యూఎస్ఏ ఆధ్వర్యంలో బెల్లే వ్యూ నగరంలోని వాసా పార్క్ రిసార్ట్‌లో 'సంగీత విభావరి' ఘనంగా జరిగింది. సుమారు 80 మంది అతిథులు హాజరు కాగా 45వేల డాలర్లను విరాళంగా సేకరించినట్టు నిర్వాహకులు తెలిపారు.

సంగీత విభావరి ద్వారా సేకరించిన 45వేల డాలర్ల విరాళాలతో శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్, అడాప్ట్ ఏ విలేజ్ కార్యక్రమాల ద్వారా మూడు గ్రామాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అందుబాటులో లేని నిరుపేదలకు కంటి పరీక్షలు, అవసరమైన చికిత్స అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. సుహాగ్ గండికోట, నందకిశోర్ గాజుల, రామ్ కొట్టితో పాటు WATS, WATA, WAIA, SWECHA సంస్థలు సంయుక్తంగా 5వేల డాలర్ల విరాళాన్ని ప్రకటించాయి.

శంకర నేత్రాలయ వ్యవస్థాపకుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ ఎస్ఎస్ బద్రీనాథ్, యూఎస్ఏ వ్యవస్థాపకుడు, పూర్వ అధ్యక్షుడు ఎస్వీ ఆచార్య అందిస్తున్న నాయకత్వం, నిరంతర సహకారానికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శంకర నేత్రాలయ యూఎస్ఏ అధ్యక్షుడు బాలరెడ్డి ఇందుర్తి, కోశాధికారి మూర్తి రేకపల్లి, శ్యామ్ అప్పాలి, వంశీకృష్ణ ఎరువరం, డాక్టర్ రెడ్డి ఊరిమిండి, రత్నకుమార్ కావూటూరు, గిరి కోటగిరి ప్రోత్సాహం అందించారు. కార్యక్రమ నిర్వహణలో ట్రస్టీలు సోమ జగదీష్ పెతకంశెట్టి, వినోద్ పర్నా, సీవీపీ జయపాల్ రెడ్డి దొడ్డా, చాప్టర్ ప్రతినిధులు రాజశేఖర్ చెన్నుపాటి, అనిల్‌కుమార్ జామి, శశి ఏజీయు, మోహన్ మద్ది, అరుణ్ కుమార్ అనపర్తి కీలక పాత్ర పోషించారు.

శంకర నేత్రాలయ సేవా కార్యక్రమాలకు విరాళాలు అందించాలనుకునేవారు www.sankaranethralayausa.org వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా (855) 463-8472 నెంబరును సంప్రదించాలని నిర్వాహకులు కోరారు. అమెరికాలో పన్ను మినహాయింపునకు అర్హమైన విరాళాలను శంకర నేత్రాలయ యూఎస్ఏ, 7238 Muncaster Mill Rd, No.522, Derwood, MD 20855 చిరునామాకు పంపవచ్చు.



డిసెంబరు 29న హైదరాబాద్‌లో
'తానా' పురస్కారాల ప్రదానోత్సవం

హైదరాబాద్: 'ఉత్తర అమెరికా తెలుగు సంఘం' (తానా) ఆధ్వర్యంలో డిసెంబరు 29న హైదరాబాద్ శిల్పకళా వేదికలో 'తానా' పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన పది మంది ప్రముఖులను 'తానా' ఘనంగా సత్కరించనుంది.

అమరరాజా గ్రూప్ వ్యవస్థాపకులు డాక్టర్ రామచంద్ర నాయుడు గల్లా, సుద్దాల అశోక్ తేజ (తానా అందెశ్రీ పురస్కారం), జమీలా నిషాత్, డాక్టర్ సునితా కృష్ణన్, జయధీర్ తిరుమలరావు, గడ్డం సమ్మయ్య, చింతకింది మల్లేశం, చింతల వెంకట్‌రెడ్డి, దాసరి కొండప్పలకు తానా పురస్కారాలు ప్రదానం చేస్తామని కార్యక్రమ నిర్వాహకుడు, తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి తెలిపారు. తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి ఆధ్వర్యంలో తానా 25వ మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. పురస్కారాల ప్రదానోత్సవానికి మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారన్నారు.



షాంఘైలో అంతర్జాతీయ సహకార సదస్సు

ఏపీ తరపున పాల్గొన్న ఆప్కాబ్ మాజీ చైర్మన్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు టీడీ జనార్దన్

షాంఘై: 'ఆల్ చైనా ఫెడరేషన్ ఆఫ్ సప్లై అండ్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్స్' (ACFSMC) సంస్థ ఆధ్వర్యంలో చైనాలోని షాంఘై నగరంలో 'గ్లోబల్ బోర్డు మీటింగ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ అలయన్స్' సమావేశం జరిగింది. సహకార రంగంలో ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులు, సహకార రంగ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై వివిధ దేశాల నుంచి హాజరైన ప్రతినిధులు, బోర్డు సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఆప్కాబ్ మాజీ చైర్మన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్, సహకార రంగంలో విశేష అనుభవం ఉన్న టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు టీడీ జనార్దన్ పాల్గొన్నారు. భారత్‌లో సహకార వ్యవస్థకు శతాబ్దానికి పైగా ఘన చరిత్ర ఉందని, ఈ రంగాన్ని విస్తరించాలని మహాత్మా గాంధీ పదేపదే చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సహకార రంగంలో జరిగిన అభివృద్ధి, అమలు చేస్తున్న వినూత్న పథకాలను ప్రస్తావించడంతో పాటు అధ్యయన పత్రాన్ని జనార్దన్ సమర్పించారు.







ఫిలిప్పీన్స్ పర్యటన వేళ.. ప్రపంచ నేతలకు మోదీ పంచిన అపురూప కానుక(ళ)లు



రెండు ప్రాంతీయ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొనేందుకు ఫిలిప్పీన్స్‌లోని మనీలాకు ప్రధాని నరేంద్ర మోదీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు దేశాధినేతలకు కొన్ని బహుమతులను ఆత్మీయంగా ఇచ్చారు. భారతీయ హస్తకళను, వస్త్ర సంప్రదాయాన్ని, సంస్కృతిక వారసత్వాన్ని అణువణువులోనూ ప్రదర్శించే, ప్రతిబింబించే వస్తువులను బహూకరించారు. మోదీ ఇచ్చిన కానుకలను ఆ నాయకులు ఆనందంగా స్వీకరించారు. రాజస్థాన్‌లో సుప్రసిద్ధమైన గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని బహూకరించారు. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌కు



సంప్రదాయమైన కశ్మీరీ పట్టు తివాచీ ఇచ్చారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు చోళ కాంస్య శిల్పాన్ని అందించారు. ధోక్రా కళాత్మక పడవను కంబోడియా ప్రధానమంత్రి హున్ మానెట్‌కు, బిద్రీవేర్ కళారూపాలను మయన్మార్ అధ్యక్షుడు మిన్ ఆంగ్ హ్లైంగ్‌కు, రాయల్ బ్లూ బనారసి పట్టు శాలువాను జపాన్ ప్రధాన మంత్రి సనాయే తకైచికి, జైపూర్ నీలిరంగు మట్టిపాత్ర కళాఖండాన్ని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్‌కు బహూకరించారు. రాజస్థాన్, కశ్మీర్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఇవి ప్రాచుర్యం పొందాయి.

ముచ్చటగొలిపే గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్

రాజస్థాన్‌లో పేరు గాంచిన గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్‌ను ట్రంప్‌నకు మోదీ కానుకగా ఇచ్చారు. ఇది సంప్రదాయమైన వస్త్ర చిత్రకళ. దీనిలోని రంగులు, హంగులు ముచ్చటగొలిపేలా ఉంటాయి. ఈ కళాకృతిలోని బంగారు పూత ప్రత్యేమైన ఆకర్షణగా నిలుస్తుంది.

మెరుపు, మృదువుల కలయిక.. కశ్మీరీ తివాచీ

ప్రసిద్ధ కశ్మీరీ తివాచీని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్.. మోదీ నుంచి స్వీకరించారు. చేతితో అల్లిన ఈ పట్టు తివాచీ మెరుపు, మృదువుల కలయిక. సాధారణంగా దీన్ని తయారు చేయడానికి కళా నిపుణులకు సంవత్సరాల కాలం పడుతుంది.

శిల్పకళకు ప్రతిబింబం.. చోళ కాంస్యం..

భారతీయ శిల్పకళను చోళుల కాలం నాటి కాంస్య శిల్పం ప్రతిబింబిస్తుంది. దీన్ని ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు ప్రధాని అందించారు. ఈ కళారూపం దక్షిణ భారతదేశంలోని చోళ రాజవంశం పాలనలో 9, 13 శతాబ్దాల మధ్య విలసిల్లింది.

స్వచ్ఛతకు, శ్రేయస్సుకు, ఆతిథ్యానికి ప్రతీక.. ధోక్రా కళాత్మక పడవ

ధోక్రా కళాత్మక పడవను కంబోడియా ప్రధానమంత్రి హున్ మానెట్‌కు మోదీ ఇచ్చారు. దీన్ని పూలతో సుందరంగా అలంకరిస్తారు. ఈ పడవ స్వచ్ఛతకు, శ్రేయస్సుకు ప్రతీక.

లోహ కళాకృతి.. బిద్రీవేర్

బిద్రీవేర్ అంటే జింక్, రాగి మిశ్రమంతో తయారు చేసిన లోహ కళాకృతి. దీన్ని మయన్మార్ అధ్యక్షుడు మిన్ ఆంగ్ హ్లైంగ్‌కు మోదీ బహూకరించారు.

శ్రేష్ఠమైన పట్టు.. బనారస్

బనారస్ పట్టు శతాబ్దాల నాటి కళకు ప్రతిరూపం. దీన్ని శ్రేష్ఠమైన పట్టుగా అభివర్ణిస్తారు. జపాన్ ప్రధాన మంత్రి సనాయే తకైచికి బనారస్ పట్టు శాలువాను మోదీ అందించారు.



జమ్మూకశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాది లతీఫ్ భట్ హతం



జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాది లతీఫ్ భట్ హతమయ్యాడు. ఓ మసీదులో దాక్కున్న లతీఫ్ భట్‌ను లొంగిపోవాలని భారత భద్రతా బలగాలు విజ్ఞప్తి చేశాయి. అందుకతడు నిరాకరించాడు. తరువాత బలగాలపై లతీఫ్ భట్ కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఆ ఉగ్రవాది మృత్యువాత పడ్డాడు. దీంతో జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా బలగాలకు భారీ విజయం లభించింది. కాగా నవంబర్ 11న అఖ్రాన్‌లో సీఆర్పీఎఫ్(జ్రాఖీ) చెక్‌పోస్టుపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ముగ్గురు సీఆర్పీఎఫ్ సిబ్బంది గాయపడిన ఈ దాడిలో లతీఫ్ భట్ కీలక పాత్ర పోషించినట్టు సమాచారం. దీంతో భారత బలగాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఉగ్రవాదుల ఏరివేతకు పూనుకున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉగ్రవాది ఉమర్ నిసార్‌ను దళాలు ఎన్‌కౌంటర్ చేశాయి. ఈరోజు (బుధవారం) లతీఫ్ భట్ ఆచూకీ కోసం కుల్గాంలో భారీ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఇందులో భాగంగా అతడు ఓ మసీదులో దాక్కున్నట్టు గుర్తించాయి. బయటకు వచ్చి, లొంగిపోవాలని బలగాలు ఆ ఉగ్రవాదికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు వీడియో కాల్ ద్వారా లతీఫ్ భట్‌తో పోలీసులు, ఉన్నతాధికారులు మాట్లాడారు. 'నీకు ఇంకా జీవితం ఉంది.. నువ్వు చాలా చిన్నవాడివి' అంటూ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే లతీఫ్ భట్ లొంగిపోయేందుకు నిరాకరించాడు. 'నేను అల్లాహ్‌ను కలవాలనుకుంటున్నాను.. నేను చాలా సంతోషంగా ఉన్నాను' అంటూ సమాధానమిచ్చాడు. తెల్లవారుజామున 2.45 గంటలకు భద్రతా బలగాలపై ఉగ్రవాది కాల్పులు జరిపాడు. దీంతో దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో లతీఫ్ భట్ హతమయ్యాడు. మిగతా ఉగ్రవాదుల కోసం బలగాల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఈ ఎన్‌కౌంటర్‌పై జమ్మూకశ్మీర్ పోలీసు శాఖ స్పందించింది. 'మీరు పారిపోవచ్చు.. కానీ తప్పించుకోలేరు' అంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది.

ప్రపంచంలోనే తొలిసారిగా గ్రీన్‌స్టీల్ ట్యాక్సానమీ

2070 నాటికి నెట్ జీరో ఉద్గారాల లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్పానికి అనుగుణంగా గ్రీన్‌స్టీల్ ట్యాక్సానమీని ప్రవేశపెట్టిన ప్రపంచంలోనే తొలి దేశంగా భారత్ నిలిచిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. న్యూఢిల్లీలో నిర్వహించిన ఇండియన్ స్టీల్ అసోసియేషన్ 7వ ఎడిషన్ స్టీల్ కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. గ్రీన్‌స్టీల్‌కు స్టార్ రేటింగ్ విధానాన్ని అమలు చేస్తూ, పరిశ్రమలో పర్యావరణహిత ఉత్పత్తి విధానాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. మార్చి 2026 నాటికి 15 రాష్ట్రంలోని 90 మంది ఉక్కు ఉత్పత్తిదారులు ఈ ప్రమాణాల కింద ధ్రువీకరణ పొందడం ఈ దిశగా సాధించిన పురోగతికి నిదర్శనమన్నారు. అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా దేశం వేగంగా పురోగమిస్తోందని, ఈ మహత్తర లక్ష్య సాధనలో ఉక్కు రంగం వెన్నెముకగా నిలుస్తోందన్నారు. 2030 నాటికి దేశీయ ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని 300 మిలియన్ టన్నులకు చేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం, పరిశ్రమలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా స్టీల్ కాంక్లేవ్‌లో వివిధ విభాగాల్లో అవార్డులు సాధించిన సంస్థలు, ప్రతినిధులను మంత్రి అభినందించారు. ఇండియన్ స్టీల్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిందాల్ స్టీల్ చైర్మన్ నవీన్ జిందాల్ నాయకత్వాన్ని ప్రశంసించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో జేఎ?సడబ్ల్యూ గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా చేపడుతున్న కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి భారీ పరిశ్రమల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధికి, ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడతాయని పేర్కొన్నారు.



నేరస్థులు రాజకీయాల్లో కొనసాగడాన్ని తేలికగా తీసుకోలేం!

సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వ్యక్తులు కేవలం ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాత్రమే తమ శిక్షపై స్టే కోరడం కుదరదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కన్విక్షన్ స్టే అనేది సాధారణ హక్కు కాదని, కేవలం అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే ఇవ్వదగిన ప్రత్యేక వెసులుబాటని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నేత ఆజం ఖాన్, ఆయన కుటుంబ సభ్యుల కేసుల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టసభల పవిత్రతను, నైతిక విలువలను కాపాడాల్సిన బాధ్యత న్యాయస్థానాలపై ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. నేరస్థులు రాజకీయాల్లో కొనసాగడాన్ని తేలికగా తీసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. పిటిషనర్ల రాజకీయ భవిష్యత్తు లేదా ఎన్నికల్లో పోటీ చేసే ఆకాంక్షలను బట్టి కోర్టులు తమ విచక్షణాధికారాన్ని ఉపయోగించలేవని న్యాయస్థానం తేల్చిచెప్పింది. మరోవైపు, ఆజం ఖాన్ శిక్షపై అలహాబాద్ హైకోర్టు విధించిన స్టేను రద్దు చేయాలంటూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. అదే సమయంలో, ఆజం ఖాన్ భార్య తజీన్ ఫాత్మా, కుమారుడు అబ్దుల్లా ఆజం ఖాన్ దాఖలు చేసిన అప్పీళ్లను సుప్రీంకోర్టు అనుమతించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న వారి రివిజన్ పిటిషన్లు తేలే వరకు, వారి శిక్షలపై కూడా స్టే విధిస్తూ ధర్మాసనం వారికి భారీ ఊరట కల్పించింది.

చైనా దూకుడుకు కళ్కెం వేయడమే లక్ష్యం

వచ్చే ఏడాది నౌకాదళ విన్యాసాలతో క్వాడ్ కూటమి కార్యాచరణ



ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, చైనా దూకుడుకు అడ్డుకట్ట వేయడం లక్ష్యంగా క్వాడ్ కూటమి కార్యాచరణ ప్రకటించింది. నాలుగు దేశాల ఉమ్మడి నౌకాదళ విన్యాసాలు నిర్వహించాలని, ఇండో-పసిఫిక్‌లో సముద్ర నిఘా వ్యవస్థ, కేబుళ్ల అనుసంధానం, ఏఐ, సైబర్ భద్రత రంగాల్లో కొత్త భాగస్వామ్యాలు నెలకొల్పాలని నిర్ణయించింది. అదే సమయంలో చైనాకు పరోక్ష హెచ్చరికలు చేసింది. బలప్రయోగం, బెదిరింపుల ద్వారా సహా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అస్థిరతకు దారితీసే ఏకపక్ష చర్యలను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించింది. మంగళవారం ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ ప్రధాని సనే తకైచి భేటీ అయి చర్చించిన అనంతరం 'క్వాడ్' సంయుక్త ప్రకటనను విడుదల చేసింది. ఏకపక్షంగా విధించే ఎగుమతి ఆంక్షలతో సహా ఆర్థిక ఒత్తిళ్లకు సంబంధించిన పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు ఆ ప్రకటనలో నేతలు పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర రవాణా మార్గాలు స్వేచ్ఛగా, సురక్షితంగా సాగేలా కలిసికట్టుగా కృషి చేస్తామని ప్రకటించారు. క్వాడ్ దేశాల మధ్య వ్యాపార సంబంధాలను మరింత విస్తరించేందుకు తొలిసారిగా 'క్వాడ్ బిజినెస్ లీడర్స్ ఫోరం' భేటీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సముద్ర నిఘా కోసం 'ఇండో-పసిఫిక్ మారిటైమ్ సర్వెలెన్స్ కొలాబరేషన్' పేరుతో సమన్వయం చేసుకోన్నుట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది నిర్వహించే ఉమ్మడి సైనిక విన్యాసాల్లో భాగంగా.. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లకు చెందిన పీ-8, పీ-3సీ గస్తీ విమానాలు పాల్గొంటాయని తెలిపారు.

ట్రంప్ హత్యకు కుట్ర

పాకిస్థానీకి 27 ఏళ్లకు పైగా కఠిన కారాగార శిక్ష!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్యచేసేందుకు కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తికి అమెరికాలోని బ్రూక్లిన్ కోర్టు కఠిన శిక్ష విధించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఖాసిమ్ సులేమాన్ హత్యకు ప్రతీకారంగా ట్రంప్‌ను అంతం చేయాలని పథకం పన్నిన ఆసిఫ్ మర్చంట్ అనే పాకిస్థాన్ వ్యక్తికి 27 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ట్రంప్‌ను హత్య చేసేందుకు అమెరికాలో ఒక రాజకీయ నాయకుడు లేదా ప్రభుత్వ ఉన్నతాధికారిని కిరాయి హంతకులుగా నియమించుకోవడానికి ఆసిఫ్ ప్రయత్నించినట్లు కోర్టు విచారణలో తేలింది. ఇరాన్‌తో సన్నిహిత సంబంధాలున్న ఆసిఫ్.. 2024 జూలై 12న దేశం విడిచి వెళ్లేందుకు ప్రణాళిక రచిస్తుండగా ఎఫ్‌బీఐ అధికారులు పట్టుకున్నారు. అయితే టెహ్రాన్‌లోని తన కుటుంబాన్ని రక్షించుకునేందుకే తాను ఈ కుట్రలో బలవంతంగా భాగమయ్యానని ఆసిఫ్ వాదించాడు. నిర్దిష్టమైన వ్యక్తిని చంపమని తనకు ఇరాన్ నుంచి ఎప్పుడు ఆదేశాలు రాలేదని, డొనాల్డ్ ట్రంప్‌తో పాటు జో బైడెన్, నిక్కీ హేలీ పేర్లను మాత్రం ప్రస్తావించినట్లు తెలిపాడు. అయితే, ఈ కుట్ర ప్రధానంగా అధ్యక్షుడు ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకునే జరిగిందని అమెరికా అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచె స్పష్టం చేశారు. విదేశీ ఉగ్రవాద శక్తులు తమ దేశ నాయకులను లక్ష్యంగా చేసుకునే కుట్రలను ఎంతమాత్రం సహించబోమని తెలిపారు. బాధ్యులను చట్టం ముందు నిలబెట్టే వరకు విశ్రమించమని బ్లాంచె హెచ్చరించారు. ఇరాన్ ప్రభుత్వం అనుసరించే వ్యూహంలో భాగంగానే ఆసిఫ్‌ను ఉపయోగించినట్లు యూఎస్ అధికారులు తెలిపారు.

గడువు ముగిసిన ఆయుధాలతో యుద్ధ విన్యాసాలు

అమెరికా నౌకాదళ ఉన్నతాధికారి కీలక వ్యాఖ్యలు



ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా నౌకాదళం గడువు ముగిసిన ఆయుధాలను కూడా ఉపయోగించిందా? తాజాగా ఆ దేశ నౌకాదళ ఉన్నతాధికారి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. ఆయుధాల గడువు ముగిసినప్పటికీ వాటిని తిరిగి వినియోగించుకునేలా సాంకేతికంగా మార్పులు చేసి యుద్ధంలో ప్రయోగించినట్లు అమెరికా నేవీ తాత్కాలిక కార్యదర్శి హంగ్ కావో వెల్లడించారు. ఇరాన్‌పై చేపట్టిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ సందర్భంగా కొన్ని ఆయుధాల గడువు ముగిసిపోయిందని, అయితే వాటి కండిషన్ కోడ్‌లను మార్చి తిరిగి వినియోగించినట్లు చెప్పారు. ఈ ఆయుధాలకు కోడ్ ఎకో, కోడ్ ఫాక్స్‌ట్రాట్ కేటాయించామని, అవి గడువు ముగిసిన ఆయుధాలను సూచిస్తాయని వివరించారు. తిరిగి వినియోగించుకునేలా వాటి కోడ్‌లను మార్చి ప్రయోగించామని తెలిపారు. బ్రెడ్ పాతబడిపోయినంత మాత్రాన దాన్ని పూర్తిగా పారేయాల్సిన అవసరం లేదని, కొద్దిగా నీళ్లు చల్లి మైక్రోవేవ్‌లో 15 సెకన్ల పాటు వేడి చేస్తే మళ్లీ తినడానికి అనువుగా మారుతుందని పేర్కొన్నారు. ఇరాన్‌తో యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలపై ఒత్తిడి పెరుగుతున్నట్లు కావో వ్యాఖ్యలను బట్టి అర్థమవుతోంది. ముఖ్యంగా ఖరీదైన క్షిపణులు, వైమానిక రక్షణ వ్యవస్థల్లో ఉపయోగించే ఆయుధాల నిల్వలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అలాగే అమెరికా ఆయుధాల ఉత్పత్తి సామర్థ్యంపై కూడా కావో మాట్లాడారు. గతంలో ఏడాదికి సుమారు 125 టోమాహాక్ క్షిపణులు మాత్రమే ఉత్పత్తి చేసేవారని, ప్రస్తుతం నెలకు 60కి పైగా తయారవుతున్నాయని తెలిపారు. ఇతర క్షిపణి నిరోధక ఆయుధాల ఉత్పత్తిని కూడా పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

ఉత్తరాఖండ్‌లో వేర్వేరు ప్రమాదాలు : 14 మంది మృతి

ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గఢ్వాల్ జిల్లా గూలర్ బజార్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ బస్సు అదుపుతప్పి 8 మంది మృతిచెందగా, 26 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఒక్కసారిగా అదుపుతప్పిన బస్సు వంతెన పైనుంచి సుమారు 100 మీటర్ల లోతులో ఉన్న లోయలో పడిపోయింది. క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా విషాదం అలుముకుంది. ప్రమాద సమయంలో వాహనంలో సుమారు 30 నుంచి 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే రాష్ట్ర విపత్తు స్పందన దళం, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి, లోయలో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తీవ్రంగా గాయపడిన వారిని అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అదనపు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలనూ అక్కడికి రప్పించారు పోలీసులు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే తెహ్రీ జిల్లా కలెక్టర్ నితికా ఖండేల్వాల్, ఎస్పీ శ్వేతా చౌబే ఘటనా స్థలానికి బయలుదేరారు. మరోవైపు, బస్సు ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా.. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లాలో సోమవారం రాత్రి మరో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బాన్సువాడ, మోహన్‌ఖల్ రహదారిపై ఓ బొలెరో వాహనం లోయలోకి దూసుకెళ్లడంతో ఆరుగురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు.



చైనా చేరుకున్న డోనాల్డ్ ట్రంప్ : స్వయంగా స్వాగతం పలికిన జింగ్‌పింగ్



రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చరిత్రాత్మక చర్చల కోసం సన్నాహాలు

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో జరగనున్న చరిత్రాత్మక చర్చల కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం చైనాలోని షెంజెన్ నగరానికి చేరుకున్నారు. ఆసియా, పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన ట్రంప్‌కు, షెంజెన్ బావోన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో షీ జిన్‌పింగ్ స్వయంగా స్వాగతం పలికారు. ట్రంప్, షీ జిన్‌పింగ్, పుతిన్‌ల మధ్య గురువారం అత్యంత కీలకమైన సమావేశం జరగనుంది. ఈ భేటీలో ప్రధానంగా ఇరాన్ యుద్ధం, ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, ప్రపంచ వ్యూహాత్మక స్థిరత్వంపై లోతైన చర్చలు జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశం నుంచి తక్షణమే నిర్దిష్ట ఫలితాలు వస్తాయన్న అంచనాలు తక్కువగా ఉన్నప్పటికీ, ప్రపంచ శాంతికి కీలకమైన అంశాలపై ముగ్గురు అగ్రనేతలు చర్చిస్తారని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. మరోవైపు, 21 దేశాలు పాల్గొంటున్న ఈ సదస్సుకు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ కూడా హాజరయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. చైనా 'సిలికాన్ వ్యాలీ'గా పేరుగాంచిన షెంజెన్ వేదికగా జరుగుతున్న ఏపెక్ సదస్సును షీ జిన్‌పింగ్ ప్రారంభించారు. స్వేచ్ఛా వాణిజ్యం కృత్రిమ మేధస్సు రంగంలో పరస్పర సహకారం, డిజిటల్ ఎకానమీ, తదితర సంబంధాలను బలోపేతం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సదస్సులో ప్రసంగించిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. తమ దేశంపై విధించిన ఆంక్షలు బెడిసికొట్టాయని, అవి రష్యాను మరింత బలోపేతం చేశాయని వ్యాఖ్యానించారు. ట్రంప్ రాకముందే బుధవారం ఉదయం షీ జిన్‌పింగ్, పుతిన్ విడిగా సమావేశమయ్యారు.

ఇతర దౌత్య సమావేశాలు

మనీలాలో మూడు రోజుల ఆసియా పర్యటన ప్రారంభించిన ట్రంప్, అక్కడ భారత్, జపాన్, ఆస్ట్రేలియా వంటి కీలక మిత్రదేశాల నేతలతో సమావేశమైన అనంతరం చైనాకు చేరుకున్నారు. సదస్సు సందర్భంగా షీ జిన్‌పింగ్ దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్, కెనడా ప్రధాని మార్క్ కార్నీ, వియత్నాం అధ్యక్షుడు తో లామ్‌లతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. వాణిజ్యం, కొరియా ద్వీపకల్పంలో శాంతి తదితర అంశాలపై వారు చర్చించారు.

కొన్ని అధ్యాయాలు ముగియాల్సిందే



ధోనీ రిటైర్మెంట్‌పై సాక్షి ఎమోషనల్ పోస్ట్!

భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్‌కు వీడ్కోలు పలకడంతో అభిమానులు భావోద్వేగానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన భార్య సాక్షి సింగ్ ధోనీ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్టు ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. 'కొన్ని అధ్యాయాలు ముగిస్తేనే అందమైన కొత్త అధ్యాయాలు ప్రారంభమవుతాయి' అంటూ మహీకి ప్రత్యేకంగా సందేశం ఇచ్చారు. సాక్షి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో చేసిన పోస్టులో.. 'కొన్ని అందమైన కొత్త అధ్యాయాలు ప్రారంభం కావాలంటే కొన్ని అధ్యాయాలు ముగియాల్సి ఉంటుంది. ఇన్నేళ్లుగా మహీని ప్రేమించి, మద్దతుగా నిలిచి, నమ్మిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మాకు వ్యక్తిగతంగా తెలిసినా, తెలియకపోయినా మీ అందరి ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. ఈ ప్రేమకు ఎంతో కృతజ్ఞతలు. కొత్త ప్రారంభాలు, కొత్త ప్రయాణాలు, మరెన్నో మధురమైన జ్ఞాపకాలకు స్వాగతం. నీ గురించి ఎంతో గర్వంగా ఉంది మహీ' అంటూ రాసుకొచ్చారు.

ఈ పోస్టుతో పాటు సాక్షి ఓ ప్రత్యేకమైన ఫొటోను కూడా పంచుకున్నారు. అందులో ధోనీ ఓ అందమైన పర్వత ప్రాంతంలో ప్రకృతి అందాలను వీక్షిస్తున్నట్టు కనిపిస్తున్నారు. చుట్టూ పచ్చని కొండలు, దూరంగా మంచుతో కప్పుకున్న పర్వత శ్రేణులు, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య మహీ నిలబడి ఉన్న ఈ ఫొటో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఎలాంటి హడావుడి లేకుండా ప్రశాంతంగా ప్రకృతిని ఆస్వాదిస్తున్న ధోనీ చిత్రాన్ని సాక్షి తన భావోద్వేగ సందేశంతో పంచుకోవడం ప్రత్యేకంగా నిలిచింది.

స్పందించిన సీఎస్‌కే

సాక్షి పోస్టుపై అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ఈ పోస్టుకు ఇప్పటికే లక్షలాది లైక్స్ వచ్చాయి. ధోనీకి సన్నిహితులైన పలువురు కూడా తమ స్పందనను తెలియజేశారు. సీఎస్కే అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సైతం 'నీ గురించి ఎంతో గర్వంగా ఉంది మహీ.. ఎప్పటికీ' అంటూ సాక్షి సందేశంలోని మాటలను పంచుకుంది. మరోవైపు ధోనీ అభిమానులు కొత్త ప్రయాణానికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఐపీఎల్ 2027 వేలం తేదీ, వేదిక ఖరారు



బీసీసీఐ అధికారిక ప్రకటన

ఐపీఎల్ 2027కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. మినీ వేలం తేదీ, సమయం, వేదికను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధికారికంగా ప్రకటించింది. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ వివరాలతో ప్రకటన విడుదల చేసింది. దీంతో వేలం తేదీ, వేదికపై గత కొన్ని రోజులుగా సాగుతున్న ఊహాగానాలకు తెరపడింది.

బీసీసీఐ అధికారిక ప్రకటన ప్రకారం.. డిసెంబరు 16న ఐపీఎల్-2027 మినీ వేలం జరగనుంది. గోవాలోని ఐటీసీ గ్రాండ్ హోటల్ వేదికగా జరగనుంది. ఈ మినీ వేలం మూడేళ్ల తర్వాత తిరిగి భారత్‌లో జరగనుండటం విశేషం. గత మూడు సీజన్ల వేలం దుబాయ్, జెద్దా, అబుదాబి నగరాల్లో జరిగాయి. చివరిసారి 2023లో భారత్‌లో ఈ వేలం జరిగింది. ప్రస్తుత సైకిల్‌లో జరగబోయే చివరి మినీ వేలం ఇదే కావడం గమనార్హం. ఐపీఎల్ 2027 మినీ వేలం డిసెంబరు 16వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. సాధారణంగా ఐపీఎల్ ఆక్షన్లు మధ్యాహ్నం జరుగుతాయి. అయితే ఈసారి సమయాన్ని ముందుకు మార్చడం వెనుక ప్రసారకర్తల వ్యూహం ఉన్నట్టు సమాచారం. ఈ వేలం భారత్‌లోని స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం కానుంది. అలానే జియో హాట్‌స్టార్ వెబ్‌సైట్, యాప్‌లో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్



ఏకంగా 12 స్థానాలు ఎగబాకిన అర్ష్‌దీప్ సింగ్

ఐసీసీ తాజాగా వన్డే ర్యాంకింగ్స్ జాబితాను ప్రకటించింది. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ముగిసిన తర్వాత భారత స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ తాజా ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. బౌలర్ల జాబితాలో ఏకంగా 12 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 19వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అత్యధికంగా పురోగతి సాధించిన ఆటగాళ్లలో అర్ష్‌దీప్ ఒకడిగా నిలిచాడు. కాగా అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కొనసాగిస్తున్నాడు. మరోవైపు భారత్‌పై నాలుగో వన్డేలో ఆరు వికెట్లతో చెలరేగిన న్యూజిలాండ్ బౌలర్ మ్యాట్ హెన్రీ 15 స్థానాలు మెరుగుపరుచుకుని సంయుక్తంగా 12వ ర్యాంక్‌కు చేరాడు. అదే జట్టుకు చెందిన కైల్ జేమీసన్ కూడా 15 స్థానాలు ఎగబాకి 45వ ర్యాంక్‌లో నిలిచాడు.

బ్యాటింగ్ విభాగంలో..

వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (806 పాయింట్లతో) అగ్రస్థానాన్ని పదిలపరుచుకున్నాడు. రెండో స్థానంలో మిచెల్ (778 పాయింట్లు), మూడో స్థానంలో విరాట్ కోహ్లీ (757 పాయింట్లు)తో కొనసాగుతున్నారు. ఇంగ్లండ్ బ్యాటర్ టామ్ బాంటన్ తాజా ర్యాంకింగ్స్‌లో భారీగా పురోగతి సాధించాడు. ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలో బాంటన్ అద్భుత సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో 34 స్థానాలు ఎగబాకి కెరీర్‌లోనే అత్యుత్తమంగా 13వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇంగ్లండ్ మరో స్టార్ బ్యాటర్ జో రూట్ కూడా టాప్-10లోకి తిరిగి వచ్చాడు. రెండో వన్డేలో హాఫ్ సెంచరీ సాధించిన అతడు రెండు స్థానాలు మెరుగుపరుచుకుని తొమ్మిదో ర్యాంక్‌లో నిలిచాడు.

టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆటగాళ్ల హవా

టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్-6 స్థానాల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు. అగ్రస్థానంలో ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ (861 పాయింట్లు) కొనసాగుతున్నాడు. కాగా భారత స్టార్ బ్యాటర్ రిషభ్ పంత్ (713 పాయింట్లు) ఏడో స్థానానికి ఎగబాకాడు. మరోవైపు జింబాబ్వే, అఫ్గానిస్థాన్ మధ్య జరిగిన టెస్టు సిరీస్‌లోనూ పలువురు ఆటగాళ్లు ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లారు. జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని సంయుక్తంగా 16వ స్థానానికి చేరాడు. జింబాబ్వే స్పిన్నర్ గ్రేమ్ క్రీమర్ కూడా ఆరు స్థానాలు ఎగబాకి 65వ ర్యాంక్‌కు చేరాడు.

ఆటగాళ్లు, సిబ్బందిపై మరోసారి విచారణ

బాల్ ట్యాంపరింగ్ వివాదంపై క్రికెట్ ఆస్ట్రేలియా కీలక నిర్ణయం



ఆస్ట్రేలియా క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా అప్రతిష్ఠపాలు చేసిన 2018 బాల్ ట్యాంపరింగ్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. కేప్‌టౌన్ వేదికగా జరిగిన ఆ ఘటనకు సంబంధించి అప్పట్లో సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లిన ఆటగాళ్లు, సిబ్బందిని మరోసారి విచారించాలని క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయించింది. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథ 'సబ్'లో ఈ ట్యాంపరింగ్ గురించి ప్రస్తావించాడు. వాటిని ఆస్ట్రేలియా వార్తా పత్రికలు ప్రచురించడంతో ఎనిమిదేళ్ల నాటి ఈ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా కీలక నిర్ణయం తీసుకుంది. ఖవాజా చేసిన ఆరోపణలు, అప్పటి బాల్ ట్యాంపరింగ్ వివాదానికి తాజాగా ముగింపు పలికేందుకు ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు క్రికెట్ ఆస్ట్రేలియా చైర్మన్ డేవిడ్ బూన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ టాడ్ గ్రీన్ బర్గ్ వెల్లడించారు. అత్యంత గోప్యంగా విచారణ జరుగుతుందని, రహస్య వాతావరణంలో సాక్షుల నుంచి సమాచారం సేకరిస్తామని చెప్పారు. అప్పట్లో సౌతాఫ్రికా పర్యటనలో ఉన్న ఆటగాళ్లు, సిబ్బంది ఎవరైనా సరే.. మరోసారి తమ వాదనను వినిపించవచ్చని తెలిపారు. అయితే ఇది ఎలాంటి పునర్విచారణ కాదని, ఎవరికీ కొత్త శిక్షలు విధించబోమని గ్రీన్ బర్గ్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ సుమారు నెల రోజుల్లో పూర్తవుతుందని, పారదర్శకత పాటిస్తామని స్పష్టం చేశారు.

మీరు ఎప్పటికీ మా 'తలా'

సీఎస్కే కెప్టెన్ రుతురాజ్



చెన్నై సూపర్ కింగ్స్‌ను అంతా తానై నడిపించిన 'కెప్టెన్ కూల్' మహేంద్ర సింగ్ ధోనీ శకం ముగిసింది. ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ధోనీ తీసుకున్న నిర్ణయం అభిమానులనే కాదు, సీఎస్కే ఆటగాళ్లను సైతం ఆవేదనకు గురిచేసింది. ఈ నేపథ్యంలో సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తన అభిమాన ఆటగాడు ధోనీ ఐపీఎల్‌కు వీడ్కోలు పలకడంపై భావోద్వేగానికి గురయ్యాడు. ధోనీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. 'సింప్లిసిటీ అనే దానికి ధోనీ పర్యాయపదం. నేను 2019లో మొదటిసారి చెన్నై జట్టులో చేరిన సమయంలో సింప్లిసిటీ అనే పదానికి సరైన అర్థాన్ని తెలుసుకున్నా. కెరీర్‌లో ఎన్ని ఘనతలు సాధించినప్పటికీ ధోనీ ఎంతో సాధారణంగా, హుందాగా ఉంటాడు. ఆయనతో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం, 22 గజాల పిచ్‌పై కలిసి ఆడుతూ జట్టును గెలిపించడం ద్వారా నా కల నిజమైనట్టుగా అనిపించింది. ధోనీ ఏ పాత్రలో ఉన్నా సరే, ఎప్పటికీ ఆయనే మా 'తలా (నాయకుడు)'. మా కెప్టెన్, మా లీడర్. మాకు అన్నివేళల మద్దతుగా నిలిచిన మహీ భాయ్‌కు కృతజ్ఞతలు' అంటూ రుతురాజ్ భావోద్వేగానికి గురయ్యాడు.

రూ.3,700 కోట్ల డీల్

కేకేఆర్‌లో తన సగం వాటా విక్రయించిన జూహీచావ్లా భర్త



ఐపీఎల్‌లో మూడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యంలో కీలక మార్పులు చోటుచేసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. కేకేఆర్ సహ యజమాని, బాలీవుడ్ నటి జూహీచావ్లా భర్త జయ్ మెహతా తన సగం వాటాను విక్రయించినట్టు సమాచారం. అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల సంస్థ ఆరెస్ మేనేజ్‌మెంట్‌తో ఆయన డీల్ కుదుర్చుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కేకేఆర్‌లో జయ్ మెహతాకు 45 శాతం వాటా ఉంది. ఇందులో 22.5 శాతం వాటాను సుమారు 400 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ.3,700 కోట్లకు పైగా) విక్రయించినట్టు సమాచారం. ఈ డీల్ నగదు రూపంలోనే జరగనున్నట్టు తెలుస్తోంది. అయితే వాటా విక్రయానికి బీసీసీఐ అధికారిక అనుమతి తప్పనిసరి. కాగా కేకేఆర్ మొత్తం విలువ రూ.16,634కోట్లుగా ఇటీవలే ఓ సంస్థ నిర్ణయించింది. 2007లో బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్, జయ్ మెహతా, జూహీచావ్లా కలిసి ప్రమోటర్లుగా కోల్‌కతా నైట్‌రైడర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రారంభించారు. ఐపీఎల్ తొలి సీజన్‌కు ముందు కేకేఆర్‌ను దక్కించుకున్నారు. అమెరికాలో స్పోర్ట్స్ క్లబ్‌లను కలిగిన అరెస్ మేనేజ్‌మెంట్‌తో ఇప్పుడు జయ్ మెహతా ఒప్పందం కుదుర్చుకున్నట్టు వార్త లొస్తున్నాయి. ఈ డీల్ చివరి స్టేజ్‌లో ఉన్నట్టు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ డీల్‌తో బీసీసీఐకు కూడా భారీగానే ఆదాయం రానుంది.

చైతన్య రథం
సినిమా
గురువారం 19 నవంబరు 2026 X



గ్రీస్‌లో 'తలైవా'

మనవళ్లతో కలిసి ఎంజాయ్ చేస్తున్న సూపర్ స్టార్ రజనీకాంత్

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ కుటుంబంతో సమయం గడపడానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారు. తాజాగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి గ్రీస్ దేశంలో సరదాగా గడుపుతున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తలైవా చిన్న కుమార్తె, ప్రముఖ నిర్మాత సౌందర్య రజనీకాంత్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా వేదికగా ఈ ఫ్యామిలీ వెకేషన్ పిక్స్‌ను అభిమానులతో పంచుకున్నారు. గ్రీస్ రాజధాని ఏథెన్స్ నగర వీధుల్లో సూపర్‌స్టార్ రజనీకాంత్ తన సతీమణి లత, కుమార్తెలు సౌందర్య, ఐశ్వర్య, మనవళ్లతో కలిసి ఉత్సాహంగా నడుస్తూ ఎంజాయ్ చేస్తున్న దృశ్యాలు ఈ ఫొటోల్లో కనువిందు చేస్తున్నాయి.

"ఏథెన్స్‌లో మేము ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలను సృష్టించుకున్నాం! ఈ అందమైన ఫ్యామిలీ గెట్‌అవేలోని ప్రతి క్షణాన్నీ ఆస్వాదిస్తున్నాం" అంటూ సౌందర్య క్యాప్షన్ జోడించారు. క్యాజువల్ లుక్‌లో ఎంతో రిలాక్స్‌డ్‌గా, చిరునవ్వుతో కనిపిస్తున్న తలైవాను చూసి అభిమానులు మురిసిపోతున్నారు.

ఇటీవల గ్రీస్ వేదికగా జరిగిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ వివాహ వేడుకల్లో పాల్గొన్న రజనీకాంత్ కుటుంబం, ఆ తర్వాత ఇలా తీరిక సమయం చేసుకుని ఏథెన్స్ అందాలను ఆస్వాదిస్తూ విలువైన జ్ఞాపకాలను సొంతం చేసుకుంటోంది.

గోవా వేదికగా 57వ 'ఇఫి' చిత్రోత్సవాలు

తెలుగు సినిమాలివే...

గోవా వేదికగా ప్రతిష్ఠాత్మకమైన 57వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) చిత్రోత్సవాలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 20 నుంచి 28 వరకు ఈ వేడుకలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా 'స్పిన్ విటాబ్' పోర్టల్ థీమ్ కింద వివిధ దేశాలు, భాషలకు చెందిన చలనచిత్రాలను ప్రదర్శించనున్నారు. ఇందులో భాగంగా పలు తెలుగు సినిమాలు కూడా ప్రదర్శనకు ఎంపికైనట్టు నిర్వాహకులు ప్రకటించారు. అవేమిటంటే...



మన శంకరవరప్రసాద్ గారు: చిరంజీవి కథా నాయకుడిగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదలై ఘన విజయం సాధించింది. ఇంటిల్లిపాదినీ నవ్వించే వినోదంతో కుటుంబ ప్రేక్షకులను అలరిస్తుంది. చిరంజీవి సరసన నయనతార నటించారు. ప్రముఖ నటుడు వెంకటేష్ అతిథి పాత్రలో మెరిశారు.

సింగ్ గీతం: ప్రయోగాలకు పెద్దపీట వేసిన సింగీతం శ్రీనివాసరావు రూపొందించిన మరో విభిన్న చిత్రం ఇది. ప్రజలు తమ భావాలను వ్యక్తపరచడానికి పాటలే తప్ప మాటలు రాని ఓ విచిత్రమైన గ్రామం నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. సింగీతం శ్రీనివాసరావు మరణించడానికి ముందు తెరకెక్కిన చివరి చిత్రం కావడం గమనార్హం.

చెన్నై లవ్‌స్టోరీ: కిరణ్ అబ్బవరం, శ్రీగౌరీ ప్రియ ప్రధాన పాత్రల్లో రవి నంబూరి తెరకెక్కించిన సూపం నేచురల్ రొమాంటిక్ డ్రామా చిత్రమిది. ప్రేమలోని గాఢతను ఆవిష్కరించిన ఈ చిత్రం ప్రేక్షకులను అకట్టుకుంది.

భక్త కన్నప్ప: శివభక్తుడు కన్నప్ప జీవితం ఆధారంగా భక్తరాజ్‌తో దిగ్గజ దర్శకుడు బాపు తెరకెక్కించిన చిత్రం 'భక్త కన్నప్ప'. 1976లో విడుదలైన ఈ చిత్రం 50 ఏళ్లు పూర్తిచేసుకోనుంది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని 'ఇఫి'లో ఈ చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. వీటితో పాటు చెన్ నేపథ్యంలో రూపొందిన 'విన్', వృత్తిగత లక్ష్యాల కోసం తపించే యువతి పాత్రతో తెరకెక్కిన 'వై వాణి' చిత్రాలు కూడా ప్రదర్శితం కానున్నాయి.

వెబ్ సిరీస్ విభాగంలో 'మయసభ' చరిత్ర

ప్రముఖ దర్శకుడు దేవా కట్టా క్రియేటర్‌గా వ్యవహరించిన 'మయసభ: రైజ్ ఆఫ్ టైటాన్స్' వెబ్ సిరీస్ ఇఫిలో ఉత్తమ వెబ్ సిరీస్ (ఓటీటీ) విభాగంలో పోటీకి నామినేషన్ దక్కించుకుంది. ఈ అర్హత సాధించిన తొలి తెలుగు వెబ్ సిరీస్ ఇదే కావడం విశేషం. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్నేహితులుగా మొదలై కాల క్రమంలో ప్రత్యర్థులుగా మారిన ఇద్దరు ప్రముఖ నేతలను పోలిన పాత్రలతో ఈ వెబ్ సిరీస్ తెరకెక్కింది. ప్రధాన పాత్రల్లో ఆది పినిశెట్టి, చైతన్య రావు నటించగా.. దేవా కట్టా, కిరణ్ జయ్‌కుమార్ తెరకెక్కించారు. ఇది సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

'సీన్' విలన్‌కి సూర్య కాస్ట్‌లీ గిఫ్ట్...

సూర్య కథా నాయకుడిగా నటించిన 'సీన్'లో యువతలో క్రేజ్ తెచ్చుకున్న నస్లెన్ విలన్‌గా నటించిన సంగతి తెలిసిందే. అతడి నటనకు మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో నస్లెన్‌కు సూర్య ఓ ఖరీదైన కానుక ఇచ్చారట. ఓ వైపు మలయాళంలో హీరోగా వరుస సినిమాలు చేస్తున్నప్పటికీ తన చిత్రంలో ప్రతి నాయకుడిగా నటించినందుకు కృతజ్ఞతగా నస్లెన్‌కు సూర్య ఓ వాచ్‌ను బహుమతిగా ఇచ్చారట. ఈ విషయాన్ని నస్లెన్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించడంతో పాటు చేతికి ధరించిన ఆ గడియారాన్ని చూపారు. కార్టియర్ శాంటోస్ కంపెనీకి చెందిన ఆ లగ్జరీ వాచ్ ధర రూ. 9-12 లక్షల మధ్య ఉంటుందని అంచనా.





సమంత ప్రత్యేక పూజలు

నటి సమంత-దర్శకుడు రాజ్ దంపతులు త్వరలో తమ తొలి బిడ్డకు స్వాగతం పలకనున్నారు. ఈ నేపథ్యంలో ఇంట్లో కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎరుపు రంగు దుస్తుల్లో సమంత, క్రీమ్ కలర్ కుర్తాలో రాజ్ కనిపించారు. పెద్దల ఆశీర్వాదం తీసుకుంటూ పూజల్లో పాల్గొన్న ఫొటోలను సమంత ఇన్‌స్టాలో పంచుకున్నారు.

వెంకీ కథ కోసం...

చకోర పక్షిలా ఎదురుచూశా

మెగాస్టార్ చిరంజీవి



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి (జష్ట్రఅతీఖిఅయవవజఱ) ఏ వేదికపై మాట్లాడినా అక్కడ నవ్వులు పూయడం, ఆ విశేషాలు సోషల్ మీడియాలో ట్రెండ్ కావడం కామన్. తాజాగా 'ఇట్లు అర్జున' సినిమా సక్సెస్ మీట్ వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కార్యక్రమంలో దర్శకుడు వెంకీ కుడుములని ఉద్దేశించి చిరంజీవి సరదాగా, చమత్కారంగా చేసిన కామెంట్స్ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిరంజీవి తనదైన శైలిలో మాట్లాడుతూ.. "నేను ఎవరినీ నాతో సినిమా చేస్తావా అని అడగలేదు.. కానీ ఈ దుర్మార్గుడిని (వెంకీ కుడుముల) మాత్రం అడిగా! మంచి కథతో వస్తాడని చకోర పక్షిలా ఎదురుచూశా" అంటూ కుడుములతో సినిమా చేయడానికి తాను ఎంతగా ఆసక్తిగా ఉన్నానో తెలియజేశారు. ఒక అగ్ర హీరో స్వయంగా డైరెక్టర్‌ను అడిగానని చెప్పడం, పైగా ఆయనపై చూపించిన ఆప్యాయతతో కూడిన సరదా వ్యాఖ్యలు అక్కడ ఉన్నవారందరినీ నవ్వించాయి. చిరంజీవి నోటి నుంచి వచ్చిన ఈ మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మెగాస్టార్ స్వయంగా తనతో సినిమా చేయమని కోరడంతో, త్వరలోనే వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతుందనే చర్చ ఫిలింనగర్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. చిరు చేసిన ఈ సరదా కామెంట్స్ ప్రస్తుతం మెగా అభిమానులకు కూడా ఫుల్ జోష్ ఇస్తున్నాయి.

నా కొడుకు సోల్‌మేట్ ఈషా

తరుణ్ భాస్కర్ తల్లి గీతా భాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు



దర్శకుడు, నటుడు తరుణ్ భాస్కర్-నటి ఈషా రెబ్బా ప్రేమలో ఉన్నారంటూ గత కొన్ని నెలలుగా టాలీవుడ్ వర్గాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల సోషల్ మీడియాలో తరుణ్ భాస్కర్ ఓ పోస్ట్ పెట్టి ఈ విషయాన్ని పరోక్షంగా చెప్పేశారు కూడా. తాజాగా వీరి బంధంపై తరుణ్ తల్లి గీతా భాస్కర్ స్పందించారు. 'ఈఎన్ఈ రిపీట్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ.. "రెండేళ్లుగా తరుణ్ చాలా సమస్యలు ఎదుర్కొన్నాడు. ఆ సమయంలో ఈషా అండగా నిలిచింది. వాడికి ఆమె మంచి స్నేహితురాలు, సోల్‌మేట్. తరుణ్ కోసం ఒకరు ఉన్నారని నాకు ధైర్యంగా ఉంది. థాంక్యూ ఈషా" అన్నారు.

22 నుంచి ఓటీటీలో 'రంగస్థలం'



1980ల నాటి గ్రామీణ నేపథ్యంలో రూపొందిన తాజా చిత్రం 'రంగస్థలం'. విశ్వనాథ్ ప్రతాప్ దర్శకత్వం వహించగా ఉదయ్ సద్దాల నిర్మించారు. సురేష్‌నాయుడు, అప్పారావు, పవన్ రమేష్, వికాస్ చైతన్య, ప్రకాష్, రఫీ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. ఎన్ఎక్స్‌వై లోపెజ్ సంగీతం అందించారు. ఈ నెల 22న ఈ చిత్రం ప్రేక్షకుల ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ వేదికగా విడుదల కానుంది. తాజాగా ఈ విషయాన్ని తెలుపుతూ మేకర్స్ మూవీ పోస్టర్‌ని పంచుకున్నారు. నాటక రంగంపై అమితమైన ప్రేమ ఉన్న సుందరం అనే రంగస్థల నటుడి చుట్టూ ఈ కథ సాగుతుంది. నాటకమే జీవితంగా భావించే అతడికి మారుతున్న కాలంతో పాటు సినిమాల ప్రభావం పెరగడం సవాలుగా మారుతుంది. ఈ క్రమంలో అంతరించిపోతున్న నాటక సంప్రదాయాన్ని కాపాడుకోవడానికి అతడు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడు? కళపై తనకున్న నిబద్ధత కోసం సుందరం ఏం కోల్పోవాల్సి వచ్చింది అన్నది కథ.